PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 17 | విజయవాడ, శనివారం 17 ఆగస్టు 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 17 August 2024 | Rs

20 నుంచి 24 వరకు ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఈ నెల 20 నుంచి 24 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాలశాఖ పేర్కొంది. ఈ క్యాంపుల్లో కొత్తగా ఆధార్ కార్డు నమోదు చేయడంతోపాటు కార్డు పొంది పదేళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరి డాక్యుమెంట్ అప్డేట్ చేయడం, బయోమెట్రిక్ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇదే సందర్భంలో ఆధార్‌కు మొబైల్ నెంబరు లింక్, చిరునామా, పుట్టిన తేదీల్లో కరెక్షన్ వంటి సర్వీసులు అందించనున్నట్లు తెలిపారు.

కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.10కోట్ల రాష్ట్ర ప్రభుత్వ విరాళం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేరళలోని వయనాడ్‌లో సర్వస్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయల విరాళాన్ని ప్రకటించింది. ఈ మొత్తాన్ని కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు జిఓ ఆర్‌టి నెంబర్ 550ని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. కొండచరియలు విరిగిపడటంతో వెల్లువెత్తిన వరదల ధాటికి వయనాడ్‌లో వందలాదిమంది మరణించగా, ఆప్తులను కోల్పోయి, నిరాశ్రయులుగా మారి వేలాదిమంది నిస్సహాయులుగా మారిన విషయం తెలిసిందే. కేరళ ప్రభుత్వ ఆధ్వర్యంలో సహాయ, పునరావాస కార్యక్రమాలు పెద్దఎత్తున సాగుతున్నాయి.

ఉత్తమ ప్రాంతీయ చిత్రం (తెలుగు)గా నిలిచిన కార్తికేయ 2లో ఒక సన్నివేశం

దక్షిణాది వెండితెర ధగధగలు

- జాతీయ పురస్కారాల్లో విజయబావుటా
- ఉత్తమ చిత్రంగా మలయాళీ 'ఆట్టం'
- ఉత్తమ నటుడు రిషబ్ శెట్టి
- ఉత్తమ నటిగా నిత్యామీనన్, మానసి పరేఖ్
- 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రకటన

జాతీయ ఉత్తమ చిత్రం 'అట్టం' పోస్టర్

జాతీయ ఉత్తమ నటుడు రిషబ్ శెట్టి (కాంతార)

జాతీయ ఉత్తమ నటి (ఇద్దరికి) నిత్యా మీనన్, మానసి పరేఖ్

న్యూఢిల్లీ : 2022 సంవత్సరానికి ప్రకటించిన జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో దక్షిణాది చిత్ర పరిశ్రమ సత్తా చాటింది. సంచలన విజయం సాధించిన 'కాంతార' చిత్రంలో నటనకు గాను రిషబ్‌శెట్టి ఉత్తమ నటుడు అవార్డును సొంతం చేసుకున్నాడు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందించిన మలయాళ చిత్రం 'ఆట్టం' ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. తమిళ కామెడీ డ్రామా తిరుచ్చి త్రంబలంలో నటనా కౌశలానికి గాను నిత్యా మీనన్ ఉత్తమ నటిగా నిలిచారు. అలాగే గుజరాతి చిత్రం 'కచ్ ఎక్స్‌ప్రెస్'లో నటనకు గాను మానసి పరేఖ్‌కు కూడా ఉత్తమ నటి అవార్డు లభించింది. ఈ సారి ఉత్తమ నటి అవార్డుకు ఇద్దరికి లభించడం విశేషం.

ఉత్తమ జనరంజక చిత్రంగా 'కాంతార' నిలిచింది. మలయాళం సినిమా మలికప్పురంలోని నటనకు గాను శ్రీపథ్ ఉత్తమ బాల నటుడుగా నిలిచాడు. హిందీ అడ్వెంచర్ ఫిల్మ్ 'ఉంచై' చిత్రానికి గాను సూరజ్ ఆర్ బర్ జత్య ఉత్తమ దర్శకుడు పురస్కారానికి ఎంపికయ్యారు. ప్రాంతీయ చిత్రాల విభాగంలో జాతీయ స్థాయి ఉత్తమ తెలుగు చిత్రంగా యువ కథానాయకుడు నిఖిల్ నటించిన 'కార్తికేయ 2' అవార్డు దక్కించుకుంది. 2022 జనవరి 1 నుంచి 2022 డిసెంబర్ 31 మధ్యలో సెన్సార్ బోర్డు నుంచి సర్టిఫికేట్ పొందిన చిత్రాలను మిగతా 7లో

హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో

మోగిన ఎన్నికల నగారా

- హర్యానాలో అక్టోబర్ 1న పోలింగ్
- జమ్మూకాశ్మీర్‌లో సెప్టెంబరు 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో...
- అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ రెండు అసెంబ్లీకు పోలింగ్ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం విడుదల చేసింది. విజ్ఞాన భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధుతో కలిసి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 1న ఒకే విడత పోలింగ్ జరగనుంది. అంతే స్థానాలున్న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి మాత్రం మూడు విడతల్లో సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. '2024 లోక్‌సభ ఎన్నికల్లో జమ్మూకాశ్మీర్ ఓటర్లు ఎంతో తెగువ చూపించారు. ఈసారి కూడా అదే ఉత్సాహంతో ఓటింగ్‌లో పాల్గొంటారని ఆశిస్తున్నా'నన్నారు. 'జమ్మూ కాశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, వాటిలో 74 జనరల్, 7- ఎస్‌సి, 9- ఎస్‌టి స్థానాలు. మొత్తం ఓటర్లు 88,66,704 లక్షల మంది (జులై 25 నాటికి) ఉన్నారు. ఓటర్ల తుది జాబితాను 19న అమర్‌నాథ్ యాత్ర ముగిసిన మరుసటి రోజు ప్రకటించనున్నట్లు తెలిపారు. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాల్లో 17 ఎస్‌సి స్థానాలున్నాయి. మిగిలిన 73 స్థానాలు జనరల్ కేటగిరీ మిగతా 7లో

పోలవరం సత్వర పూర్తికి నిధులు

- కేంద్ర మంత్రులతో చంద్రబాబు వరుస భేటీలు
- ప్రధాని మోడీతో నేడు సమావేశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సకాలంలో నిధులు విడుదలజేసి పోలవరం ప్రాజెక్టు సత్వర పూర్తికి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్రాన్ని కోరారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చిన ముఖ్యమంత్రి తొలి రోజు పలువురు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. శనివారం ప్రధాని నరేంద్ర మోడీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌ను కలిసి దాదాపు అరగంట సేపు చర్చించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు.

కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిఎం చంద్రబాబునాయుడు తదితరులు

పాత కాంట్రాక్టర్లకే కొత్త డయాఫ్రం వాల్ పనులు : నిమ్మల

పోలవరం త్వరితగతిన పూర్తి చేయాలని చర్చలు జరిపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కొత్త డయాఫ్రం వాల్ పాత కాంట్రాక్టర్లకే ఇస్తామని, కాంట్రాక్టుల్లో మార్పు ఏమీ ఉండదని అన్నారు. కొట్టుకుపోయిన డయాఫ్రం వాల్ మరమ్మతుల కోసం 2022లో 29 వేల స్క్వేర్ మీటర్ల నిర్మాణానికి రూ.390 కోట్లకు టెండర్ వేసిన కంపెనీకే 73 వేల స్క్వేర్ మీటర్ల నిర్మాణ బాధ్యతను అదే ధరలకు అప్పగిస్తామన్నారు. పోలవరం నిర్మాణం జాప్యం వల్ల ధరలు పెరిగి వ్యయం పెరగుతుందని, నిర్మాణ జాప్యం తగ్గించేందుకు తీసుకున్న చర్యలపై చర్చించామన్నారు.

ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబుకు కేంద్ర మంత్రులు, ఎంపిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూసపాటి విజయరామ గజపతిరాజు (పివిజి రాజు) జీవిత చరిత్ర ఇంగ్లీష్ వెర్షన్ పుస్తకాన్ని చంద్రబాబుకు విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు బహూకరించారు.. అనంతరం చంద్రబాబు రోడ్డు మార్గం గుండా అధికారిక నివాసం జనపథ్-1కి బయలుదేరారు. అనంతరం కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. తర్వాత ఎంపిలతో విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు ప్రధాని మోడీతో భేటీ

ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు (శనివారం) భేటీ కానున్నారు. నేడు సాయంత్రం 4:3 0గంటలకు ప్రధాని మోడీతో చంద్రబాబు సమావేశం అవుతారు. అనంతరం 6 గంటలకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అవుతారు. అలాగే రాత్రి 7 గంటలకు కేంద్ర హోం మంత్రి మిగతా 7లో

మంత్రి లోకేష్‌ను కలిసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

జిఓ 117ను రద్దు చేయాలి

- డిఎస్‌సిలోగా విద్యా వలంటీర్లు
- మంత్రి లోకేష్‌ను కోరిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యాశాఖలో జారీ చేసిన జిఓ 117ను రద్దు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కోరారు. లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు శుక్రవారం కలిసి విద్యారంగ అంశాలపై చర్చించారు. 3, 4, 5 తరగతుల తరలింపుతో వేల పాఠశాలల్లో మిగతా 2లో

గేటు అమరికలో తొలి అడుగు

- రెండు అంగుళాల మేర గోడ కట్
- రెండు ప్లేట్లను కూర్చోబెట్టడంలో అధికారుల విజయం



ప్రజాశక్తి -హొళగుంద

తుంగభద్ర డ్యాముకు తాత్కాలిక గేటు అమరికలో శుక్రవారం తొలి అడుగు పడింది. కొట్టుకుపోయిన గేటు స్థానంలో సాయంత్రానికి రెండు ప్లేట్లను కూర్చొబెట్టడంలో అధికారులు విజయం సాధించారు. శుక్రవారం ఉదయం తాత్కాలిక గేటు ఐదు ప్లేట్లలో ఒక ప్లేటును అమర్చేందుకు ప్రయత్నం చేశారు. ప్లేటు రెండు అంగుళాలు ఎక్కువగా ఉండటంతో ప్లేటును గేటు స్థానంలో కూర్చొబెట్టేందుకు ఆటంకం ఏర్పడింది. దీంతో డ్యాము గోడను రెండు అంగుళాల మేర కట్ చేసి ప్లేటును పై నుంచి కిందకు దించారు. తొలుత 38 టన్నులు ఉన్న ఒక గేటును, 28 టన్నులు ఉన్న మరో గేటును కిందకు దించారు. శనివారం నాటికి ఐదు ప్లేట్లను కిందకు దించేందుకు వీలుందని ఇంజనీర్లు చెబుతున్నారు. తాత్కాలిక గేటు అమరిక పనుల్లో మూడు క్రేన్లను, రెండు హిటాచీలను వినియోగించారు. గేటు అమరిక కోసం 50 మంది కార్మికులు పనుల్లో నిమగ్నమయ్యారు. తాత్కాలిక గేటు అమర్చడంతో ఆ గేటు ద్వారా నీటి ప్రవాహం తగ్గింది. ఈ నెల 19న రాత్రి తుంగభద్ర 19వ గేటు ప్రమాదవశాత్తు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి డ్యాము గేట్ల నిపుణులు కన్నయ్య నాయుడు బృందంతో పాటు డ్యాం ఇంజనీర్లు రంగం లోకి దిగారు. డ్యాము గేటు ఎత్తు 60 అడుగులు, వెడల్పు 20 అడుగులు కావడంతో తాత్కాలిక గేటును ఐదు ప్లేట్లుగా తయారు చేయించారు.

తుంగభద్ర జలాశయ నీటి నిల్వ సామర్థ్యం 105.788 టిఎంసిలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 72.61 టిఎంసిలుగా ఉంది. డ్యాము గేటు కొట్టుకుపోయినప్పటి నుంచి ఇప్పటి వరకూ 32 టిఎంసిల నీరు వృథాగా పోయాయి. ప్రస్తుతం 33 గేట్ల ద్వారా 86,310 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

గెడ్డలో కొట్టుకుపోయిన ఇద్దరు ఉపాధ్యాయులు

- ఒకరి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- పాచిపెంట

పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం సరాయివలస ఏకలవ్య పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు కొండవాగు గెడ్డ (రాయిమానుగెడ్డ)లో కొట్టుకుపోయి గల్లంతయ్యారు. వారిలో మహిళా ఉపాధ్యాయురాలి మృతదేహం లభ్యమైంది. హర్యానా రాష్ట్రానికి చెందిన పి.ఆర్తి (26) జాగ్రఫీ టీచర్‌గా, మహేష్ (31) టీచర్ కం వార్డెన్‌గా ఈ ఏడాది జూన్ 20న చేరారు. పాచిపెంట మండలం గురువు నాయుడుపేటలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకొని పాఠశాల నుంచి గురువునాయుడుపేటకు బైక్‌పై వెళ్తూ ఉధృతంగా ప్రవహిస్తున్న కొండవాగు గెడ్డను దాటుతుండగా ఇరువురూ కొట్టుకుపోయారు. సంఘటన స్థలానికి కొద్ది దూరంలో ఆర్తి మృతదేహం లభ్యమైంది. మహేష్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ఆంధ్రజ్యోతి జర్నలిస్టు

వెంకటేష్‌కు ఎంహెచ్ అవార్డు

- ఎంపిక చేసిన అవార్డు కమిటీ
- 20న విజయవాడలో ప్రదానం

వెంకటేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఈ ఏడాది మోటూరు హనుమంతరావు (ఎంహెచ్) స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డుకు ఆంధ్రజ్యోతి జర్నలిస్టు కారుసాల వెంకటేష్ ఎంపికయ్యారు. సీనియర్ సంపాదకులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన అవార్డు ఎంపిక కమిటీ వెంకటేష్‌ను ఎంపిక చేసిందని ప్రజాశక్తి సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి ఎంవిఎస్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రజ్యోతిలోని 'నవ్య' పేజీలో 'అప్పట్లో మా కోడ్ రాబ్సన్', 'ఎమ్మెల్యే అయ్యాక కూడా.. చెప్పులు కుట్టేవారు', 'చౌరబాటుదారులు అనడం అన్యాయం' వంటి శీర్షికలతో వెంకటేష్ (కలం పేరు సాంత్వన్) రాసిన కథనాలు, ఇంటర్వ్యూలలో మానవాసక్తి, సామాజిక ప్రయోజనాన్ని చక్కగా మేళవించారని అవార్డు కమిటీ అభిప్రాయపడిందని పేర్కొన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కమ్యూనిస్టు నేత ఉప్పల మల్సూర్ గురించి ఇచ్చిన కుటుంబ కదంబం, తెలంగాణ సాయుధ పోరాటంలో కొరియర్‌గా సేవలందించిన అవధీశ్ రాణి (రాజ్ బహదూర్ గౌడ్ సోదరి) మానవీయ మూర్తులను కొందరిని ఇంటర్వ్యూ చేశారని వివరించారు. అలాగే 'నేనొక ట్రాన్స్‌కు తల్లిని' శీర్షిక కింద ఎలాంటి ఆంక్షలు, హద్దులు లేని మాతృ ప్రేమకు నిలువెత్తు నిదర్శనమైన ముకుంద మాల గురించి, 'ఉద్యోగం విడిచి పెట్టి ఆదర్శంతో జట్టుకట్టి'న వెనిగండ్ల పద్మజ, చదువు కొనలేని అమ్మాయిలకు కొండంత అండగా నిలిచిన తాటి సరోజను పరిచయం మిగతా 7లో

నర్సుపై హత్యాచారం

- డ్యూటీ నుంచి ఇంటికి వెళుతుండగా ఘోరం
- ఉత్తరాఖండ్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన దారుణం

డెహ్రాడూన్ : దేశంలో రానురాను మహిళలకు భద్రత లేకుండా పోతోంది. బయటకు వెళ్లిన మహిళలు ఇంటికి క్షేమంగా తిరిగి రావడం ప్రశ్నార్ధకంగా మారింది. కోల్‌కతాలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఒక జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనపై ఆందోళనలు, నిరసనలు కొనసాగున్న సమయంలోనే ఉత్తరాఖండ్‌లో మరో దారుణం చోటుచేసుకుంది. అయితే ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జులై 30న రుద్రపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సు డ్యూటీ ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా హత్యాచారానికి గురయింది. డ్యూటీకి వెళ్లిన నర్సు తిరిగి రాకపోవడంతో ఈ తరువాత రోజున మృతురాలి సోదరి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.. ఈ నెల 8న ఉత్తరప్రదేశ్‌లో ముఖమంతా ఛిద్రమై గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న ఆమె మృతదేహాన్ని కనుగొన్నారు. సిసిటివి ఫుటేజ్‌లు, మొబైల్ ఫోన్ లోకేషన్ వంటి ఆధారాలతో కేసును దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడ్ని రాజస్థాన్‌లో ఈ నెల 13న అరెస్టు చేశారు. నిందితుణ్ణి ఉత్తరద్రేశ్‌లోని బరేలీ జిల్లాకు చెందిన ధర్మేంద్రగా గుర్తించారు. అతడు ఉత్తరాఖండ్‌లోని గదర్‌పూర్‌లో పనిచేస్తున్నాడు. పోలీసుల విచారణలో తేలిందేమిటంటే జులై 30న ఇంటికి వెళుతున్న నర్సును ధర్మేంద్ర అనుసరించాడు. ఒక నిర్జన ప్రదేశానికి వచ్చిన తరువాత నర్సును బలవంతగా పొదల్లోకి లాక్కుని వెళ్లాడు. ఆమె గట్టిగా ప్రతిఘటించడంతో ఆమె స్కార్ఫ్‌నే ముఖానికి చుట్టి అత్యాచారానికి పాల్పడ్డాడు. తరువాత ఆమె ముఖాన్ని రాయితో మోది చంపేశాడు.. మృతదేహాన్ని ఉత్తరాఖండ్ సరిహద్దుకు సమీపంలోని ఉత్తరప్రదేశ్ గ్రామంలో ఖాళీ స్థలంలో పడేశాడు. పర్సు, ఫోను, ఇతర విలువైన వస్తువులను తీసుకుని పారిపోయాడు.

నేడు ఐఎంఎ దేశవ్యాప్త సమ్మె

- అత్యవసర సేవలు మినహా అన్ని వైద్య సేవలూ బంద్

7

అంతరిక్షంలోకి దూసుకుపోతున్న ఎస్ఎస్ఎల్‌వి డి3 రాకెట్

'ఎస్ఎస్ఎల్‌వి-డి3' సక్సెస్

- కక్ష్యలోకి ఇఓఎస్-08 ఉపగ్రహం

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా)

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి శుక్రవారం ఉదయం 9.17 గంటలకు ఎస్ఎస్-ఎల్‌వి-డి3 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ రాకెట్ ద్వారా ఇఓఎస్-08 ఉపగ్రహాన్ని 475 కిలోమీటర్ల ఎత్తులో అంతరిక్ష కక్ష్యలో నిలిపింది. ప్రయోగం జరిగిన 14 నిమిషాలకు ఈ ఉపగ్రహం కక్ష్యలోకి చేరుకుంది. దీంతోపాటు ఎస్ఆర్ జీరో డెమోసాట్‌ను కూడా విజయవంతంగా కక్ష్యలో నిలిపింది. ఇస్రో చైర్మన్ సోమనాథ్ పర్యవేక్షణలో ఈ ప్రయోగం జరిగింది.

ప్రయివేటీకరణ దేశానికే ప్రమాదం

- ఐక్య ఉద్యమాలు ఉధృతం చేయాలి
- సిఐటియు బహిరంగ సభలో డాక్టర్ కె హేమలత

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి, అన్ని రంగాలనూ ప్రయివేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని సిఐటియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత అన్నారు. దేశంలో రోజురోజుకూ ప్రయివేటీకరణ పెరిగిపోతోందని, దీనివల్ల కార్మికులకే కాకుండా దేశానికీ పెద్ద ప్రమాదమని, దేశ ఖజానాకు, అన్ని వనరులకు దెబ్బ అని ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మూడు రోజుల పాటు జరిగే సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో భాగంగా తొలి రోజు శుక్రవారం నెల్లూరులోని ఎబిఎం కాంపౌండ్ నుంచి నర్తకీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. దేశంలో పారిశ్రామికవేత్తలు మరింత బలమైన ఆర్థిక వ్యవస్థలను తయారు చేసుకుంటున్నారని తెలిపారు. బిజెపి అధికారంలోకి రాకముందు ప్రపంచ కుబేరుల్లో అదానీ 600 స్థానంలో ఉన్నారని, ఇప్పుడు రెండో కుబేరుడుగా అవతరించారని వివరించారు. దేశానికి ఉపయోగపడాల్సిన సంపదను అదానీ, అంబానీలు కొల్లగొడుతున్నారని తెలిపారు. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని చేసిన ప్రసంగంలో కార్మికులకు ఏమి చేస్తారో ఒక్కమాట కూడా చెప్పలేదన్నారు. ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ 2014లో ఏ విధానాలు అమలు చేస్తున్నామో అవే కొనసాగిస్తామని చెప్పారని గుర్తు చేశారు. కార్మిక చట్టాలను మార్పు చేసి, దేశంలో నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చారన్నారు. ఇప్పటి వరకు కార్మికులు సంఘటితంగా పోరాడడం వల్ల కొంత న్యాయం జరిగిందన్నారు. బిజెపి ప్రభుత్వం 2019 అధికారంలోకి వచ్చాక నాలుగు లేబర్ కోడ్స్ పాస్ చేసినా కార్మికుల పోరాటం కారణంగా అమలు చేయలేకపోయిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి రావడంతో లేబర్ కోడ్‌లు అమలు చేస్తామని చెప్తోందన్నారు. దేశంలోని పలు పోర్టులను అదానీకి కట్టబెట్టిందని వివరించారు. రోడ్లు, టెలికమ్యూనికేషన్, రైల్వే, పోర్టు, విద్యుత్ ఇలా ప్రజలకు అవసరమైన అన్ని రంగాలనూ ప్రయివేట్‌పరం చేయాలని చూస్తోందన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టడానికి ప్రయత్నిస్తోందని, వీటిపట్ల అనేక రాష్ట్రాల్లో వ్యతిరేకత రావడం చూశామని తెలిపారు. బొగ్గు గనులను అదానీకి అప్పగించారన్నారు. వైద్య, విద్య రంగాలనూ ప్రయివేటీకరిస్తున్నారని తెలిపారు. మతం పేరుపై ప్రజలను చీల్చడానికి చూస్తోందని తెలిపారు. టిడిపి, జెడియు మతోన్మాద పార్టీలు కాదని అందరూ భావించారని, అనేక రాష్ట్రాల్లో మిగతా 7లో

యురేనియం కోసమేనా...?

- కుసులవాడ మైనింగ్‌పై అనుమానాలు

ప్రజాశక్తి - అమరావతి

విశాఖ జిల్లా ఆనందపురం మండలం కుసులవాడలో మైనింగ్ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం గుట్టుచప్పుడు కాకుండా అనుమతులు ఇవ్వడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడి తెల్లమెట్ట కొండలో క్వార్ట్జైట్ ఖనిజ నిల్వలు అపారంగా ఉన్నాయని, వాటికోసమే మైనింగ్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెబుతున్న అధికారులు పూర్తిస్థాయి వివరాలను వెల్లడించలేదు. 28న ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామని, ఆ సందర్భంగానే అన్ని వివరాలు చెబుతామని వారు అంటున్నారు. ముందస్తుగా పూర్తిస్థాయి సమాచారం ఇవ్వకుండా అప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరిస్తామని అంటుండటంతో కీలకమైన ఆ ప్రక్రియను నీరుగార్చే అవకాశం ఉందన్న ఆందోళన స్థానిక ప్రజల్లో నెలకొంటోంది. మరోవైపు ఈ లోహాన్ని సాధారణ అవసరాలతోపాటు, యురేనియం వెలికితీతకు ఉపయోగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. కొన్ని రకాల క్వార్ట్జైట్ ఖనిజాల నుండి ఈ అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ తరహా క్వార్ట్జైట్ లభించే రాష్ట్రాల్లో మన రాష్ట్రం కూడా ఉంది. పొరుగున ఉన్న ఒడిషాతో పాటు ఛత్తీస్‌గడ్‌లో కూడా ఈ తరహా ఖనిజ నిల్వలు ఉన్నట్లు సమాచారం దీంతో యురేనియం కోసమే విశాఖ జిల్లాలోని కుసులవాడపై కేంద్ర ప్రభుత్వ దృష్టి పడి ఉంటుందని, అందువల్లనే వివరాలను గోప్యంగా ఉంచుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సాధారణ క్వార్ట్జైట్ ఇలా...!

కఠినంగా ఉండే గ్రానైట్ తరహా శిలగా దీనిని చెప్పవచ్చు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో భూగర్భంలో చోటుచేసుకునే ఒత్తిడి వల్ల ఈ శిలలు రూపొందుతాయి. మన దేశంలో ఎక్కువగా క్వార్ట్జైట్ గనులు ఆ ప్రాంతాల్లోనే ఉన్నాయి. అక్కడ కాకుండా, బీహార్, ఢిల్లీ, హర్యానా, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ ఖనిజం లభిస్తోంది. మన దేశంలో 1,251.25 మిలియన్ టన్నుల మేరకు ఈ ఖనిజం నిల్వలు ఉన్నట్లు సమాచారం. సాధారణంగా ఇది తెలుపురంగులో, పాలరాయి మాదిరిగా ఇది ఉంటుంది. ఇతర రంగుల్లోనూ లభిస్తుంది. ఇళ్ల నిర్మాణాల్లో అందం కోసం దీనిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ల్యాండ్ స్కేపింగ్, గార్డెన్ పాత్‌వేలు, డాబాలు, బాల్కానీలతో పాటు ఈతకొలనుల చుట్టూ దీనిని వాడుతున్నారు. ఈ తరహా క్వార్ట్జైట్ తవ్వకాల అనుమతులను గోప్యంగా ఉంచాల్సిన అవసరం లేదు. అయితే, ఎక్కువగా కొండ ప్రాంతాల్లో లభిస్తుండటంతో పర్యావరణ కారణాలతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం లేదు.

యురేనియం కోసం....

కొన్ని రకాల క్వార్ట్జైట్‌లలో యురేనియం లభిస్తుంది. ఆ ఖనిజాలను చిన్న ముక్కలుగా చేసి, శుద్ధి చేయడం ద్వారా దీనిని వెలికితీయవచ్చు. ఈ తరహా క్వార్ట్జైట్‌లలో ఒక్క పిపిఎం (మిలియన్‌కు ఒక్క భాగం) నుండి 8 పిపిఎం వరకు యురేనియం ఉంటుందని సమాచారం. మన రాష్ట్రంలో ఇప్పటికే కడప జిల్లాల్లో ఈ తరహా క్వార్ట్జైట్‌ను వెలికి తీస్తున్నారు. ఈ జిల్లాలోని అంబకపల్లిర, గువ్వల చెరువు, తుమ్మలపాలెం ప్రాంతాల్లో యురేనియం నిక్షేపాలు ఉన్న క్వార్ట్జైట్ లభిస్తోంది. ఈ మూడు ప్రాంతాల్లోనూ మూడు రకాల క్వార్ట్జైట్‌ల నిల్వలు ఉండగా, యురేనియంలోనూ ఆమేరకు మార్పులు కనిపిస్తున్నట్లు సమాచారం. ఒడిషాల్లోనూ ఈ తరహా మైనింగ్ పెద్దఎత్తున సాగుతోంది.

ప్రభావం ఇలా...

క్వార్ట్జైట్‌ను శుద్ధిచేసి యురేనియంను వెలికితీసే ప్రక్రియ స్థానికులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. భూగర్భ జలాలు దాదాపుగా కలుషితమైనాయి. రక్షిత మంచినీటిని సరఫరా చేస్తామన్న ప్రభుత్వ హామీ అమలుకు నోచుకోకపోవడంతో కలుషితమైన నీటినే తాగుతున్న ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. శరీరంమీద పెద్ద ఎత్తున దద్దుర్లు వస్తున్నాయని, ఏం చేసినా తగ్గడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ తవ్వకాలను నిలిపివేసి తమను కాపాడాలన్న స్థానికుల విజ్ఞప్తిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం కుసులవాడలో మాదిరే కడప జిల్లాలోనూ స్థానిక ప్రజలకు ముందస్తు సమాచారం లేదు. పంచాయతీలలో చర్చలు, తీర్మానాలు లేవు. గుట్టుచప్పుడు కాకుండా అధికారుల కనుసన్నల్లో వ్యవహారం నడిపించారు. తవ్వకాలు మొదలైన తరువాత విషయం తెలుసుకుని స్థానికులు ప్రతిఘటించడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదు. వివిధ సందర్భాల్లో స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. ఒడిషాలోనూ ఇటువంటి విధానాలనే అమలు చేశారు.

కుసులవాడ కొండ మైనింగ్‌ను రద్దు చేయాలని పాదయాత్ర

- ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ
- మైనింగ్ వల్ల నష్టాలను వివరించిన సిపిఎం బృందం
- ప్రజాభిప్రాయ సేకరణలో ప్రతి ఒక్కరూ అర్జీలు ఇవ్వాలి

గ్రామాల్లో పాదయాత్ర చేస్తున్న గంగారావు తదితరులు

ప్రజాశక్తి - ఆనందపురం (విశాఖపట్నం)

విశాఖ జిల్లా కుసులవాడ పంచాయతీ పరిధిలోని కొండకు సంబంధించిన మైనింగ్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యాన చిన్నయ్యపాలెం, రేగానిగూడెం గ్రామంలో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, జివిఎంసి 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తితో కూడిన పార్టీ బృందం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి మైనింగ్‌తో వాటిల్లే నష్టాలను వివరించింది. చిన్నయ్యపాలెం గ్రామం పక్కనేగల సర్వే నెంబర్ 104లో 20 ఎకరాలల కొండ మైనింగ్ కోసం ఈ నెల 28న ప్రజాభిప్రాయ సేకరణకు ప్రభుత్వాధికారులు సిద్ధమవుతున్నారని, తవ్వకాలను విఆర్ ఇన్‌ఫ్రా అండ్ టెక్నాలజీ సంస్థకు ఇవ్వడానికి గత ప్రభుత్వం నిర్ణయం చేసిందని నాయకులు తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం... గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కొనసాగింపుగా ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమవుతోందని వెల్లడించారు. మైనింగ్ వల్ల కుసులవాడ, ఎస్‌సి కాలనీ, గొల్లలపాలెం, చిన్నయ్యపాలెం, రేగానిగూడెం, ఇచ్చాపురం గ్రామాలతో పాటు పందలపాక, బాకూరుపాలెం, జగన్నాధపురం తదితర గ్రామాలన్నీ తీవ్ర ప్రభావానికి గురవుతాయన్నారు. ప్రమాదకరమైన దుమ్ము ధూళి వల్ల గాలి, నీరు కలుషితమై చుట్టూ ఐదు కిలోమీటర్ల పరిధిలోని పంట పొలాలన్నీ నాశనమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, జీడి మామిడి, కూరగాయలు, పువ్వులు పంటలన్నీ తీవ్రంగా దెబ్బతింటాయని, భూగర్భ జలాలు, చెరువులకు విఘాతం ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రజలు అనారోగ్యాల పాలవుతారన్నారు. ఈ నేపథ్యంలో మైనింగ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో కొండ చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలందరూ కలిసి రావాలని, ప్రజాభిప్రాయ సేకరణలో మైనింగ్‌ను వ్యతిరేకిస్తూ ప్రతి ఒక్కరూ అర్జీలు ఇచ్చి నిరసన తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జోన్ కమిటీ సభ్యులు రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు, వాళ్ల నాగరాజు, శ్రీనివాస్ వర్మ, ప్రజానాట్యమండలి నాయకులు పంపాన సూర్యనారాయణ జోగ వెంకటరావు, కొయ్యి గౌరి పాల్గొన్నారు.

జాతీయ చేతిరాత పోటీల్లో రాష్ట్ర విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జాతీయ స్థాయి చేతిరాత పోటీల్లో రాష్ట్ర విద్యార్థులు సత్తా చాటారు. నేషనల్ బెస్ట్ హ్యాండ్ రైటింగ్ కెప్టెన్‌గా విశాఖ జిల్లా కలెక్టరు కుమారుడు ఎ.అర్జున్ సీనియర్ లెవెల్‌లో గెలుపొందారు. రెండేళ్లకోసారి జాతీయ చేతిరాత పోటీలను నిర్వహిస్తారని చేతిరాత నిపుణులు షేక్ మహబూబ్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఆర్ఐ నేషనల్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ, అమ్మఒడి హ్యాండ్ రైటింగ్, అఖిల భారత హ్యాండ్ రైటింగ్ ట్రైనర్స్ సంయుక్త ఆధ్వర్యాన ఈ పోటీలు జులై 14న ఆన్‌లైన్ విధానంలో జరిగాయని తెలిపారు. సుమారు 3 లక్షల మందికి పైగా విద్యార్థులు హ్యాండ్ రైటింగ్ పోటీలకు హాజరు కాగా, జాతీయ స్థాయిలో సీనియర్ విభాగంలో రెండు, జూనియర్ విభాగంలో రెండు స్థానాలు రాష్ట్రం దక్కించుకుంది. సీనియర్ స్థాయిలో ఏలూరు జిల్లా కైకలూరు నేషనల్ హైస్కూల్‌లో చదువుతున్న సిహెచ్ లక్ష్మీకావ్య వండర్ ఆఫ్ బెస్ట్ హ్యాండ్ రైటింగ్ విభాగంలో మొదటి స్థానం సాధించారు. జూనియర్ స్థాయిలో విజయవాడ, ఎన్ఎస్ఎం స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న అభిరామ దన్విక్ మొదటి స్థానాన్ని, నిర్మల హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బొప్పన ముకుంద తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ క్రమంలో జాతీయ స్థాయి 13 స్థానాల్లో నాలుగు స్థానాలు ఏపి విద్యార్థులకు దక్కాయి. విజేతల్లో అర్జున్, అభిరామ ధన్విక, ముకుంద ప్రియకు జాతీయ చేతిరాత నిపుణులు భువనచంద్ర శిక్షణ ఇచ్చారు.

జిఓ 117ను రద్దు చేయాలి

మొదటిపేజి తరువాయి

ఒక్క విద్యార్థీ చేరలేదని తెలిపారు. పాత పద్ధతిలో లానే 5 తరగతులతో కూడిన ప్రాథమిక పాఠశాలలను పునరుద్ధరించాలని కోరారు. విద్యాశాఖ సర్దుబాటు గందరగోళంగా నడుస్తుందని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తర్వాతనే విధానాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులు అవసరమైన చోటుకు మాత్రమే పరిమితంగా చేయాలని చెప్పారు. ఎస్‌జిటిలను తరలించొద్దని, ఎస్ఎలను సర్దుబాటు చేయొద్దని కోరారు. 117 జిఓ విధ్వంసాన్ని ఈ సర్దుబాటుతో సరిచేయలేమన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు అమలు చేసి తర్వాత సర్దుబాటు చేయాలని తెలిపారు. ఏడేళ్లుగా డిఎస్‌సి లేకపోవడంతో ఉపాధ్యాయుల కొరత ఉందన్నారు. డిఎస్‌సి-2024 ప్రక్రియ ముగిసేలోపు ఉపాధ్యాయుల కొరత అధిగమించడానికి అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల తక్షణ నియామకాలు చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, బోధనేతర పనులు మొత్తం తగ్గించాలని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలనే మాట తమ ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని తెలిపారు. విద్యారంగంలో తీసుకొచ్చే మార్పులపై సంఘాలతో ప్రజాస్వామ్యయుతంగా చర్చించాలని కోరారు. ఉపాధ్యాయుల నెలవారీ ప్రమోషన్లు నిరంతరం అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్షా సిబ్బంది 22 రోజుల సమ్మె కాలం జీతం వెంటనే చెల్లిస్తామని శాసనమండలిలో తమకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. వీటిని ఇంకా చెల్లించలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలల్లో శానిటరీ వర్కర్లకు నెలల తరబడి ఉన్న బకాయిలను కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఉన్నత విద్యారంగంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5 వేల ప్రొఫెసర్, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి చొరవ తీసుకోవాలని కోరారు. డిగ్రీ అడ్మిషన్లలో ఆన్‌లైన్ అడ్మిషన్ల విధానం రద్దు చేయాలని, మేజర్, మైనర్ సబ్జెక్టుల విధానాన్ని సమీక్షించాలని తెలిపారు. సమస్యలు పరిష్కారానికి ప్రజా సంఘాల నాయకుల ప్రాతినిధ్యాలు తీసుకోవడం, మాట్లాడడం నిరంతరం చేయాలని సూచించగా, ఈ విధానం కొనసాగిస్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. సమగ్ర శిక్షా సిబ్బంది సమ్మెకాలం జీతం చెల్లించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్షా డైరెక్టరును లోకేష్ ఫోన్లో ఆదేశించారు.

దుర్గారావు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న నేతలు, ప్రముఖులు

సిపిఎం నేత దుర్గారావు మృతి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

సిపిఎం సీనియర్ నేత యెల్లినేని దుర్గారావు (78) అనారోగ్యంతో కన్నుమూశారు. ఏలూరు జిల్లా నూజివీడుకు చెందిన దుర్గారావు కొన్ని రోజుల క్రితం అస్వస్థతకు గురవ్వడంతో ఆస్పత్రిలో చేరారు. పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. రైతుసంఘం సీనియర్ నేత వై.కేశవరావు సోదరుడు దుర్గారావు. శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. భౌతికకాయాన్ని నూజివీడులోని ఆయన స్వగృహానికి తరలించారు.

భౌతికకాయాన్ని రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు, పట్టణ కార్యదర్శి హనుమాన్లు, నేతలు శోభనాద్రి, పద్మాంజలి, పట్టణ ప్రముఖులు, పలువురు వైద్యులు సందర్శించి నివాళులర్పించారు. దుర్గారావు చిన్ననాటి నుంచి అభ్యుదయ భావాల వైపు మొగ్గు చూపి ప్రజాఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. నూజివీడు ప్రాంతంలో అనేక భూపోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. పట్టణ ప్రజలకు సిపిఎం దుర్గారావుగా సుపరిచితులు. మెడికల్ అసోసియేషన్ నేతగా పనిచేశారు.

సిపిఎం సంతాపం

దుర్గారావు మృతికి సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఉద్యమానికి, ప్రధానంగా నూజివీడు పార్టీ, ప్రజా ఉద్యమాలకు బహుముఖంగా దుర్గారావు తోడ్పడ్డారని తెలిపారు. ఆయన కుటుంబం పార్టీకి అండగా ఉందని తెలిపారు. ఆయన మృతి నూజివీడు ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంతాపం

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఉమ్మడిగా సంతాపం ప్రకటించాయి. ఈ మేరకు ఆయా సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి, దడాల సుబ్బారావు, వి వెంకటేశ్వర్లు, కె రాధాకృష్ణ, ఎం హరిబాబు ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

ఆదోని మార్కెట్లో వేరుశనగ వర్షార్పణం

- టార్పాలిన్లు లేక ఇబ్బందులు పడిన రైతులు

ప్రజాశక్తి- ఆదోని (కర్నూలు జిల్లా), అమరావతి బ్యూరో

కర్నూలు జిల్లా ఆదోనిలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో, మార్కెట్ యార్డ్‌కు రైతులు విక్రయానికి తెచ్చిన దిగుబడులు ప్లాట్‌ఫారంపై తడిసి ముద్దయ్యాయి. వేరుశనగ కాయలు కొట్టుకుపోయాయి. దీంతో, తీవ్రంగా నష్టపోయారు. ఒక్కసారిగా మేఘాలు కమ్ముకొని సుమారు అరగంట పాటు వర్షం పడింది. దీంతో, మార్కెట్‌కు తెచ్చిన వేరుశనగను కాపాడుకొనేందుకు రైతులు అష్టకష్టాలు పడ్డారు. మార్కెట్ కమిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల టార్పాలిన్లు కూడా కరువయ్యాయి. అమ్మకానికి షాపుల ముందు ఉంచిన వేరుశనగ రాశులన్నీ కళ్ల ముందే కొట్టుకుపోవడంతో తీవ్రంగా నష్టపోయి రైతులు కన్నీరు పెట్టారు. ప్లాట్‌ఫామ్ ముందు దుకాణాల వద్ద డ్రెయినేజీలు శుభ్రపరచకపోవడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక మార్కెట్ యార్డులోని ప్లాట్‌ఫారాలపైకి చేరింది. మోకాలి లోతు నీళ్లు దుకాణాల ముందు చేరుకోవడంతో పంటను రక్షించుకోలేకపోయారు. బోరు బావుల కింద సాగైనా వేరుశనగ ఇప్పుడిప్పుడే చేతికందడంతో రైతులు గత ఐదు రోజులుగా భారీగా విక్రయానికి తీసుకొస్తున్నారు. 5,722 బస్తాలు వేరుశనగ విక్రయానికి వచ్చింది. జిల్లా రైతులే కాకుండా అనంతపురం జిల్లా రైతులు, కర్ణాటక నుంచి విక్రయానికి మార్కెట్‌కు తెచ్చారు. తడిసిన వేరుశనగను వ్యాపారులు కొనుగోలు చేసేందుకు కొర్రిపెట్టి ధరలు తగ్గించడమే కాకుండా బాదు కింద ఏడు కేజీల వరకు దోచుకున్నారని రైతులు వాపోయారు. రైతులకు జరిగిన నష్టానికి మార్కెట్ కమిటీ అధికారులే బాధ్యత వహించాలని ఎపి రైతు సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు వెంకటేశులు డిమాండ్ చేశారు.

దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం
వ్యవసాయశాఖ మంత్రికి ఎపి రైతు సంఘం లేఖ

ఆదోనిలో అకాల వర్షానికి ఆదోని వ్యవసాయ మార్కెట్‌లో అమ్మేందుకు తెచ్చిన వేరుశనగ కాయలు, ఇతర పంట ఉత్పత్తులు నీటి మునిగి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయశాఖమంత్రి కె అచ్చెన్నాయుడుకు ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. అమ్మేందుకు సిద్ధంగా వుంచిన పంటలు మొత్తం మురుగుకాల్వలో కొట్టుకుపోయాయని, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

వర్షానికి తడిసి పోయిన వేరుశనగ

ముఖ్యమంత్రితో టాటా చైర్మన్ భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ భేటీ అయ్యారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల అంశంపై ఇరువురూ చర్చించారు. పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్-విజన్ 2047 రూపకల్పన అంశాలపై మాట్లాడారు. పారిశ్రామికాభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు దేశంలో పేరున్న పారిశ్రామికవేత్తలు, ఆయా రంగాల నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి చైర్మన్‌గా సిఎం చంద్రబాబు, కో-చైర్మన్‌గా టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్‌గా ఉండనున్నారు. అమరావతిలో సిఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంస్థ ఏర్పాటులో టాటా గ్రూప్ భాగస్వామి కానుంది. ఇక విశాఖపట్నంలో టిసిఎస్ డెవలప్‌మెంటు సెంటర్ ఏర్పాటు, ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్ రాష్ట్రంలో విస్తరించే అంశాలపై టాటా గ్రూప్ చైర్మన్‌తో ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్రంలో సోలార్, టెలికమ్యూనికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపైనా చర్చించారు.

అమరావతిలో ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుకు సహకారం ఇవ్వండి
సిఎంను కలిసిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్

రాజధాని అమరావతిలో ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుకు సహకారం అందించాలని సిఎం చంద్రబాబు నాయుడును బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్ కుమార్ మిశ్రా కోరారు. రాష్ట్ర సచివాలయంలో సిఎం చంద్రబాబుతో చైర్మన్, సభ్యులు కలిసి ఇంటర్నేషనల్ లా స్కూల్‌పై చర్చించారు. ఈ సందర్భంగా వారు ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుతోపాటు అంతర్జాతీయ స్థాయి ఆర్బిట్రేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

రాష్ట్రంలో పది మంది ఐపిఎస్‌ల బదిలీ

- అనంతపురం ఎస్‌పిగా పి జగదీష్

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో : రాష్ట్రంలో పది మంది ఐపిఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులను జారీ చేశారు. రాష్ట్ర ఇంటలిజెన్స్ విభాగంలో ఎస్‌పిగా వున్న సత్య ఏసుబాబును డిజిపి ఆఫీస్‌లో రిపోర్ట్ చేసుకోవాలని పేర్కొన్నారు. వెయిటింగ్‌లో వున్న జి సుమిత్ సునీల్‌ను గ్రే హౌండ్స్ కమాండర్‌గా, వెయిటింగ్‌లో వున్న పి జగదీష్‌ను అనంతపురం ఎస్‌పిగా, అనంతపురం ఎస్‌పి కెవి మురళీకృష్ణను విశాఖలోని 16వ ఎపిఎస్‌పి బెటాలియన్ కమాండెంట్‌గా, ఎస్ఈబి ఎస్‌పి కెఎం మహేశ్వరరాజును విజయవాడ డిసిపిగా, పార్వతీపురం ఎస్‌డిపిఓ సునీల్ షారోన్‌ను గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా, చింతూరు ఎఎస్‌పి రాహుల్‌మీనాను గుంటకల్ రైల్వే ఎస్‌పిగా, గుంటూరు తూర్పు ఎఎస్‌పి షాకే నచికేత్ విశ్వనాథ్‌ను ఇంటలిజెన్స్ ఎస్‌పిగా, గ్రే హౌండ్స్ అసిస్టెంట్ కమాండర్ పంకజ్‌కుమార్ మీనా చింతూరు ఎఎస్‌పిగా, గ్రే హౌండ్స్ అసాల్ట్ కమాండర్ సురానా అంకిత మహావీర్‌ను పార్వతీపురం ఎస్‌డిపిఓగా బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వీరితోపాటు 61 మంది అడిషనల్ ఎస్‌పి, డిఎస్‌పిలను బదిలీ చేస్తూ హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ వేర్వేరుగా జిఓలు విడుదల చేశారు.

అసైన్డ్ భూముల చట్ట సవరణను రద్దు చేయాలి

- ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను పెద్దలకు కట్టబెట్టడానికి గత ప్రభుత్వం చేసిన అసైన్డ్ చట్ట సవరణను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా సమర్థించడాన్ని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం తప్పుపట్టింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. పేదలకు చెందిన భూములను పెద్దలకు కట్టబెట్టే అంశంలో గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఎలాంటి తేడా లేదని విమర్శించారు. పేదల భూములకు రక్షణగా ఉన్న అసైన్డ్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసి పేదల భూములను తిరిగి వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా రాష్ట్రంలో పెద్దయెత్తున భూ కబ్జాలు జరిగాయని చెబుతూనే గత ప్రభుత్వం చేసిన అసైన్డ్ చట్టాన్ని సమర్థిస్తున్నామని చెప్పడం సరైంది కాదని పేర్కొన్నారు. అలాగే 9/77 చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.

ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతం

- ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు

మాట్లాడుతున్న కెఎస్.లక్ష్మణరావు

ప్రయివేటు యూనివర్సిటీలకు అనుమతులు నిలిపివేసి ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు ఏలూరులోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలోని గత ప్రభుత్వం విద్యారంగాన్ని నాశనం చేసిందన్నారు. దీంతో యువత, విద్యార్థులు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా విధానాలను అమలు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న ఐదు వేల పోస్టులను భర్తీ చేయాలని, డిగ్రీ పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించడం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన విద్యావిధానం వల్ల అనేక సమస్యలు ఉన్నాయని, జిఓ72, 117లను రద్దు చేయాలని కోరారు. ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.ప్రసన్నకుమార్, ఎ.అశోక్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, తల్లికి వందనం సొమ్ము విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యా సంస్థల్లో జిఓ 3ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారాన్ని నిరసిస్తూ జూనియర్ డాక్టర్లు శనివారం చేపట్టనున్న బంద్‌కు ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మద్దతు ప్రకటించింది.

ప్రభుత్వాస్పత్రుల్లో పనితీరు మెరుగుకు 30 అంశాలతో కార్యాచరణ

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలకు సంతృప్తికర స్థాయిలో వైద్య సేవలందించేందుకు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రుల్లో పనితీరు మెరుగుపరిచేందుకు 30 అంశాలతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సచివాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 13న ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, జిజిహెచ్‌ల సూపరింటెండెంట్లు, ఇతర ఆస్పత్రుల ప్రతినిధులతో జరిపిన సమావేశంలో చర్చించిన అంశాలను ఆయన వివరించారు. 3 నుంచి 6 నెలల కాలంలో చేపట్టనున్న స్వల్పకాలిక చర్యలు, మధ్యకాలిక (ఏడాదిలో) చేపట్టాల్సిన వాటిని కేటగిరీలుగా విభజించామన్నారు. ఇందులో ప్రధానంగా ప్రభుత్వాస్పత్రుల పట్ల ప్రజల్లో సదాభిప్రాయం కలిగించడం, జిజిహెచ్‌ల ప్రాంగణాల్లో స్ట్రెచర్లు, వీల్‌ఛైర్లు, మహాప్రస్థానం వాహనాలు వాటి డిమాండ్ లభ్యతను అంచనా వేసి వాటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఓపి కౌంటర్లు పెంచడంతో పాటు నర్సింగ్ ట్రైనీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల భాగస్వామ్యంతో రోగులు ఆస్పత్రులకు చేరుకున్న అరగంటలో ఓపి నమోదు కావడంతోపాటు సేవలు అందించాలని, సీనియర్లు, స్పెషలిస్టు వైద్యులు తప్పనిసరిగా ఓపి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సాయంత్రం పూట ఓపి సేవలు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు నిర్వహించాలన్నారు. బయటే పరీక్షలు చేయించుకోవాలని సూచించే పక్షంలో అందుకు సంబంధించిన కారణాన్ని లిఖిత పూర్వకంగా తెలపాలన్నారు.

గత ప్రభుత్వ హయాంలోని అవకతవకలపై దర్యాప్తు

గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎన్‌టిఆర్ వైద్య సేవల్లో ఎటువంటి అంతరాయం ఉండబోదని, ఇప్పటికే రూ.200 కోట్లు చెల్లించామని, మరో రూ.300 కోట్లు త్వరలో చెల్లిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 వేల వైద్యాధికారుల కొరత ఉందని, ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవ ఎన్నిక

- ధ్రువీకరణ పత్రం అందజేత

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

స్థానిక సంస్థల కోటాలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా అందులో షేక్ షఫీ ఉల్లా ఈ నెల 14న నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్లు అంగీకార పత్రం అందజేశారు. దీంతో వైసిపి నుంచి నామినేషన్ వేసిన బొత్స సత్యనారాయణ ఒక్కరే బరిలో నిలిచారు. శుక్రవారం సాయంత్రం 3 గంటలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొంటూ సంబంధిత పత్రాన్ని రిటర్నింగ్ అధికారి కె.మయూర్ అశోక్ తన కార్యాలయంలో బొత్సకు అందజేశారు. వైసిపి నేతలు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి బొత్స సంబంధిత పత్రాలపై సంతకాలు చేసి ఆర్ఓ నుంచి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఆయన వెంట రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, వరుదు కల్యాణి, కుంభా రవిబాబు, జడ్‌పి చైర్‌పర్సన్ జె.సుభద్ర, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కన్నబాబు రాజు, ధర్మశ్రీ, అదీప్ రాజు, నాగిరెడ్డి, కంబాల జోగులు ఇతర నేతలు ఉన్నారు.

అన్ని పార్టీలకు ధన్యవాదాలు

ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం బొత్స మీడియాతో మాట్లాడుతూ మంచి రోజున తాను ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. తనకు వైసిపి తరపున పోటీ చేసేందుకు బి-ఫారం ఇచ్చిన పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలియజేశారు.

ధృవీకరణ పత్రాన్ని అందుకుంటున్న బొత్స సత్యనారాయణ

హంద్రీనీవా పనులకు ప్రణాళికలు

- మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గత ఐదేళ్లుగా ఆగిపోయిన హంద్రీనీవా కాలువ పనులు తిరిగి చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. అనంతపురం ఆర్అండ్‌బి అతిథి గృహంలో హంద్రీనీవా కాలువ పనులపై హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులతో శుక్రవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్ఎన్ఎస్ఎస్ కింద తొలి దశలో జిల్లాలో ఉరవకొండ వరకు ఉన్న ప్రధాన కాలువను విస్తరించాల్సి ఉందన్నారు. దాని తర్వాత హోతూరు, చాబాలా కెనాల్‌ను పునరుద్ధరించి, అనంతరం చీకుదుర్తి, లత్తవరం కెనాల్, వ్యాసాపురం, రేణుమాకులపల్లి వరకు ప్రతి కెనాల్ పునరుద్ధరణ పనులు చేపడతామన్నారు. అనంతపురం జిల్లాలోని జీడిపల్లి వరకు 3,850 క్యూసెక్కుల వరకు నీటిని తీసుకెళ్లే సామర్థ్యాన్ని పెంచేందుకు, ఆగిపోయిన కెనాల్ వెడల్పు చేసే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో చేసేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. రెండవ దశలో జిల్లా ఉత్తర ప్రాంతానికి సంబంధించి మడకశిర బ్రాంచ్ కెనాల్‌కు నీరు ఎలా తీసుకెళ్లాలి, భైరవానితిప్ప, అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు నీళ్లు ఎలా తీసుకెళ్లాలి అనే దానిపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఇ దేశే నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద జూనియర్ డాక్టర్ల కొవ్వొత్తుల ర్యాలీ

విశాఖ ఆర్‌కె బీచ్ రోడ్డులో భారీ నిరసన ర్యాలీ చేపట్టిన వైద్య విద్యార్థులు

కర్నూలులో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు

వైద్య విద్యార్థుల పోరాటం ఉధృతం

- బాధితురాలికి న్యాయం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- అత్యవసర సేవలు మినహా అన్ని సేవలు నిలిపివేత

ప్రజాశక్తి-యంత్రాంగం

కొల్‌కతాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎపి జూనియర్ డాక్టర్ల సంఘం, ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ వైద్యులు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగారు. పలుచోట్ల నిరసనలు, కొవ్వొత్తుల ర్యాలీలు చేశారు. వారికి ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు తదితర ప్రజా సంఘాల నేతలు మద్దతు తెలిపారు. విధులు నిర్వహిస్తున్న వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి చంపడం సభ్య సమాజం తలదించుకునేలా చేసిందన్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు వైద్య విద్యార్థుల పోరాటం ఆగదన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 6 నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కేవలం అత్యవసర సేవలు మినహాయించి, ఇతర అన్ని రకాలైన సేవలు నిలిచిపోనున్నాయని తెలిపారు.

గుంటూరు జిజిహెచ్, మంగళగిరి ఎయిమ్స్‌లో వైద్యులు నిరసన తెలిపారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుప్రతి ప్రాంగణంలో చేపట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ డాక్టర్ల సంఘం ఆందోళనకు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిందితులకు శిక్ష పడే వరకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరి ఎయిమ్స్‌లో ఒపి ఎదుట వైద్య విద్యార్థులు నిరసన తెలిపారు. విశాఖ ఆర్‌కె బీచ్ రోడ్డులో ఆంధ్రా మెడికల్ కాలేజీ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జూనియర్ డాక్టర్లు నల్లబ్యాడ్జీలు ధరించి కెజిహెచ్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. వార్డుల్లో పలు సేవలను నిలిపివేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ టి.పృథ్వీరాజ్ మాట్లాడారు. పాత గాజువాక జంక్షన్‌లో వివిధ ఆస్పత్రులు, బ్లడ్ బ్యాంకులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. అనకాపల్లి జిల్లా చోడవరంలో స్త్రీ విముక్తి సంఘటన, పిడిఎస్ఒ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తిరుపతిలో ఎస్‌విఎంసి, స్విమ్స్ జూనియర్ డాక్టర్లు ఒపి, ఇతర వైద్య సేవలను బహిష్కరించారు. ఆయా ఆస్పత్రుల ప్రధాన భవనం వద్ద రోడ్డుపై బైఠాయించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో భాగంగా వైద్య విద్యార్థులు పలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్యులపై జరుగుతున్న దాడులను తెలియజేస్తూ స్కిట్‌లను ప్రదర్శించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం మాట్లాడారు. కొత్త ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జూనియర్ డాక్టర్లు ఆందోళనకు సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. చిత్తూరు నగరంలోని గాంధీ కూడలి వద్ద నిరసన తెలిపారు. విజయనగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేపట్టారు. తొలుత ఎంఆర్ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. కర్నూలు జిజిహెచ్‌లో జూనియర్ డాక్టర్లు నిరసన చేపట్టారు. జుడాల నిరసనకు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ మద్దతు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా డిఎంహెచ్ఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భీమవరంలోని అన్ని ఆస్పత్రుల్లో వైద్య సేవలు, లేబరేటరీ, డయాగ్నోస్టిక్ సెంటర్లు మూసివేశారు. శ్రీకాకుళం రిమ్స్ వైద్య కళాశాల ప్రధాన గేటు వద్ద శుక్రవారం ధర్నా చేపట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. శ్రీకాకుళం, కడప, నెల్లూరు జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు.

కోల్‌కతా ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి : మహిళా సంఘాల ఐక్యవేదిక

అమరావతి బ్యూరో: కోల్‌కతాలోని ఓ ఆస్పత్రిలో విధుల్లో ఉన్న వైద్యురాలిపై అత్యాచారం, హత్య చేసిన దుర్ఘటనలో దోషులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర మహిళా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐక్యవేదిక నాయకులు డి రమాదేవి (ఐద్వా), దుర్గా భవాని (ఎన్ఎఫ్ఐడబ్ల్యు), గంగా భవాని (పిఒడబ్ల్యు), సుంకర పద్మశ్రీ (మహిళా కాంగ్రెస్) నాగమణి (ఐప్వా), విష్ణు (పిఒడబ్ల్యు) శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హత్యకు గురైన వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కేసును తప్పుదోవ పట్టించేలా వ్యవహరించిన కాలేజీ ప్రిన్సిపల్‌కు రెండు రోజుల్లోనే పోస్టింగు ఇవ్వడం సరైంది కాదని పేర్కొన్నారు. నేరస్తులను కాపాడేలా వ్యవహరించిన ప్రిన్సిపల్‌ను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సాక్ష్యాలను నిర్మూలించేందుకు ఆగస్టు 14 రాత్రి ఆస్పత్రిపై దాడిచేసి విధ్వంసం చేసిన వారిని ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం సరైంది కాదన్నారు.

డి-పట్టా నుంచి జిరాయితీగా మారిన భూ లావాదేవీలపై ఆరా

- రికార్డులు, భూములు, రిజిస్ట్రేషన్లు పరిశీలించిన ఆర్‌పి సిసోడియా
- మాజీ సిఎస్ బినామీలు కొనుగోలు చేశారని ఆరోపణల నేపథ్యంలో విచారణ

బసవ పాలెం గ్రామంలో భూముల రికార్డులను పరిశీలిస్తున్న ఆర్‌పి సిసోడియా

ప్రజాశక్తి- భోగాపురం

గత ప్రభుత్వ హయాంలో డి-పట్టా భూములు జిరాయితీగా మారిన భూ లావాదేవీలపై రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి ఆర్‌పి సిసోడియా ఆరా తీశారు. వాటికి సంబంధించిన రికార్డులను, భూములను పరిశీలించారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌తో కలిసి ఆయన శుక్రవారం పర్యటించారు. జిరాయితీ భూములను మాజీ సిఎస్ బినామీలతో కొనుగోలు చేశారని గత ప్రభుత్వం హయాంలోనే విశాఖ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఈ భూములపై విచారణకు ఆదేశించింది. సుమారు 120 ఎకరాలు అప్పట్లో జిరాయితీగా మార్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో సుమారు 15 ఎకరాలు మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగాయని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పోలిపల్లి రెవెన్యూలోని లింగాలవలస సమీపంలో రిజిస్ట్రేషన్ జరిగిన భూములను సిసోడియా పరిశీలించారు. అనంతరం భోగాపురం తహశీల్దార్ కార్యాలయంలో డి- పట్టా నుంచి జిరాయితీగా మారిన భూముల రికార్డులను తనిఖీ చేశారు. భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ భూములకు సంబంధించిన వివరాలను డిఐజి విజయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ రోషన్ కుమార్ వివరించారు.

వివాదాస్పదంగా మారిన ఫుడ్ కోర్టు భూములపై ఆరా

బసవపాలెం రెవెన్యూలో వివాదంగా మారిన ఫుడ్ కోర్ట్ భూముల రికార్డులను ఆర్‌పి సిసోడియా పరిశీలించారు. గత ప్రభుత్వం హయాంలో బసవ పాలెం రెవెన్యూలో ప్రయివేట్ సంస్థ అయిన ఫుడ్‌కోర్టుకు కేటాయించిన ప్రభుత్వ, డి-పట్టా భూములను సిఎస్ బినామీలు కొనుగోలు చేయడంతో ఇందులో 20 ఎకరాలు డి-పట్టా నుంచి జిరాయతీగా మార్చారని ఆరోపణలు వచ్చాయి. విమానాశ్రయ భూముల పరిహారంతో పాటు వివిధ సమస్యలపై టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కె సత్యనారాయణ, జనసేన నాయకులు విజయనగరంలో సిఎస్‌కు వినతి పత్రం అందజేశారు.

భూ రికార్డులను సరిచేస్తాం

క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో కొన్ని తేడాలను గుర్తించామని, వాటిని సరిచేస్తామని సిసోడియా తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ భూముల రికార్డులను పరిశీలించడానికి, రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రోజుకో జిల్లా చొప్పున పర్యటిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఎఫ్‌సిఒ, పాత అడంగల్, 22ఎ జాబితాలను పరిశీలించామని చెప్పారు. కొన్ని రికార్డుల్లో, భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను సరిచేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డు చేశారని, దానిలో 191 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం ఫ్రీ హోల్డు జరిగిందా లేదా?, రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా? లేదా అన్నదీ పరిశీలించామని చెప్పారు.

వాతావరణ మార్పులపై అధ్యయనం

ప్రజాశక్తి- సూళ్లూరుపేట/అమరావతి బ్యూరో

ఇస్రో ప్రయోగించిన ఇఒఎస్-08 భూపరిశీలన ఉపగ్రహంలో ప్రధానంగా మూడు పేలోడ్స్ ఉన్నాయి. వాతావరణ మార్పులను గుర్తించడం, ప్రకృతి విపత్తుల గురించి ముందుగా తెలియజేయడం, అగ్నిపర్వతాలు కార్యకలాపాల పరిశీలన, పవర్ ప్లాంట్ల విపత్తుల పర్యవేక్షణ, సముద్ర ఉపరితలం గాలుల విశ్లేషణ, నేలలోని తేమ అంచనా, హిమాలయాలలోని క్రియోస్పియర్ అధ్యయనం ఈ ఉపగ్రహ ప్రయోగ ప్రధాన లక్ష్యం. ఈ ఉపగ్రహం 175 కిలోల బరువు కలిగి ఉంది. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్-డి3 రాకెట్ ప్రయోగం ద్వారా ప్రయోగించిన ఈ ఎర్త్ అబ్జర్వేషన్-08 ఉపగ్రహం ఏడాది పాటు సేవలు అందించేలా ఇస్రో రూపొందించింది. 500 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి 500 కిలోల బరువు కలిగిన ఉపగ్రహాలను తీసుకెళ్లడానికి ఎస్ఎస్-ఎల్‌వి-డి3 రాకెట్ ఉపయోగపడుతుంది. నానో ఉపగ్రహాలు, మైక్రో ఉపగ్రహాలు, మినీ శాటిలైట్లను తక్కువ ఖర్చుతో ప్రయోగించడానికి దీనిని రూపొందించారు. 34 మీటర్లు ఎత్తు 120 టన్నులు బరువు కలిగిన ఈ రాకెట్‌కు భవిష్యత్తులో ప్రపంచ మార్కెట్లో మంచి డిమాండ్ ఉంటుందని ఇస్రో అంచనా వేసింది.

ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనల వెల్లువ

ఎస్ఎస్ఎల్‌వి-డి3 ప్రయోగం విజయవంతం కావడం పట్ల గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, వైసిపి అధినేత వైఎస్ జగన్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. భారతదేశ అంతరిక్ష నైపుణ్య కీర్తిని మరోసారి ఇస్రో శాస్త్రవేత్తలు సత్తా చాటారన్నారు. ఇస్రో బృందం భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి 27, జి బ్లాక్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కోటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జెనరల్ ఎకె వైద్యమార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం-ప్రకటన

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికి, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-
తేదీ: 27 ఆగస్టు-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఎపిఎసి	కక్షిదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2797377	నడిగడ్డ మీరవలి	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రినగర్	51.30	27-08-2024 తేదిన/ తరువాత
GLN3032646	ఏసీ మల్లి రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	మెయిన్‌రోడ్	66.30	27-08-2024 తేదిన/ తరువాత
GLN3224977	అబ్దుల్ ముజీబ్	ఆం.ప్ర	విజయవాడ	కెటిరోడ్	11.90	27-08-2024 తేదిన/ తరువాత
GLN3253135	అంబటి సంజయ్	ఆం.ప్ర	విజయవాడ	దనవాయిపేట్	78.40	27-08-2024 తేదిన/ తరువాత
GLN3192912	అరవపెల్లి వెంకట ఫణీశ్వర్	ఆం.ప్ర	విజయవాడ	నర్సారావుపేట్	40.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3229929	బి కౌసర్ బాను	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	108.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3085209	బాకూరు చంద్రరావు	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	9.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3144683	బండ స్వమలత	ఆం.ప్ర	విజయవాడ	అనంతపూర్	35.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3251485	బత్తుల పవన్ కళ్యాణ్	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	15.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3184163	బొడ్డురు సింహాచలం	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	14.20	27-08-2024 తేదిన/ తరువాత
GLN2870085	బోయ జనార్ధన్	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	12.90	27-08-2024 తేదిన/ తరువాత
GLN3267483	సి జయచంద్ర బాబు	ఆం.ప్ర	విజయవాడ	చిత్తూరు	44.20	27-08-2024 తేదిన/ తరువాత
GLN2867600	చప్పిడ్ రాజ మనోహర్	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	15.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3100038	చింతపిక్కల ప్రభు దాసు	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ పురం	11.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3135904	చింతలపూడి రవి కుమార్	ఆం.ప్ర	విజయవాడ	నర్సారావుపేట్	22.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3251389	దేశిరెడ్డి సుఖన్య	ఆం.ప్ర	విజయవాడ	తిరుపతి	80.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3251539	దేవలంక లావణ్య	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	8.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN3131842	దివాకల తవుదు	ఆం.ప్ర	విజయవాడ	లలితానగర్	54.89	27-08-2024 తేదిన/ తరువాత
GLN2803412	ఎడమకంటి వర్షిత	ఆం.ప్ర	విజయవాడ	బెస్తవారిపల్లె	14.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3245115	జి. జయశ్రీ	ఆం.ప్ర	విజయవాడ	రాంచంద్రాపురం	286.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN3232457	జి భానుప్రకాష్ రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	పుంగనూరు	62.60	27-08-2024 తేదిన/ తరువాత
GLN3069916	జి మునిరత్నం ఆచారి	ఆం.ప్ర	విజయవాడ	తిరుపతి	37.50	27-08-2024 తేదిన/ తరువాత
GLN3271930	జెట్టిబోయిన పల్లవి	ఆం.ప్ర	విజయవాడ	నర్సారావుపేట్	25.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN3135827	జుజ్జువరపు రత్న శేఖర్	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ పురం	11.40	27-08-2024 తేదిన/ తరువాత
GLN3111625	కాళ్ల తిరుపతి	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	17.67	27-08-2024 తేదిన/ తరువాత
GLN3170447	కారంపూడి వెంకట ఉదయ భాస్కర్ రావు	ఆం.ప్ర	విజయవాడ	పెద్దరావూర్	33.40	27-08-2024 తేదిన/ తరువాత
GLN3046753	కోడెల సతీష్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	ఒంగోలు	55.90	27-08-2024 తేదిన/ తరువాత
GLN3248980	కోడి ఉదయ్‌కిరణ్ యాదవ్	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	7.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3278284	కోసిగుడ్ల లక్ష్మీనారాయణ	ఆం.ప్ర	విజయవాడ	అనంతపూర్	23.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3097984	కొంచాడ కుమారి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ పురం	33.40	27-08-2024 తేదిన/ తరువాత
GLN3151500	కొంచాడ అక్కల నాయుడు	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణ పురం	24.60	27-08-2024 తేదిన/ తరువాత
GLN2886474	కుదుపూడి పురుషోత్తమ రావు	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	23.20	27-08-2024 తేదిన/ తరువాత
GLN3108069	కుదుపూడి పురుషోత్తమ రావు	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	37.50	27-08-2024 తేదిన/ తరువాత
GLN2886513	కుదుపూడి విజయ భవాని	ఆం.ప్ర	విజయవాడ	తాడేపల్లిగూడెం	17.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN2929851	కూకట్లపాలే కుమారి	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపూర్	12.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN2968200	కురివెల్ల శ్రీరాములు	ఆం.ప్ర	విజయవాడ	లలితానగర్	244.40	27-08-2024 తేదిన/ తరువాత
GLN3192854	కురివెల్ల శ్రీరాములు	ఆం.ప్ర	విజయవాడ	లలితానగర్	118.29	27-08-2024 తేదిన/ తరువాత
GLN3059725	కూసు వెంకట రామారావు	ఆం.ప్ర	విజయవాడ	దనవాయిపేట్	76.40	27-08-2024 తేదిన/ తరువాత
GLN2923523	ఎం బాలాజీ వెంకటేశ్వర్లు	ఆం.ప్ర	విజయవాడ	తిరుపతి	93.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3108315	మాడిశెట్టి సురేంద్ర	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	68.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN2767383	మండ్ల కాశయ్య	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపూర్	8.20	27-08-2024 తేదిన/ తరువాత
GLN3188451	మంకముతక త్రిలోక్	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	28.50	27-08-2024 తేదిన/ తరువాత
GLN3113930	మీనిగ కిరణ్	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	35.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3134898	ముదునూరి శ్రీనివాస రాజు	ఆం.ప్ర	విజయవాడ	భీమవరం	66.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN2846285	ముంజేటి జయలక్ష్మి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	18.90	27-08-2024 తేదిన/ తరువాత
GLN3189191	మురపాక లోమ సురేష్	ఆం.ప్ర	విజయవాడ	అమలాపురం	34.16	27-08-2024 తేదిన/ తరువాత
GLN3264158	మైనేని శ్రీలేఖ	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	100.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN3202908	ఎన్ వెంకటాద్రి నాయుడు	ఆం.ప్ర	విజయవాడ	కలిగిరి	29.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN3247937	నిమ్మగల్లు సారంగ మటం వీరేష్	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	71.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN2939068	పి జయశేఖర్	ఆం.ప్ర	విజయవాడ	ఎంజి రోడ్	53.60	27-08-2024 తేదిన/ తరువాత
GLN3001984	పి విశ్వనాథ్	ఆం.ప్ర	విజయవాడ	పలమనేరు	9.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3267464	పివి లక్ష్మణ్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	పలమనేరు	156.40	27-08-2024 తేదిన/ తరువాత
GLN3107294	పలికి ఆంజనేయులు	ఆం.ప్ర	విజయవాడ	ద్వారకానగర్	10.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN2962615	పానాడి హనుమంత రావు	ఆం.ప్ర	విజయవాడ	నర్సారావుపేట్	20.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3088139	పానాడి హనుమంత రావు	ఆం.ప్ర	విజయవాడ	నర్సారావుపేట్	9.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3252728	పంద్రంకి శ్రీను	ఆం.ప్ర	విజయవాడ	రాంనగర్	44.30	27-08-2024 తేదిన/ తరువాత
GLN2716861	పర్వతరెడ్డి మణికంఠ	ఆం.ప్ర	విజయవాడ	మర్కాపురం	7.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN2948113	పసుపులేటి వెంకటేష్	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	25.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3089289	పథకమూరి నాగబ్రహ్మం	ఆం.ప్ర	విజయవాడ	అరుండేల్‌పేట్	77.20	27-08-2024 తేదిన/ తరువాత
GLN2798397	పెదపాటి చంద్రశేఖర్	ఆం.ప్ర	విజయవాడ	అనకాపల్లి	8.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3100191	పెద్దిరెడ్డి కృష్ణా రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	48.59	27-08-2024 తేదిన/ తరువాత
GLN3162036	పెండ్యాల చక్రపాణి	ఆం.ప్ర	విజయవాడ	రామచంద్రాపురం	94.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3252226	పిల్ల శ్యామ్ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	23.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN2891748	పిండి కొట్టు భారతి	ఆం.ప్ర	విజయవాడ	నెల్లూరు	140.62	27-08-2024 తేదిన/ తరువాత
GLN3285043	పొలగాని రవితేజ	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ 1	18.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN3180362	పోతిన రత్న ప్రశాంతి	ఆం.ప్ర	విజయవాడ	కెటి రోడ్డు	173.90	27-08-2024 తేదిన/ తరువాత
GLN3247160	ఆర్ యుగంధర్ రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	పలమనేరు	23.60	27-08-2024 తేదిన/ తరువాత
GLN3125582	రామిరెడ్డి బాపతు	ఆం.ప్ర	విజయవాడ	నర్సారావుపేట్	6.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3208305	రంగలక్ష్మి తుంబేటి	ఆం.ప్ర	విజయవాడ	మర్కాపురం	11.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN2879773	రాయళ్ల మాలకొండయ్య	ఆం.ప్ర	విజయవాడ	గాజువాక	43.60	27-08-2024 తేదిన/ తరువాత
GLN3039753	ఎస్ బాబు	ఆం.ప్ర	విజయవాడ	కదిరి	14.30	27-08-2024 తేదిన/ తరువాత
GLN3023456	ఎస్ ఖైరున్నీసా	ఆం.ప్ర	విజయవాడ	తిరుపతి	67.50	27-08-2024 తేదిన/ తరువాత
GLN3058931	షేక్ మహమ్మద్ సనాఉల్లా	ఆం.ప్ర	విజయవాడ	కలిగిరి	57.20	27-08-2024 తేదిన/ తరువాత
GLN3283750	షేక్ పన్నెకంట్ల ఖాదిరున్నీసా	ఆం.ప్ర	విజయవాడ	పోరుమామిళ్ల	139.90	27-08-2024 తేదిన/ తరువాత
GLN3272964	షేక్ సిలార్ జానీ బాషా	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	34.50	27-08-2024 తేదిన/ తరువాత
GLN3272950	షేక్ సిలార్ జానీ బాషా	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	30.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3267763	శిల్పా కండేపు	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	47.00	27-08-2024 తేదిన/ తరువాత
GLN3267802	శిల్పా కండేపు	ఆం.ప్ర	విజయవాడ	వెంకోజిపాలెం	55.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN2944438	శివ కుమార్	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	68.18	27-08-2024 తేదిన/ తరువాత
GLN3191385	సింగపోగు దేవిడ్ జైశీల్	ఆం.ప్ర	విజయవాడ	మార్కాపురం	11.20	27-08-2024 తేదిన/ తరువాత
GLN3268147	సయ్యద్ సైపులా బాషా	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	31.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3268166	సయ్యద్ సైపులా బాషా	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	48.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3268239	సయ్యద్ సైపులా బాషా	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	56.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3267730	టిఎస్ సయీద్ అహ్మద్	ఆం.ప్ర	విజయవాడ	పలమనేరు	9.60	27-08-2024 తేదిన/ తరువాత
GLN3056066	టి ఉమా దేవి	ఆం.ప్ర	విజయవాడ	కర్నూలు	47.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3249644	తెల్లా శ్రీనివాసరావు	ఆం.ప్ర	విజయవాడ	మర్కాపురం	25.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3010880	తెన్నేటి నాగరాజు	ఆం.ప్ర	విజయవాడ	పాలకొల్లు	13.40	27-08-2024 తేదిన/ తరువాత
GLN3054050	వి సోమ శేఖర్	ఆం.ప్ర	విజయవాడ	ఆదోని	10.10	27-08-2024 తేదిన/ తరువాత
GLN3031611	వంకదారు పార్థసారథి	ఆం.ప్ర	విజయవాడ	సత్యనారాయణపురం	32.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN3059633	వారే శివశంకర్ రెడ్డి	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	20.30	27-08-2024 తేదిన/ తరువాత
GLN3277901	వాసంశెట్టి రమేష్	ఆం.ప్ర	విజయవాడ	కాకినాడ	35.80	27-08-2024 తేదిన/ తరువాత
GLN2947874	వీర రాజ్ కుమార్ సిద్దన	ఆం.ప్ర	విజయవాడ	దనవాయిపేట్	36.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN2955542	వేజండ్ల రాజేశ్వరి	ఆం.ప్ర	విజయవాడ	తెనాలి	21.90	27-08-2024 తేదిన/ తరువాత
GLN2839247	వెనిగళ్ల పావని	ఆం.ప్ర	విజయవాడ	గాయత్రినగర్	40.70	27-08-2024 తేదిన/ తరువాత
GLN3214299	యెర్నేనీ నాగ సమీర	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట్	28.60	27-08-2024 తేదిన/ తరువాత
GLN3214304	యెర్నేనీ నాగ సమీర	ఆం.ప్ర	విజయవాడ	లబ్బీపేట్	22.80	27-08-2024 తేదిన/ తరువాత

వేలం తేదిన రెండు ఇటివలి ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఒరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్థించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం ప్రక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.
వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.,
ఫోన్-9700699936/9110330228

19 నుంచి ఇంజినీరింగ్ తుది దశ కౌన్సెలింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంజినీరింగు ప్రవేశాలకు సంబంధించిన ఇఎపిసెట్-2024 తుది దశ అడ్మిషన్ల కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 19 నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనరు, ఇఎపిసెట్ అడ్మిషన్ల కన్వీనరు గణేష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ప్రక్రియ ఈ నెల 19 నుంచి 21వ తేదీలోపు ఉంటుందని తెలిపారు. 20 నుంచి 22 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జరుగుతుందని పేర్కొన్నారు. 23న ఆప్షన్లు మార్చుకునే అవకాశం ఉందని, 26న సీట్ల కేటాయింపు చేస్తామని వివరించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 26 నుంచి 30 వరకు కళాశాలల్లో చేరాలని వెల్లడించారు. విద్యార్థుల ఐచ్ఛికాల ఎంపిక సందర్భంలో ఒటిపిలను ఇతరులకు ఇవ్వొద్దని హెచ్చరించారు.

నాలుగేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- ఐఎంఎఫ్ డిప్యూటీ ఎమ్‌డి గీతా గోపినాథ్ అంచనా

న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు మెరుగ్గా ఉందని.. 2027 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించొచ్చని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ అంచనా వేశారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ అంచనాలకు మించి వృద్ధి రేటు నమోదు చేసిందన్నారు. ప్రయివేటు వినిమయం పుంజుకుం దన్నారు. గతేడాది వినిమయ వృద్ధి 4 శాతంగా ఉండగా.. ఈ ఏడాది గ్రామీణ వినిమయంలో పెరుగుదలతో ప్రయివేటు వినిమయం మెరుగవు తుందని భావిస్తున్నామన్నారు. రుతుపవనాలు సానుకూలంగా ఉండటంతో పంటల దిగుబడులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ ఆదాయాలు పెరిగితే గ్రామీణ వినిమయం పెరగొచ్చన్నారు.

నామినేటెడ్ దరఖాస్తుల వడపోత

- 23 వేల మంది ఆశావహులు
- స్క్రీనింగ్‌కు ప్రత్యేక కమిటీ
- త్వరలో తొలిదశ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ శాఖల్లో నామినేటెడ్ పదవుల కోసం వచ్చిన దరఖాస్తులను టిడిపి వడపోస్తుంది. వేల సంఖ్యలో ఆశావహులు దరఖాస్తు చేసుకోవడంతో వడపోత కోసం ప్రత్యేక కమిటీని అధిష్టానం ఏర్పాటు చేసింది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేసే పనిలో ఆ కమిటీ ఉంది. మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఉన్న నామినేటెడ్ పదవుల కోసం నేతలు తమ దరఖాస్తులను పార్టీ కార్యాలయంలోని ప్రోగ్రామ్స్ కమిటీకి అందించారు. పార్టీలో తాము చాలా కష్టపడ్డామని, ఆర్థికంగా నష్టపోయామని, కేసులు కూడా ఉన్నాయని దరఖాస్తుల్లో చూపుతున్నారు. వీటితోపాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నేతల సిఫార్సుల లేఖలను కూడా జత చేస్తున్నారు. నామినేటెడ్ పదవులు కేటాయించాలని ఇప్పటి వరకు 23 వేల దరఖాస్తులు పార్టీ కార్యాలయానికి వచ్చాయి. పదవులు తక్కువ, దరఖాస్తులు ఎక్కువ రావడంతో ఏం చేయాలనే అంశంపై తీవ్ర కసరత్తు పార్టీలో జరుగుతోంది.

ప్రోగ్రామ్స్ కమిటీ నుంచి వచ్చిన దరఖాస్తులను ఈ కమిటీ పరిశీలించి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వద్దకు తీసుకెళ్తున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ వడపోత తరువాత ఎవరికి ఏ పదవులు దక్కుతాయో స్పష్టత ఉంటుందని అంటున్నారు.

సీట్లు కోల్పోయిన వారికే తొలి ప్రాధాన్యత

టిడిపి- బిజెపి- జనసేన పొత్తులో భాగంగా సీట్లు త్యాగం చేసిన నేతలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని టిడిపి అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పొత్తులో భాగంగా 31 మంది నేతలు తమ సీట్లను త్యాగం చేశారు. వీరితోపాటు ఇతరుల కోసం సీట్లు త్యాగం చేసిన వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. ఆ తరువాత పార్టీకి ఆర్థికంగా విరాళాలు అందించిన వారిని కూడా పరిశీలించాలని చూస్తోంది.

సెప్టెంబరులోపు పూర్తి చేయాలనే లక్ష్యం

నామినేటెడ్ పదవుల మొత్తాన్ని సెప్టెంబరులోపు పూర్తి చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు, లోకేష్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తయినా, ఇప్పటి వరకు ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదనే అసంతృప్తి నాయకులు, కార్యకర్తల్లో ఉందని అధినాయకులు భావిస్తున్నారని పార్టీ నేతలు అంటున్నారు. కాబట్టి వీలైనంత త్వరగా భర్తీ చేయాలని చూస్తున్నారు. తొలిదశ జాబితా వారంలోపు వచ్చే అవకాశం ఉంటుందని నేతలు చెబుతున్నారు. రాష్ట్ర స్థాయిలో సుమారు 103 కార్పొరేషన్లు ఉన్నాయి. ఒక్కొక్క దానిలో ఛైర్మన్‌తోపాటు 11 మందికి డైరెక్టర్లుగా నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. తద్వారా 1,130 మంది వరకు నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. ఇవి కాకుండా మరో 300 పదవులు ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. జిల్లాల్లో గ్రంథాలయ సంస్థలు, మండల స్థాయిలో మార్కెట్ యార్డు కమిటీ పదవులు కూడా ఉన్నాయి. మొత్తం సుమారు 2,500 మందికి నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం ఉంటుందని నేతలు చెబుతున్నారు.

నేవీ ప్రహరీ నిర్మాణ పనులు అడ్డగింత

- ఉదయం నుంచి సాయంత్రం వరకు రోడ్డుపై బైఠాయింపు

ప్రజాశక్తి - రాంబిల్లి (అనకాపల్లి)

తమ గ్రామం మీదుగా నేవీ అధికారులు నిర్మిస్తున్న ప్రహరీ పనులను అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం వై.లోవ గ్రామస్తులు శుక్రవారం అడ్డగించారు. ప్రహరీ నిర్మిస్తే తాము ఎలా బతకాలని, తమ పశువులను ఎక్కడ మేపుకోవాలని, తమ ఉపాధి సంగతేంటని ప్రశ్నించారు. తమ సమస్యలను పరిష్కరించే వరకూ పనులు చేపడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. డిఆర్‌డిఒ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిర్మాణ పనులను ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం వరకు అడ్డుకోవడంతో పాటు రోడ్డుపైనే బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. గ్రామ పెద్దలతో, ఆందోళనకారులతో మాట్లాడారు. తహశీల్దార్ శనివారం గ్రామానికి వస్తారని, అప్పటి వరకూ సమయం ఇవ్వాలని కోరారు. దీంతో వారు శాంతించారు. గ్రామస్తుల ఆందోళనకు సిపిఎం మండల కన్వీనర్ జి.దేవుడు నాయుడు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఇప్పటికైనా స్పందించి నేవల్ బేస్ నిర్వాసితులతో చర్చలు జరిపి, డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. గ్రామ సర్పంచ్ బద్ది నారాయణరావు, చిన్న కలవలపల్లి సర్పంచ్ యన్నంరెడ్డి శ్రీనివాసరావు, వై.లోవ మాజీ సర్పంచ్ బద్ది నారాయణరావు, గ్రామ పెద్దలు బద్ది నర్సింగ్, ఆనంద్, శ్రీను, కృష్ణ, గణేష్, సిగిరెడ్డి సురేష్, పోతు శ్రీను, కర్రి నాని పాల్గొన్నారు.

నేవీ ప్రహరీ నిర్మాణ పనులను అడ్డగించి రోడ్డుపై బైఠాయించిన వై.లోవ గ్రామస్తులు

పిట్టీ ఇంజినీరింగ్ లాభాల్లో 47% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో పిట్టీ ఇంజినీరింగ్ నికర లాభాలు 47 శాతం వృద్ధితో రూ.20.55 కోట్లుగా నమోదయ్యాయి. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ 33 శాతం పెరిగి రూ.387 కోట్లకు చేరిందని ఆ కంపెనీ ఎండి, సిఇఒ అక్షయ్ ఎస్ పిట్టీ తెలిపారు. గడిచిన త్రైమాసికంలో తాము ఎప్పుడూ లేని విధంగా 14,992 మెట్రిక్ టన్నుల అమ్మకాలను నమోదు చేశామన్నారు. 2024 సెప్టెంబర్ వరకు తమ పెట్టుబడుల ప్రణాళికలు కొనసాగుతాయన్నారు.

సంపాదకీయం

వాగాడంబరం!

'అమ్మబోతె అడవి- కొనబోతే కొరివి' అన్న రీతిలో దేశ ఎగుమతులు క్షీణించడం, దిగుమతులు పెరిగిపోతుండంతో విదేశీ వాణిజ్య లోటు నెలనెలా ఎగబాకుతోంది. విదేశీ వాణిజ్య లోటు దేశ ఆర్థిక వ్యవస్థకు గుదిబండగా మారుతూ ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని, ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అంటూ ఒక వైపున మోడీ సర్కారు ఊదరగొడుతుంటే వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం 2024 జులై నెలలో ఎగుమతులు 3,400 కోట్ల డాలర్లు, అంటే 2023 జులై నాటికన్నా 1.5 శాతం తగ్గిపోయింది. అంతేగాక గత ఏడాది నవంబర్ కన్నా ఇది ఇంకా తక్కువ. మన దేశం నుండి ఎలక్ట్రానిక్స్, రెడీమేడ్ దుస్తులు వంటి 30 సరుకుల ఎగుమతులు పెరిగినా పెట్రోలియం ఉత్పత్తులు, స్వర్ణాభరణాలు, రసాయనాలు వంటివి తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. దిగుమతులు పెరిగిన వాటిలో ప్రధానంగా పెట్రోలియం ఉత్పత్తుల 17.4 శాతం పెరగగా సంప్రదాయంగా చేసుకునే బంగారం వంటివి తగ్గాయి. వెండి దిగుమతులు భారీగా పెరిగాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాక నాలుగింతలు పెరగడం గమనార్హం. ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో బంగారం, వెండిపై దిగుమతి సుంకం తగ్గించడంతో రానున్న రోజుల్లో వాటి దిగుమతులు మరింతగా పెరగడం ఖాయం. మొత్తంగా చూస్తే ఎగుమతులు పెరగకపోవడమేగాక తగ్గుతుంటే దిగుమతులు పెరిగితే విదేశీ వాణిజ్య లోటు తడిసి మోపెడవుతుంది.

ఇదిలా ఉండగా దేశ పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధిని లెక్కించే పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) జూన్‌లో ఐదు నెలల కనిష్టానికి పడిపోయింది. మే నెలలో ఈ సూచీ 6.2 శాతంగా ఉండగా, జూన్ నెలలో 4.2 శాతానికి క్షీణించింది. ప్రధానంగా ఉత్పాదక కార్యకలాపాలలో వృద్ధి మందగించినట్లు కేంద్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన నివేదిక పేర్కొంది. వినియోగ ఆధారిత కేటగిరీలో కన్జ్యూమర్ డ్యూరబుల్ అవుట్‌పుట్ వృద్ధి (వినియోగదారులు ఎక్కువ కాలం వాడే వస్తూత్పత్తి ఉదా: కారు, బంగారం) జూన్‌లో ఆరు నెలల కనిష్టానికి 8.6 శాతానికి క్షీణించింది. అదే సమయంలో కన్జ్యూమర్ నాన్-డ్యూరబుల్స్ వృద్ధి మే నెలలో 2.5 శాతం ఉండగా, జూన్ నాటికి మైనస్ 1.4 శాతానికి పడిపోయింది. ఉత్పాదకతలో తిరోగమనం బలమైన డిమాండ్ లేకపోవడాన్ని సూచిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. 2023లో జులై-అక్టోబర్‌లో సగటు వృద్ధి 8.8 శాతంగా ఉంది. దేశంలో వస్తూత్పత్తి పెరగకపోవడం, మరోవైపున విదేశీ వాణిజ్యలోటు పెరుగుతుండడం ఆందోళనకరం.

వాణిజ్య లోటు పెరుగుదలకు ఒక ముఖ్య కారణం డాలరుతో రూపాయి మారకం విలువ పడిపోవడం. ఈ ఏడాది జనవరి 15న డాలరుకు మారకం రూ.82.87 కాగా అది ఈ ఏడాది ఆగస్టు 15న రూ.83.97కి పడిపోయింది. ఎగుమతిదార్లకు రూపాయల్లో కొంత లబ్ధి చేకూరినా దిగుమతులు అధికం కనుక మన దేశం నష్టపోయేది ఎక్కువగా ఉంటుంది. వినియోగదారులు మరింతగా నష్టపోతున్నారు. మన ఎగుమతుల్లో ప్రధానమైన వాటిలో ఒకటి ఫార్మా రంగం. ముఖ్యంగా బల్క్ డ్రగ్ తయారీలో 1970వ దశకంలో మన దేశంలో పడిన పునాది ఉపయోగపడుతోంది. ప్రపంచ వాణిజ్య సంస్థ మాటున సంపన్న దేశాలు రుద్దిన పేటెంట్ 'నిబంధనాలు' లేకుంటే ఫార్మా రంగం మరింతగా విస్తరించేది. కోవిడ్ వ్యాక్సిన్ విషయంలో భారత్‌కు జరిగిన అన్యాయం, విదేశీ కార్పొరేట్లు ప్రపంచమంతటా వేల కోట్ల డాలర్లు కొల్లగొట్టిన వైనం అందరికీ గుర్తుండే ఉంటుంది. పేద, నిరుపేద దేశాలకు మన వ్యాక్సిన్లు చౌకగాను కొంత మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా ఉచితంగా సరఫరా చేయడం తప్ప అమెరికా బ్రిటన్ వంటి సంపన్న దేశాలకు భజన చేసే మోడీ సర్కారు ఇంకేమీ చేయలేదు. మేక్ ఇన్ ఇండియా, ఎగుమతి ఆధారిత వ్యవసాయం వంటివి నినాదాలే తప్ప వాస్తవంలో జరిగేది మాత్రం విదేశీ కార్పొరేట్లకు భారత్ ఓ పెద్ద మార్కెట్‌గా ఉపయోగపడడం మినహా మరేమీ లేదు. నయా ఉదారవాద ఆర్థిక విధానాల ఫలితంగానే దేశానికీ దురవస్థ ఏర్పడింది. వాటి స్థానంలో స్వావలంబనకు దోహదపడే విధానాలొస్తేనే దేశం బాగుపడుతుంది. అందుకోసం కేంద్ర ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాల ఒత్తిడి పెంచడమే మార్గం.

మంచి మాట



గెలుపు అందరికీ దొరకదు
కానీ...
గెలిచే శక్తి మాత్రం
అందరిలోనూ వుంటుంది.

- సిసిరో,
ఇటాలియన్ కవి,
తత్వవేత్త, రచయిత,

యుద్ధాలతో ప్రాణాంతక రోగాల విజృంభణ

ఎస్.కృష్ణస్వామి

యుద్ధాల వల్ల, ఒకవైపు ఆయుధ పరిశ్రమలు బాగు పడుతున్నాయి. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో రాజ్యం పట్టు పెంచుకుంటోంది. మరోవైపున పౌర జనాభాకు...యుద్ధ ప్రాంతంలో ఉండేవారికే కాకుండా, బయట ఉండే వారికి కూడా...తీవ్ర నష్టం వాటిల్లుతోంది. యుద్ధాల వల్ల అంటువ్యాధులు, మహమ్మారులు ప్రబలుతాయి. ఆరోగ్య సంక్షోభాలు వస్తాయి. ఏ యుద్ధ చరిత్ర చూసినా ఇదే కనిపిస్తుంది.

పోలియో వ్యాప్తి...

గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం, ఊచకోత పోలియో ప్రబలడానికి కారణమవుతున్నది. టీకాల కార్యక్రమం ఆగిపోవడం వల్ల, మురుగు నీటి వ్యవస్థ విచ్ఛినం కావడం వల్లా యుద్ధానికి ముందు నియంత్రణలో ఉన్న పోలియో, మళ్లీ విజృంభిస్తున్నదని డబ్ల్యు.హెచ్.ఓ చెబుతున్నది. క్రిక్కిరిసిపోయిన శరణార్థుల గుడారాల శిబిరాల్లో ఇది మరింత ఎక్కువ.

ఇజ్రాయిల్ విచక్షణారహితంగా చేస్తున్న బాంబుల దాడి వల్ల, వ్యాక్సిన్లతో సహా ఇతర అత్యవసర వైద్య సరఫరాలు ఆగిపోయాయి. తొమ్మిది నెలలుగా వ్యాక్సిన్లు లేకపోవడంతో వారికి-పోలియో పెరిగే ప్రమాదం తీవ్రమౌతోంది. వ్యాక్సిన్ సక్రమంగా ఇవ్వకపోతే వచ్చే 'వ్యాక్సిన్ పోలియో' కూడా కనిపిస్తోంది. తక్షణం ఈ సంక్షోభంలో జోక్యం చేసుకోవడం అంతర్జాతీయ సమాజం బాధ్యత. సురక్షిత నీరు, శానిటేషన్ లేకపోవడం వల్ల ఇతర అంటువ్యాధులూ పెరుగుతున్నాయి. హెపటైటిస్-ఎ కేసులు బాగా పెరుగుతున్నాయి. ఈ విషయం ఐక్యరాజ్యసమితే చెప్పింది. అక్టోబర్ నుండి 4000 కేసులు రిపోర్టు అయ్యాయి.

వ్యాక్సిన్లను ఇజ్రాయిల్ సైన్యం వరకు ఇస్తే చాలానే సంకుచిత అభిప్రాయంతో ఇజ్రాయిల్ ఆరోగ్య అధికారులు ఉన్నారు. కానీ వైరస్‌లు మనుషులు పెట్టుకొన్న సరిహద్దులను లెక్కచేయవు. అవి అన్ని వైపులా వ్యాపిస్తాయి. వెంటనే తగిన చర్యలు తీసుకొని వైద్య సేవలు పునరుద్ధరించక పోయినట్లయితే, గాజాకే కాదు...పాలస్తీనా పౌరులకే కాదు...ఆ ప్రాంతమంతటా...ఒక ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. గాజాలో ఉన్న బాధిత ప్రజల ఆరోగ్యానికి, భద్రతకూ, మానవీయ సహాయానికి అంతర్జాతీయ సమాజం ప్రాధాన్యతనివ్వాలి.

ఇజ్రాయిల్ విచక్షణారహితంగా చేస్తున్న బాంబుల దాడి వల్ల, వ్యాక్సిన్లతో సహా ఇతర అత్యవసర వైద్య సరఫరాలు ఆగిపోయాయి. తొమ్మిది నెలలుగా వ్యాక్సిన్లు లేకపోవడంతో వారికి-పోలియో పెరిగే ప్రమాదం తీవ్రమౌతోంది. వ్యాక్సిన్ సక్రమంగా ఇవ్వకపోతే వచ్చే 'వ్యాక్సిన్ పోలియో' కూడా కనిపిస్తోంది. తక్షణం ఈ సంక్షోభంలో జోక్యం చేసుకోవడం అంతర్జాతీయ సమాజం బాధ్యత. సురక్షిత నీరు, శానిటేషన్ లేకపోవడం వల్ల ఇతర అంటువ్యాధులూ పెరుగుతున్నాయి. హెపటైటిస్-ఎ కేసులు బాగా పెరుగుతున్నాయి.

ఈ పరిస్థితులలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పది లక్షల పోలియో వ్యాక్సిన్లను గాజాకు పంపుతున్నట్లు తెలిపింది. పసిపిల్లలను రక్షించి జబ్బు వ్యాప్తిని నిరోధించటానికి ఉద్దేశించినది ఇది. యుద్ధం, అస్థిరతలు ఉన్న పరిస్థితుల్లో ఇదంతా సాధ్యమవుతుందా అనే సందేహం ఉండనే ఉంది. వ్యాక్సిన్లను ఇజ్రాయిల్ సైన్యం వరకు ఇస్తే చాలానే సంకుచిత అభిప్రాయంతో ఇజ్రాయిల్ ఆరోగ్య అధికారులు ఉన్నారు. కానీ వైరస్‌లు మనుషులు పెట్టుకొన్న సరిహద్దులను లెక్కచేయవు. అవి అన్ని వైపులా వ్యాపిస్తాయి. వెంటనే తగిన చర్యలు తీసుకొని వైద్య సేవలు పునరుద్ధరించక పోయినట్లయితే, గాజాకే కాదు...పాలస్తీనా పౌరులకే కాదు... ఆ ప్రాంతమంతటా...ఒక ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. గాజాలో ఉన్న బాధిత ప్రజల ఆరోగ్యానికి, భద్రతకూ, మానవీయ సహాయానికి అంతర్జాతీయ సమాజం ప్రాధాన్యతనివ్వాలి. ఇప్పటి వరకు, ఇజ్రాయిల్ పాలస్తీనాపై మొదలెట్టిన ఈ యుద్ధం, ఊచకోతలో, 18 లక్షల అంటువ్యాధుల కేసులు రిపోర్ట్ అయ్యాయి.

యాంటీబయాటిక్ రెసిస్టెన్స్-సూపర్ బగ్‌లు...

యాంటీబయాటిక్స్‌ను సక్రమంగా వాడకపోతే, యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ వస్తుంది. అంటే సూక్ష్మజీవులు యాంటీబయాటిక్స్ వల్ల నశించకుండా, వాటికి అలవాటు పడి, తట్టుకొని మరింత శక్తివంతంగా తయారవుతాయి. ఇటువంటి బ్యాక్టీరియాలనే సూపర్ బగ్స్ అంటారు. యుద్ధాలు ఇటువంటి సూపర్ బగ్స్ తీవ్రతను, వ్యాప్తిని పెంచుతాయి. 2003లో అమెరికా ఇరాక్‌ను ఆక్రమించిన యుద్ధం తరువాత, సైనికుల్లో ఇవి కనిపించాయి. పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నప్పుడు ఇవి విజృంభిస్తాయి. ఉక్రెయిన్, గాజా ప్రాంతాలలో, దెబ్బతిన్న ఆసుపత్రులలో ఇవి సులభంగా సైనికుల నుంచి పౌరులకు సోకుతాయి. మందుపాతరల శకలాలు, మిస్సైల్ శకలాలలో, భార లోహ శకలాలలో కూడా ఈ బ్యాక్టీరియా ఉండి, పరిస్థితిని దిగజారుస్తాయి.

అమెరికా, నాటో వత్తాసుతో జరుగుతున్న ఈ యుద్ధాలు...ప్రజారోగ్య సంక్షోభాలకు యాంటీబయాటిక్ రెసిస్టెంట్ బ్యాక్టీరియాల ఆవిర్భావానికి కారణమవుతున్నాయి. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ తగ్గించాలని ప్రపంచవ్యాప్తంగా ఒక సాధారణ ప్రచారం జరుగుతోంది. కానీ రెండు దశాబ్దాలుగా, యుద్ధాల వల్ల, ఇటువంటి రెసిస్టెన్స్ పరిస్థితి ఏర్పడితే దాన్ని, పట్టించుకోవడం లేదు. వాతావరణ మార్పు లాగా ఇది కూడా ఎప్పుడో, నిదానంగా వచ్చే సమస్యగా భావిస్తున్నారు. రాజకీయ నిర్లక్ష్యం, ఆర్థిక వనరుల కేటాయింపులలో నిర్లక్ష్యం కనిపిస్తోంది.

ఈ పరిస్థితుల్లో కొత్త యాంటీబయాటిక్స్‌ను కనుగొనాలన్నా, ప్రత్యామ్నాయ వైద్యాలు ఆవిష్కరించాలన్నా, అంతర్జాతీయ సహకారం అవసరమని గ్రహించాలి. హార్వర్డ్ మెడికల్ స్కూల్ లాంటి చోట్ల సూపర్ బగ్స్‌ను ఎదుర్కొనే పరిశోధనలు చేస్తున్నారు. 'జోసురాబాల్ పిన్' అనే మందుపై మొదటి దశ ప్రయోగాలు జరుగుతున్నాయి. కానీ ఇది ఒక మానవీయ సమస్య అనీ, రాజకీయ సమస్య అనీ గుర్తించాలి. దీనికి దీర్ఘకాలిక, రాజకీయ పరిష్కారాలు ఉంటాయి కానీ, శాస్త్ర సాంకేతిక పరిష్కారాలు ఒకటే చాలవు.

చరిత్రలో యుద్ధాలు, వ్యాధులు

యుద్ధాలు మనుషుల్ని నిలువ నీడ లేకుండా చేసి తరిమివేస్తాయి. ఆరోగ్య వ్యవస్థలను దెబ్బ తీస్తాయి. అయితే మహమ్మారులు యుద్ధాలను కూడా తీవ్రతరం చేస్తాయి. అవి జాతీయవాదాన్ని, జాత్యహంకారాన్ని రంగంలోకి తీసుకు వస్తాయి. ఉదాహరణకు, కోవిడ్ 19 యూరప్‌లో 'నగార్నో-కారబాఖ్' సంఘర్షణలను తీవ్రతరం చేసింది. అక్కడ 30 ఏళ్లలో ఏనాడూ జరగనంత మరణహోమం చోటుచేసుకుంది.

రెండో ప్రపంచ యుద్ధంలో సైన్యం తరలింపులు, మిలిటరీ క్యాంపులు అంటువ్యాధుల వ్యాప్తికి కావాల్సిన పరిస్థితులు సృష్టించాయి. ఆనాడు, తట్టు (మీజిల్స్), క్షయ (టి.బి) లాంటివి సైనికుల్లో మామూలైపోయాయి. విజృంభిస్తున్న జబ్బుల్ని నియంత్రించడం వీలు కాలేదు. యుద్ధం వల్ల ఆరోగ్య వ్యవస్థలు దెబ్బతినడం ఇందుకు కారణం. వియత్నాం యుద్ధంలో (1955-75) కూడా ఇదే జరిగింది. మలేరియా, ఇతర ఉష్ణ మండల జబ్బులు చెలరేగాయి. సైన్యం తరలింపులు, జనాభా స్థానభ్రంశాలు ఇందుకు కారణం.

మొదటి ప్రపంచ యుద్ధం (1918-19)లో ఇన్‌ఫ్లుయంజా పాండమిక్ వచ్చింది. యుద్ధాలలో మహమ్మారులు ప్రబలుతాయనటానికి ఇదో ఉదాహరణ. మొదట అమెరికన్ మిలిటరీ క్యాంపులలో ఇది కనిపించింది. కిక్కిరిసిన ప్రయాణాలతో వైరస్ వ్యాప్తి చెందింది. ఆనాడు అక్కడ ఉన్న దుర్భర పరిస్థితులు, పౌష్టికాహార లోపం, అపరిశుభ్రత ఇన్‌ఫ్లుయంజా వ్యాప్తిని ఎగదోశాయి. రోగనిరోధక శక్తి తగ్గి సెకండరీ ఇన్ఫెక్షన్లు తయారయ్యాయి. ఈ యుద్ధంలో మొత్తం మీద ఐదు కోట్ల మంది ప్రపంచ వ్యాప్తంగా చనిపోయి ఉంటారని ఒక అంచనా.

చరిత్రలో సైనిక దళాలు ఎక్కడ ఉంటే, వాటి వెంటే జబ్బులు వచ్చాయి. యుద్ధాలలో చనిపోయే వారి కంటే జబ్బులతో చనిపోయే వారే ఎక్కువ. ఇది రుజువైన విషయం. మరో ఉదాహరణ ఏమంటే, అమెరికన్ సివిల్ వార్ (1861-1865)లో మీజిల్స్, డీసెంట్రీ, స్మాల్‌పాక్స్ వల్ల యుద్ధాలలో కంటే ఎక్కువ మంది చనిపోయారు. కారణం దుర్భరమైన పారిశుధ్య పరిస్థితులే. క్రిమియన్ యుద్ధం (1853-1856)లో, యుద్ధ గాయాల కంటే ఎక్కువగా కలరా, టైఫస్‌ల వల్ల చనిపోయారు. నిజానికి ఈ అంటువ్యాధులను నిరోధించవచ్చు. కానీ యుద్ధాల వల్ల దెబ్బతినే పారిశుధ్య పరిస్థితులు దానికి అడ్డంకిగా ఉంటాయి.

క్రిమియన్ యుద్ధం తర్వాత ఫ్లోరెన్స్ నైటింగేల్ గణాంకాలతో ఇటువంటి మరణాలను నిర్ధారించడం, చాలామందిని ఆలోచించేలా చేసింది. ఆమె రూపొందించిన 'యుద్ధ పరిస్థితుల సవివరణాత్మక కథనాల' పద్ధతి ఆ తరువాత ప్రజారోగ్య అడ్వొకేసీలో ఒక భాగంగా మారింది.

ప్రపంచ ఆరోగ్యానికి ముప్పు..

యుద్ధానికి శాంతియుత పరిష్కారాల చర్చల్లో ప్రజారోగ్య వ్యవస్థల పునరుద్ధరణ కూడా ఒక భాగం కావాలి. ప్రపంచంలో ఆరోగ్య పరిస్థితులు మెరుగు పడాలన్నా, ఒక సామాజిక సమ న్యాయం సాధించాలన్నా, యుద్ధాలకు మహమ్మారులకూ రెండింటికి పరిష్కారం సాధించాలి. వ్యాక్సినేషన్లు కూడా శాంతి సాధన ప్రయత్నాలలో భాగమవుతాయి. యుద్ధాల వల్ల మానవ ఆరోగ్యం చిన్నాభిన్నమవుతుందనేది స్పష్టం. యుద్ధ ప్రాంతాలలో బాధితులకు భద్రతను, ఆరోగ్యాన్ని మానవ సహాయాన్ని అందించే బాధ్యత అంతర్జాతీయ సమాజానికి ఉంటుంది. యుద్ధాలన్నీ ఆగాలి. అలాగే పాలస్తీనాలో జరుగుతున్న ఊచకోతను వెంటనే ఆపాలి. యుద్ధాల కారణంగా సూపర్ బగ్స్, వైరస్‌లు పెచ్చరిల్లి అంటువ్యాధులు ప్రబలి, మరో ప్రపంచ ఆరోగ్య సంక్షోభాన్ని సృష్టించవచ్చు. మరో, భయానకమైన మహమ్మారికి రంగం సిద్ధం కావచ్చు.

(స్వేచ్ఛానుసరణ)

చేయూత లేని చేనేత

వ్యవసాయం తరువాత చేనేత రంగం రెండవ ప్రాధాన్యత కల్గిన రంగంగా ప్రసిద్ధి చెందింది. పాలకులు కూడా ఈ అంశాన్ని ప్రచారం చేస్తుంటారు. ఆచరణలో మాత్రం చేనేత రంగం కనుమరుగయ్యే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. మానవునికి నాగరికత నేర్పిన రంగం చేనేత. ఈ రోజు చేనేత కార్మికులు కట్టుకోవటానికి సరైన బట్ట కూడా లేని పరిస్థితికి నెట్టబడ్డారు. చేనేత రక్షణకు సహకార రంగం అవసరమని అనేక ఆందోళనలు జరిగిన నేపథ్యంలో 1964లో సహకార రంగ చట్టం వచ్చింది. ఆ చట్టం ద్వారా చేనేత కార్మికుల షేర్ ధనంతో, సొసైటీలో సభ్యులుగా చేరిన వారితో కమిటీ ఏర్పడి, ఆ కమిటీ నాయకత్వంలో ప్రభుత్వ సహకారంతో సొసైటీలు నడవాలని ఆ చట్టం చెప్తోంది.

అదే కాలంలో సహకార సంఘాలు తయారు చేసిన వస్త్రాలను మార్కెటింగ్ చేయటం కోసం ఆప్కోను ఏర్పాటు చేశారు. అదే సందర్భంలో ప్రైవేటు సెక్టారులోని మాస్టర్ వీవర్ల దగ్గర తయారైన వస్త్రాలు కొనుగోలు చేయటానికి ఆప్టెక్సు సంస్థను ఏర్పాటు చేశారు. ఆచరణలో చేనేత కార్మికుల నాయకత్వాన సహకార సంఘాలు పని చేసినంతకాలం సహకార రంగం కొంత అభివృద్ధి చెందింది. పట్టణాలలో ఆప్కో షోరూంల ద్వారా చేనేత అమ్మకాలు జరిగి చేనేత కార్మికులకు పని దొరికింది. కానీ పాలక వర్గాలు చేనేతపై దృష్టి పెట్టకపోవటంతో సహకార సంఘాలకు ఇవ్వాల్సిన రిబేటు, చేనేత కార్మికులకు పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మజూరి పెంచకపోవడంతో చేనేత కార్మికులు ప్రైవేటు సెక్టారులోని మాస్టరు వీవర్ల దగ్గర నేత నేయటానికి మరలారు. దీనికితోడు సహకార రంగంలోకి రాజకీయ నాయకులు ప్రవేశించ సాగారు. దీంతో అధికార పార్టీ వారు ఆ సొసైటీ పాలక వర్గంగా ఎన్నికవుతున్నారు. ఆ పాలకవర్గం, చేనేత జౌళి శాఖ అధికారులు కుమ్మక్కై, వస్తున్న నిధులను సహకార సంఘంలో ఉపయోగించకుండా దారి మళ్లించి అవినీతికి పాల్పడుతున్న ఘటనలు ఎన్నో. సహకార రంగం దివాళా తీసే పరిస్థితికి రావటం, సొసైటీ ప్రెసిడెంట్లు అవినీతితో లక్షల రూపాయలు పోగేసుకోవటం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా చేనేత కార్మిక సంఘాలు, చేనేత సొసైటీలకు నిధులు కేటాయించి సహకార సంఘాలను బలోపేతం చేయాలని, చేనేతకు కేటాయించిన 11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని ఆందోళనలు జరిగాయి. ఈ సందర్భంలో ఎన్‌టిఆర్ నష్టాలలో నడుస్తున్న సొసైటీలను లాభాలలో నడుస్తున్న సొసైటీలలో విలీనం చేశారు. ఈ విలీనంతో లాభాల బాటలో నడుస్తున్న సహకార సంఘాలు కూడా దివాళా తీశాయి. దీనికి మరొక కారణం సహకార సంఘాలు నాబార్డు దగ్గర అప్పు తీసుకొచ్చి వస్త్రాలు తయారు చేస్తాయి. ఈ వస్త్రాలను ఆప్కో కొనుగోలు చేస్తుంది. ఆ వస్త్రాలను 6 శాతం లాభంతో కొనుగోలు చేస్తుంది. కొనుగోలు చేసిన వస్త్రాలకు సంవత్సరాల తరబడి ఆప్కో డబ్బు చెల్లించలేకపోవటంతో సొసైటీలు నాబార్డు దగ్గర తీసుకున్న అప్పుకు వడ్డీ చెల్లించాలి. ఆ వడ్డీ మూడు నెలలకు ఒకసారి 13 శాతంతో కలిపి లెక్క కడతారు. ఆ విధంగా సొసైటీలు దివాళా తీస్తున్నాయి. ఇప్పటికి సహకార రంగంలో పని చేస్తున్న సొసైటీలకు పావలా వడ్డి, యారన్ సబ్సిడీ, రిబేటు, త్రిఫ్టు ఫండు కింద 80 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నది.

చేనేతకు కేటాయించిన 11 రకాల వస్త్రాలు పవర్‌లూంపై తయారవుతుంటే, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోకుండా వారిని ప్రోత్సహిస్తున్న వైనం చూస్తున్నాము. ఈ రోజు పట్టు చీరల రంగంలోకి కూడా పవర్‌లూంలు ప్రవేశించటంతో ఆ రంగం సంక్షోభంలో పడి ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మరొకపక్క చేనేతకు అవసరమైన నూలు పట్టు ధర 2021లో రూ.1100 నుంచి 2 వేల రూపాయలకు పెరిగింది. పట్టు ధర రూ.3800 నుంచి 8 వేల రూపాయలకు పెరిగింది. దీనికి తోడు జిఎస్‌టి నూలుపై 5 శాతం, రంగులపై 8 శాతం, రసాయనాలపై 18 శాతం, తయారైన తర్వాత వస్త్రంపై 18 శాతం జిఎస్‌టి వేయటంతో చేనేత రంగం, సొసైటీలు మరింత ఇబ్బందులు పడుతున్నాయి.

పనిచేస్తున్న సొసైటీలు ఈ డబ్బులేవీ రాక, కార్మికులకు పని చూపించలేక, చేసిన పనికి మజూరి సకాలంలో చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాయి. సొసైటీలో ఒక్క మగ్గం కూడా పని చేయకుండా సొసైటీ పేరు మాత్రమే ఉండి, పని చేస్తున్నట్లు రికార్డులు తయారు చేసి, వస్తున్న రాయితీలు మొత్తం సొసైటీ ప్రెసిడెంటు చేనేత జౌళి శాఖ అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడుతూ దిగమింగుతున్న పరిస్థితి ఉన్నది.

చేనేత కార్మికులకు సంవత్సరం పొడవునా పని కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాజీవ్ విద్యా మిషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు ఉచితంగా చేనేత వస్త్రాలు ఇవ్వాలని చట్టం చేసింది. దీంతో మన రాష్ట్రంలో చేనేత మగ్గాలపై వస్త్రాలు తయారు చేయిస్తే సంవత్సరం పొడవునా చేనేత కార్మికులకు పని దొరుకుతుందని, చట్ట ప్రకారం మజూరి తగినంత వస్తుందని ఆశించిన చేనేత వర్గానికి పాలకులు వెన్నుపోటు పొడిచారు. చేనేత వస్త్రాలకు బదులు పవర్‌లూం వస్త్రాలు ఇచ్చి చేనేత వస్త్రాలుగా రికార్డులు తయారు చేసి కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారు. ఆప్కో చైర్మన్లు అధికారులతో కుమ్మక్కై దిగమింగి చేనేత కార్మికులకు తీరని అన్యాయం చేయడం మనం చూస్తున్నాము. ఆప్కో చైర్మన్‌గా ఉన్న వ్యక్తి రూ.1000 కోట్లు దిగమింగారని కేసులు పెట్టడాన్ని మనం చూస్తున్నాము.

మరొకపక్క చేనేతకు కేటాయించిన 11 రకాల వస్త్రాలు పవర్‌లూంపై తయారవుతుంటే, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోకుండా వారిని ప్రోత్సహిస్తున్న వైనం చూస్తున్నాము. ఈ రోజు పట్టు చీరల రంగంలోకి కూడా పవర్‌లూంలు ప్రవేశించటంతో ఆ రంగం సంక్షోభంలో పడి ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మరొకపక్క చేనేతకు అవసరమైన నూలు పట్టు ధర 2021లో రూ.1100 నుంచి 2 వేల రూపాయలకు పెరిగింది. పట్టు ధర రూ.3800 నుంచి 8 వేల రూపాయలకు పెరిగింది. దీనికి తోడు జిఎస్‌టి నూలుపై 5 శాతం, రంగులపై 8 శాతం, రసాయనాలపై 18 శాతం, తయారైన తర్వాత వస్త్రంపై 18 శాతం జిఎస్‌టి వేయటంతో చేనేత రంగం, సొసైటీలు మరింత ఇబ్బందులు పడుతున్నాయి. అందుకే బోగస్ సొసైటీలను రద్దు చేసి పని చేస్తున్న కార్మికులకు మాత్రమే సహకార సంఘంలో సభ్యత్వం ఇచ్చి వారితో సొసైటీలు ఏర్పాటు చేయాలి. పని చేస్తున్న వారితోనే ఎన్నికలు జరిపి సక్రమంగా పని జరిగేటట్లు సహకార రంగాన్ని పటిష్టపరచాలి.

2021లో కరోనా సమయంలో మాస్కులను రాష్ట్రం మొత్తం సప్లయి చేయటానికి చేనేతవి ఇవ్వాలని చెప్పినా తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్ వెళ్లి పవర్‌లూం బట్టతో కుట్టించి చేనేతవని కోట్ల రూపాయలు దిగమింగడం చూశాము. అదే కాకుండా గతంలో ప్రభుత్వాలకు తెలియకుండా అధికారులు, ఆప్కో చైర్మన్లు పవర్‌లూంలు కొని కోట్లకు పడగలెత్తారు. జగన్ హయాంలో పవర్‌లూం మగ్గంపై తయారైన బట్టను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి ఆప్కో గోడౌన్లలో పెట్టింది. మీటరుకు 20 రూపాయల అదనపు బిల్లులతో 20 లక్షల మీటర్లు కొనుగోలు చేసి 4 కోట్ల రూపాయలు దిగమింగారు. ఇందులోనూ అధికారులు, పాలక పార్టీల వారు భాగస్వాములే.

ఇకపోతే, చేనేత కార్మికులకు కనీస వేతన చట్టాన్ని రెండు సంవత్సరాలకు ఒకసారి సవరించాలి. కాని మన రాష్ట్రంలో 2009లో సవరించారు. మరల ఇంతవరకు కనీస వేతన చట్టం సవరించకపోవటంలో చేనేత కార్మికులకు వస్తున్న ఆదాయం చాలక అప్పులపాలై ఆకలి చావులు, ఆత్మహత్యలకు బలౌతున్నారు. చేనేత సహకార రంగాన్ని రక్షించటానికి చేనేతకు కేటాయించిన 11 రకాల వస్త్రాలు పవర్‌లూమ్‌లపై తయారు కాకుండా చర్యలు తీసుకోవాలి. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి.

సహకార రంగాన్ని పటిష్టంగా నడుపుతున్న కేరళ

కేరళలో వామపక్ష ప్రభుత్వం చేనేత రక్షణకు కొన్ని చర్యలు తీసుకున్నది. అక్కడ సహకార సంఘాలదే ప్రధాన పాత్ర. ప్రైవేటు రంగంలో మాస్టర్ వీవర్లు నామమాత్రమే. 1951 నుంచి ఇప్పటి వరకు ఒక్క సహకార సంఘం మూతపడలేదు. 1989లో 15 మందితో కేరళ హ్యాండ్లూమ్ వర్కర్సు వెల్ఫేర్ ఫండ్ బోర్డు ఏర్పాటు చేశారు. దీనిలో ఐదుగురు అధికారులు, ఐదుగురు యూనియన్ నాయకులు, కార్మికులు సభ్యులుగా ఉంటారు. దీనికి ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయిస్తుంది. కమిటీ లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఆధీనంలో పనిచేస్తుంది. 5 కేంద్రాలలో ప్రాంతీయ బోర్డులు ఉన్నాయి. వీటిలో 96 వేల మంది సభ్యులుగా ఉన్నారు. 58 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు నేరుగా వెల్ఫేర్ ఫండ్ బోర్డు నుంచి పెన్షన్ అందజేస్తున్నారు. ఆ సభ్యుని కుమార్తె వివాహం ఉంటే 5 వేల రూపాయలు, మహిళా చేనేత కార్మికురాలి ప్రసవానికి మూడు నెలల ముందు, ప్రసూతి అనంతరం మూడు నెలలపాటు నెలకు 2 వేల రూపాయలు ఉచితంగా ఇస్తున్నారు. డెత్ బెనిఫిట్ కింద రూ.5 వేలు ఇస్తున్నారు. ఒకటి నుంచి పదవ తరగతి వరకు చిన్నారులకు ఉచితంగా చేనేత వస్త్రాలు ఇస్తున్నారు. ఇంటర్ చదివే విద్యార్థులకు నెలకు 500 రూపాయలు, డిగ్రీ చదివే విద్యార్థులకు 800 రూపాయలు ఇస్తున్నారు. మండలంలో ఉండే స్కూలు పిల్లలకు అదే మండల పరిధిలో ఉన్న సహకార సంఘాలే బట్టలు కుట్టించి ఇస్తాయి. ఆ సహకార సంఘాలకు ప్రభుత్వం నేరుగా డబ్బు చెల్లిస్తుంది. సహకార సంఘంలో పనిచేసే చేనేత కార్మికులకు ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్, డి.ఎ సౌకర్యం కల్పించారు. ఈ విధంగా ప్రత్యామ్నాయ విధానాల ద్వారా కేరళ ప్రభుత్వం చేనేత రంగాన్ని ఆదుకుంటోంది. పైగా సహకార రంగంలో తయారయ్యే వస్త్రాలను పెద్ద పెద్ద షోరూమ్‌లకు ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. కేరళ మార్గం అనుసరణీయం.

పిల్లలమర్రి బాలకృష్ణ

(వ్యాసకర్త ఎ.పి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెల్ : 9849431258)

కవిత్వం

జీతం

జీతం...
తాబేలును తలదన్నేలా...
నత్తను మరిపించేలా...
అడుగులో, అడుగు
వేస్తూ...!
ఒయ్యారాలు వలకబోస్తూ...!
నిదానంగా, నాజూగ్గా...!
మంద గమనంతో,
ఆగమించి
మెరుపు వేగంతో,
దౌడు తీస్తుంది.
రాక తాబేలును,
పోక కుందేలును...
తలపించి
ఉసురు తీస్తుంది.
అవసరాలు...
ఆకలిగొన్న పెద్ద పులిలా...
అదను కోసం,
కాపు కాసుకుని వున్న...
బందిపోటు దొంగలా...
దాడి చేసి...కొల్లగొడతాయి.
పాలకులకు...
ఇది నిత్య చెలగాటం
వేతన జీవులకు మాత్రం...
దిన దినమూ గండమే...
పిల్లికి చెలగాటమైతే...
ఎలుకకు ప్రాణ సంకటం.
పిల్లి మెడలో గంట కట్టడం
కాదు సమస్యకు పరిష్కారం
ఐక్యంగా ఎదురు తిరిగితేనే
అండా దండా పండుతుంది
బ్రతుకుల నిండా...!

- వి.రాజగోపాల్,
విజయనగరం.
సెల్ : 9490098036

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

తుంగభద్రకు స్టాప్ లాగ్ గేట్

మొదటి భాగం ఏర్పాటుపై సిఎం అభినందనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేట్ స్థానంలో స్టాప్ లాగ్ గేట్ అమరిక ప్రక్రియ విజయవంతం కావడం పట్ల సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 6 రోజుల క్రితం ప్రాజెక్ట్ గేటు కొట్టుకుపోవడంతో అనివార్యంగా డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయాల్సి వచ్చిందని తెలిపారు. డ్యామ్ నుంచి దాదాపు 60 టిఎంసిల నీటిని విడుదల చేసే తప్పు స్టాప్ లాగ్ గేట్ అమర్చడం సాధ్యం కాని పరిస్థితిలో అధికారులు అత్యంత సమర్థవంతంగా పనిచేసి నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలోనే స్టాప్ లాగ్ గేటు అమరిక ప్రక్రియ ప్రారంభించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన రిటైర్డు అధికారి కన్నయ్యనాయుడు నేతృత్వంలో యుద్ధ ప్రాతిపదికన గేట్లు డిజైన్ చేయించి పనులు మొదలుపెట్టారన్నారు. మూడు భాగాలుగా చేపట్టే ప్రక్రియలో మొదటి భాగాన్ని విజయవంతంగా పూర్తిచేశారన్నారు. గేటు అమరిక విషయంలో కర్ణాటక ప్రభుత్వానికి ఎపి అవసరమైన సహాయాన్ని అందించిందన్నారు. విపత్తు సమయంలో ముందుకు వచ్చిన కన్నయ్య నాయుడు, అధికారులు, కార్మికులు, సిబ్బందికి సిఎం అభినందనలు తెలిపారు.

రెడ్‌బుక్‌తో వణుకుతున్న వైసిపి నేతలు

- మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రెడ్‌బుక్ చూసి వైసిపి నేతలు వణికిపోతున్నారని గనుల, భూగర్భ వనరుల, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించారు. పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మూస్తాక్ అహ్మద్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తప్పుచేయకుంటే వైసిపి నేతలకు భయం ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైసిపి నేత దేవినేని అవినాష్ విదేశాలకు పారిపోవాలని చూస్తే పోలీసులు అడ్డుకున్నారని అన్నారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ వంటి నేతలు ఎక్కడ దాక్కున్నారో తెలియదన్నారు.

జగన్ తీరులో మార్పు లేదు : నక్కా

ప్రజలు ఘోరంగా తిరస్కరించినా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీరులో మార్పు లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. ఇప్పటికీ ఫేక్ రాజకీయాలనే నమ్ముకుని పనిచేస్తున్నారని విమర్శించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విజయవాడలో బిఆర్ అంబేద్కర్ విగ్రహంలో అంబేద్కర్ పేరు చిన్నగా, జగన్ పేరు పెద్దగా పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ అభిమానులు బాధతో జగన్ పేరును తీసేశారని చెప్పారు. ఈ అంశంపై టిడిపికి, ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదన్నారు.

కలంకిత అధికారులను విఆర్‌లో పెడితే గగ్గోలా?

కలంకిత అధికారులను విఆర్‌లో పెడితే ఎందుకు గగ్గోలు పెడుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ కార్యాలయం తగలబడితే చర్యలు తీసుకోకుండా చోద్యం చూసిన అధికారులను విఆర్‌లో పెట్టడం తప్పా? అని ప్రశ్నించారు. తప్పు చేసిన అధికారులనే విఆర్‌లో పెడుతున్నారని, ఇది ప్రభుత్వ పాలనా విధానమని అన్నారు. ప్రస్తుతం విఆర్‌లో ఉన్న అధికారుల్లో కొందరు బెంగళూరు, హైదరాబాద్, చెన్నై ఎందుకు వెళ్తున్నారని నిలదీశారు. డిజిపి పర్మిషన్ తీసుకున్నారా? అని ప్రశ్నించారు.

– టిడిపి పొలిట్‌బ్యూరో వర్ల రామయ్య

త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి -కడప అర్బన్

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అతి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలి పారు. శుక్రవారం మధ్యాహ్నం ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ ఆఫీస్ వెనుక వైపున ఉన్న భవంతిలో మంత్రి తన క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బస్సుల ఫిట్ మెంట్ ప్రొసీజర్ ప్రకారం కాలం చెల్లిన బస్సుల సర్వీసులను నిలిపివేసి ఆ స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ఎపిఎస్‌ఆర్‌టిసిని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర రవాణా వ్యవస్థ ద్వారా మరిన్ని ఆర్‌టిసి బస్సులను కొనుగోలు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈనెల 21న ముఖ్యమంత్రి రివ్యూ మీటింగ్‌లో రవాణా శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌టిసి ఆర్‌ఎం గోపాల్ రెడ్డి, సిబ్బంది, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి ఆఫీస్ : డి.నెం.76-14-95/11, 1వ అంతస్తు, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్డు, భవానీపురం, గొల్లపూడి, విజయవాడ-520012. ఫోన్ : 0866-2975223, 76250 79223 ఇ-మెయిల్ : gollapudi@canfinhomes.com CIN No.L85110KA1987PLC008699

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన

అనుబంధం -IV-A రూల్ 9(1) కి సంబంధించిన నిబంధనలను చూడండి (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులు తనఖా/చార్జ్‌డ్, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి ఉంచబడినవి. సదరు ఆస్తులు అధీకృత అధికారి, **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, విజయవాడ** బ్రాంచి వారిచే **భౌతికంగా స్వాధీనత** చేసుకోబడి **తేది.06.09.2024** న **"ఎక్కడ ఉన్నది అక్కడే", "అక్కడ ఏమున్నదో అదే"** మరియు **"అక్కడ ఏది ఉన్నా సరే"** అనే ప్రాతిపదికపై అమ్మకం జరుపబడును. **కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారిచే **1) శ్రీ సాగల ఉమాకాంత్ (ఋణగ్రహీత), తండ్రి. మల్లేశం మరియు శ్రీమతి సాగల మల్లిక (సహ-ఋణగ్రహీత), భర్త. ఉమాకాంత్ తేది.16.08.2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తములు **రూ.9,72,393/- (అక్షరాల తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల తొంబై మూడు రూపాయలు మాత్రమే)** వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా.

రిజర్వు ధర రూ.11,00,000/- (అక్షరాల పదకొండు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు రూ.1,10,000/- (అక్షరాల ఒక లక్ష పది వేల రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ రెవెన్యూ డిజన్, గొల్లపూడి గ్రామం, ఆర్.ఎస్.నెం.539/1, ఇంటి నెం.4-100తో **"కారెంపూడి రెసిడెన్సీ"** అను పేరు గల అపార్ట్‌మెంట్ నందు 121-0 చ॥గ॥లు లేదా 101-17 చ॥మీ॥ల విస్తీర్ణంలో 2వ అంతస్తులో గల ఫ్లాట్ నెం.ఎస్‌ఎఫ్-1 యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : డాబా వెంకటేశ్వర రావు ఆస్తి, **దక్షిణం** : 5-0 అ॥ల వెడల్పు దారి, **పడమర** : పోగుల శ్రీను ఆస్తి, **ఉత్తరం** : అద్దంకి నాగరాజు ఆస్తి.

"కారెంపూడి రెసిడెన్సీ" నందు 17-28 చ॥గ॥లు లేదా 14-44 చ॥మీ॥ల అవిభాజ్యపు అనిర్ధేష్యపు వాటాతో 2వ అంతస్తులో గల ఫ్లాట్ నెం.ఎస్‌ఎఫ్-1, ప్లింత్ ఏరియా 600 చ॥అ॥లు, ఉమ్మడి ఏరియా 60 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 40 చ॥అ॥లు, అన్ని సౌకర్యాలు మరియు ఈజుమెంటరీ హక్కులతో సహా. **హద్దులు : తూర్పు** : మెట్ల కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

ఋణభారములు : లేవు

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనలు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి అధికారిక వెబ్‌సైట్ : **(www.canfinhomes.com)** నందు ఇవ్వబడినవి. దయచేసి ఈ క్రింది లింక్‌ను దర్శించండి **https://www.canfinhomes.com/SearchAuction.aspx**

తేది : 16.08.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ (గొల్లపూడి) — కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

సత్యసాయి జిల్లా కేంద్రంగా హిందూపురం

ఈ విషయంపై సిఎంతో మాట్లాడతా : బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

పశువుల ఆస్పత్రి ఆవరణంలో భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న బాలకృష్ణ

అన్ని విధాలా అభివృద్ధి చెందిన ప్రాంతంగా ఉన్న హిందూపురాన్ని శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా మార్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరతానని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన తన నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కలెక్టర్ చేతన్‌తో కలిసి పట్టణంలో రెండు ప్రాంతాల్లో అన్న క్యాంటీన్‌లను ప్రారంభించారు. వీటితో పాటు పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు.

లేపాక్షి మండలం మానేంపల్లి గ్రామంలో రూ 16 లక్షలతో నిర్మాణం చేసిన కొండరిల ఆశ్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మతో కలిసి ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో నూతనంగా మూడు బస్సులను ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రజలనుద్దేశించి బాలకృష్ణ మాట్లాడారు. జిల్లాల విభజనల నేపథ్యంలో హిందూపురాన్ని జిల్లా కేంద్రంగా చేయకుండా గత ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మికత కేంద్రంగా ఉందని, ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేసి శ్రీసత్యసాయి జిల్లా పేరుతో హిందూపురాన్ని జిల్లా కేంద్రం చేయాలని ముఖ్యమంత్రిని కోరుతానని చెప్పారు. హిందూపురం నియోజకవర్గానికి త్వరలో మరిన్ని పరిశ్రమలు తీసుకువచ్చి, ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

గోడకూలి ఇద్దరు విద్యార్థుల మృతి

బి. సిద్ధార్థ

కె. సాత్విక్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గోడకూలి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన గుంటూరు జిల్లా పెదకాకాని లూథరగిరి కాలనీలో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. కాలనీలోని ఓ ఇంటి గోడ దెబ్బతినడంతో దానికి ఆధారంగా ఓ దూలాన్ని ఏర్పాటు చేశారు. కాలనీలో ఆడుకుంటుండగా ఆ దూలాన్ని విద్యార్థులు తగిలారు. దీంతో దూలం పక్కకు ఒరిగిపోవడంతో ఒక్కసారిగా గోడ కూలిపోయింది. గోడ కింద పడి ఆరో తరగతి విద్యార్థి కోలాటపు సాత్విక్ (12), ఏడో తరగతి చదువుతున్న బంగారపు సిద్ధార్థ (13) అక్కడికక్కడ మృతి చెందారు. వీరిద్దరి తండ్రులు భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పెదకాకాని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు రీజినల్ ఆఫీసు: 54-20-10/1ఏ, ప్లాట్ నెం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్‌రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, ఆం.ప్ర-520008, www.hindujahousingfinanace.com

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) & 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తి యొక్క అమ్మకపు ప్రకటన

తేదీ:16.08.2024

టు,
1) శ్రీ శివ నాగరాజు ఆరేపల్లి, (రుణగ్రహీత). 2) శ్రీమతి శిరీషా ఆరేపల్లి, (సహ-రుణగ్రహీత)
విషయం: SARFAESI చట్టం, 2002 క్రింద HHFL చే సెక్యూర్డు అసెట్ అమ్మకం.
రిఫరెన్స్: రుణ ఖాతా నెం: AP/VWD/BENZ/ A000000462 & AP/VWD/VJDA/ A000000213.
డియర్ మేడమ్స్/సర్స్

అధీకృత అధికారిగా పేర్కొనబడిన నేను,సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 2(ఏ) క్రింద రూపొందించబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మెసర్స్ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దీనికార్పొరేట్ **ఆఫీసు:**167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు **రీజినల్ ఆఫీసు:**54-20-10/1ఏ, ప్లాట్ నెం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా,మెయిన్‌రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, ఆం.ప్ర-520008 ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పేర్కొనబడతారు.సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 8(5) మరియు 9(1) క్రింద ఈ నోటును ఇవ్వబడుతున్నది. అవే క్రింది విధంగా ఉన్నాయి :

1) మీకు పంపబడిన దిగువ పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం స్థిరాస్తి ('సెక్యూర్డ్ అసెట్')కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద **29.05.2023** తేదినాటి స్వాధీనతా నోటీసును దయచేసి చూడండి మరియు సెక్యూర్డ్ అసెట్ స్పష్టమైన ప్రదేశంలో కూడా అతికించబడింది మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) నియయమాల క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ తన అధికారాను వినియోగించుకుంటూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ ద్వారా **31.05.2023**న డైలీ వార్తా పత్రికలు అనగా "ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి"లలో సదరు నోటీసులు ప్రచురించడం జరిగింది. **09-05-2024**న కోర్టు నియమించిన రిసీవర్ ద్వారా ఆస్తి యొక్క భౌతిక స్వాధీనం తీసుకోబడింది

2) తదుపరి చెల్లించుతేదీ వరకు పూర్తి బకాయిలను మీరు హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించగలరు మరియు అందుకు SARFAESI చట్టంలోని నియమాలు మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ ప్రకారం సెక్యూర్డ్ అసెట్స్ యొక్క దిగువ పేర్కొన్న భాగాన్ని హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ విక్రయించుటకు ప్రతిపాదిస్తుంది. హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ విక్రయించుటకు ఉద్దేశిస్తున్నది. గరిష్ట బిడ్/ కొనుగోలు ధర ఏదైతే నిర్ణయించిన రిజర్వు ధర **రూ.25,00,374/- (రూపాయలు ఇరవైఐదు లక్షల మూడువందల డెబ్బైనాలుగు మాత్రమే)**కు తగ్గకుండాఉన్న ఆఫర్స్ ఇచ్చిన ఆసక్తిగల కొనుగోలుదారులలో ఒకరికిసెక్యూర్డ్ అసెట్ విక్రమించబడుతుంది. సీల్డు బిడ్/ ఆఫర్లు దాఖలుచేయుటకు చివరి తేదీ: **02.09.2024** మరియు వేలం తేదీ: **03.09.2024.** వేలం ప్రకటన రెండు దినపత్రికల్లో అనగా, **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి**"లో వరుసగా **17-08-2024**న కూడా ప్రచురించబడుతోంది.

3) మేము ఇందుమూలంగా మీకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు యొక్క 15రోజుల్లోగా పూర్తి రుణ సరాసరి మొత్తం **06.08.2024** నాటికి **రూ.45,13,198/-(రూపాయలు నలభైఐదులక్షల పదమూడువేల ఒకవందతొంబైఎనిమిది మాత్రమే)**, తదుపరి వడ్డీ, పెనల్ వడ్డీ, ఖర్చులు మరియు దానిపై చార్జీలుతోసహా మీరు పొందినరుణానికి సంబంధించి రుణఒప్పందాలు మరియు ఇతర పత్రాలలో కలిగియున్న నియమ నిబంధనలప్రకారం చెల్లించాలి. ఇంతకుముందు కూడా వేలం నిర్వహించబడింది, అయితే రిజర్వ్ ధరకు సమానమైన బిడ్‌ను పొందలేకపోయింది. ఒకవేళ మీరు పూర్తి బకాయిలను చెల్లించకుంటే, మీకు ఏలాంటి ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండానే మరియు దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను ప్రైవేట్ ట్రీటీ ద్వారా విక్రయించబడుతుంది. మీరు సెక్యూర్డు అసెట్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తరువాత హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కి చెల్లించాల్సిన రుణ మొత్తంలో ఏదేని కొరత ఉంటే, అది మీ నుండి రికవరీ చేయబడుతుందుని మీరు గమనించాలి.

స్థిరాస్తి (సెక్యూర్డు అసెట్) యొక్క వివరణ:
నల్లపాడు గ్రామం, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని డోర్‌నెం.438 కలిగిన స్థలం యొక్క 49.33 చ.గ.ల విడదీయలేని స్థల భాగంతో సహా లక్ష్మి దీపిక అపార్ట్‌మెంట్‌గా పిలువబడు బిల్డింగ్‌యొక్క మొదటి అంతస్తులోని 1120చ.అ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.205 మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు: జాయింట్ పాసేజ్ పాక్షికంగా మరియు పాక్షికంగా సిహెచ్. వసుంధరాదేవి చెందిన ఆస్తి, దక్షిణం : చల్లా మల్లిఖార్జున రెడ్డికి చెందిన ఆస్తి, పడమర: చల్లా మల్లిఖార్జున రెడ్డికి చెందిన ఆస్తి, ఉత్తరం: ఎం.సదాశివ రెడ్డికి చెందిన ఆస్తి. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఉమ్మడి కారిడార్, పడమర: టోట్‌లాట్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

మీ విదేయులు
హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(అధీకృత అధికారి)

దాడి వెనుక ఎవరున్నారు ?

- జోగి రమేష్‌ను విచారించిన పోలీసులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ (గుంటూరు జిల్లా)

చంద్రబాబునాయుడు ఇంటిపై దాడి ఘటనలో మాజీ మంత్రి జోగి రమేష్‌ను పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. గుంటూరు జిల్లా మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయానికి విచారణ నిమిత్తం ఆయన శుక్రవారం హాజరయ్యారు. సుమారు గంటసేపు పోలీస్ అధికారులు ఆయనను పలు ప్రశ్నలు వేసి కేసుకు సంబంధించిన విషయాలపై సమాచారం సేకరించారు. చంద్రబాబు ఇంటిపై దాడి వెనుక ఎవరు ఉన్నారని పోలీసులు ప్రశ్నించారని తెలిసింది. ఎవరి ప్రమేయంతో దాడి చేశారని ప్రశ్నించగా తాను దాడి చేయడానికి రాలేదని, కేవలం నిరసన తెలపడానికి వచ్చానని చెప్పినట్టు విచారణ అనంతరం జోగి రమేష్ మీడియాకు తెలిపారు. ఈ ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యలు సాధిస్తోందని, అందులో భాగంగానే తనపైన, తన కొడుకుపైన అక్రమ కేసులు బనాయిస్తోందని ఆరోపించారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్ రెడ్డిపై టిడిపి నాయకులు దుర్భాషలాడుతుంటే మనస్తాంతో నిరసన తెలపాలన్న ఉద్దేశంతో అక్కడికి వెళ్లానని చెప్పారు. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో నోటిఫికేషన్ ఇచ్చిన భూములను మాత్రమే తన కుమారుడు కొనుగోలు చేశారని తెలిపారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ప్రజలు ఆశిస్తుంటే.. ఇలా కక్ష సాధింపు చర్యలు సరికాదన్నారు.

27న క్యాబినెట్ సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఈనెల 27న ఉదయం 11గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరుగనుంది. ఈ మేరకు సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. క్యాబినెట్ నేపథ్యంలో అన్ని శాఖల హెచ్‌ఓడిలు ఈనెల 23 సాయంత్రం 4గంటలలోగా ఆయా శాఖల సమాచారాన్ని తమకు అందించాలని కోరారు. ఈ సమావేశంలో పారిశ్రామికీకరణకు సంబంధించి భూముల కేటాయింపుపై ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

కర్నూలులో కెఆర్‌ఎంబి ఏర్పాటుకు లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణా నదీ యజమాన్య బోర్డు (కెఆర్‌ఎంబి)ను కర్నూలులో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎపి సమగ్రాభివృద్ధి వేదిక కన్వీనర్ టి లక్ష్మినారాయణ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శుక్రవారం ఆయన లేఖ రాశారు. గత ప్రభుత్వం కృష్ణా బేసిన్‌తో ఏమాత్రం సంబంధం లేని విశాఖపట్నంలో కెఆర్‌ఎంబి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కెఆర్‌ఎంబికి లేఖ రాసిందన్నారు. కృష్ణా నదీ తీర ప్రాంతం, విస్తారంగా ఆయకట్టుతో పాటు తెలంగాణ రాష్ట్రా నికి కూడా దగ్గరగా వున్న కర్నూలులో కెఆర్‌ఎంబి కార్యాలయాన్ని ఏర్పాటు చేసేలా లేఖ రాయాలని ఆయన కోరారు.

ఓబులాపురం మైనింగ్‌లో చోరీకి యత్నం

తొమ్మిది మంది అరెస్ట్

ప్రజాశక్తి-డి.హీరేహాల్

అనంతపురం జిల్లా డి. హీరేహాల్ మండలంలోని ఓబులాపురం గ్రామ పరిధిలో ఉన్న ఓబులాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ)లో చోరీకి యత్నిస్తున్న తొమ్మిది మంది వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. వివరాలు.. ఓఎంసీలో ఉన్న హిటాచి, జెసిబి, ఇతర మిషనరీని గతంలో సిబిఐ సీజ్ చేసిన విషయం తెలిసిందే. వీటిపై కన్నేసిన కొందరు వ్యక్తులు గ్యాస్ కట్టర్లతో మిషన్లను కట్ చేస్తుండగా గమనించిన గొర్రెల కాపరులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్ఐ పోలీసు సిబ్బందితో కలిసి హుటా హుటిన ఆ ప్రాంతానికి చేరుకుని తొమ్మిది మందిని అరెస్టు చేశారు.

వినేశ్ చచ్చిపోతుందేమోనని భయమేసింది

కోచ్ వోలర్ అకోస్

పారిస్: 2024 ఒలింపిక్స్‌లో పతకం చేజారిన రెజ్లర్ వినేశ్ ఫోగాట్ కోచ్ వోలర్ అకోస్ తొలిసారి సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నాడు. శుక్రవారం వోలర్ చేసిన పోస్ట్‌లో వినేశ్ ఆ రాత్రి కఠోర ఎక్సర్‌సైజ్‌లతో ఒకానొక దశలో చచ్చిపోతుందేమోనని భయమేసిందని పేర్కొన్నాడు. సెమీఫైనల్ తర్వాత వినేశ్ 2.7 కిలోల అధిక బరువు ఉన్నట్లు తేలిందని, చివరి గంటా ఇరవై నిమిషాల వ్యాయామం తర్వాత కూడా ఇంకా కిలోన్నర బరువు ఎక్కువగా ఉందని, దీంతో మరో యాభై నిమిషాల పాటు ఎక్సర్‌సైజ్ చేయిస్తూనే ఉన్నామని పేర్కొన్నాడు. ఆమె శరీరం నుంచి ఒక్క చెమట చుక్క కూడా బయటకు రాలేదని, ఆమె నిర్ణీత బరువుకు రావడమే లక్ష్యంగా అర్ధరాత్రి నుంచి మొదలు పెడితే తెల్లవారుజామున 5.30 నిమిషాల వరకు భిన్న ఎక్సర్‌సైజులు, రెజ్లింగ్ మూవ్స్ చేస్తూనే ఉన్నామని తెలిపాడు. గంట గంటకు కేవలం రెండు-మూడు నిమిషాల విశ్రాంతి మాత్రమే ఇచ్చామని, ఆ తర్వాత మళ్లీ కసరత్తులు మొదపెట్టామని తెలిపాడు. ఆ తర్వాత ఆమె ఒక్కసారిగా కుప్పకూలిపోయిదని, అయితే, ఆ తర్వాత మళ్లీ గంటపాటు వ్యాయామం చేసిందని అన్నాడు. నేనేదో ఉద్దేశపూర్వకంగా తన కష్టం గురించి చెప్పడానికే ఈ పోస్టు పెట్టడం లేదని, తనను చూస్తే ఆరోజు నిజంగా భయం వేసింది. ఒకానొక దశలో ఆమె చచ్చిపోతుందేమోనన్న భయం కలిగింది" అంటూ పేర్కొన్నాడు. తుదిపోరుకు ముందు వినేశ్ ఎలాంటి పొరపాటు చేయలేదు గనుక.. సెమీస్‌వరకు ఫలితాలను పరిగణనలోకి తీసుకుని సంయుక్త రజతం ఇవ్వాల్సిందిగా 'కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్'లో అప్పీలు చేశామని, అక్కడ కూడా నిరాశే లభించదని తెలిపాడు. అయినప్పటికీ వినేశ్‌కు కోట్లాదిమంది అభిమానులు మద్దతుగా నిలిచారని, 'నిజమైన చాంపియన్ నువ్వే'నంటూ ప్రశంసలు కురిపిస్తున్నారని తెలిపాడు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబై-400051
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి తూర్పు, ముంబై-400059
శాఖా కార్యాలయం: సూర్య టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/అమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం.	రుణగ్రహీత సహ రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	రేణిగుంట్ల శ్రీనివాస్ (రుణగ్రహీత), బ్రమరాంబ రేణిగుంట్ల (సహ రుణగ్రహీత)/ LHGTR00001391409	డో.నం.8-16-48/1ఎ, డో.నం.92/బి విస్తీర్ణం 54.14 చ.గ.లు. అగతవరప్పాడు గ్రామ పంచాయతీ, మంగలదాస్ నగర్ వద్ద 92/బి గుంటూరు ఆంధ్రప్రదేశ్-522001. హద్దులు : ఉత్తరం : ఎమ్.వెంకట గురవయ్య ఆస్తి, దక్షిణం : సీలం శ్రీనివాసరెడ్డికి చెందిన ప్లాట్ నం.20, 21 భాగం, తూర్పు : ఎ.నాగేశ్వరమ్మ ఆస్తి, పడమర : మున్సిపల్ రోడ్డు./స్వాధీనతా తేది : 13-అగస్టు-2024	17-05-2024 Rs. 13,52,427.34/-	గుంటూరు-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా అస్తులు అమ్మబడును.

తేది : 17 అగస్టు, 2024, ప్రదేశం : గుంటూరు — అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

పిరమాల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

Piramal Finance

సిఐఎన్ : L65910MH1984PLC032639
నమోదిత కార్యాలయం: యూనిట్ నం.601, 6వ అంతస్తు, పిరమల్ అమితి భవనం, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురు, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబై-400070-టి+91 22 3802 4000
శాఖా కార్యాలయం: డో.నం.7-1-615, 616 మరియు 617/ఎ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500016. తెలంగాణ
సంప్రదించాల్సిన వ్యక్తి : 1. దుర్గ విజయప్రసాద్ వనచర్ల-9493330003, 2. రమణారావు-9849271633, 3. విశాల్ కెటెల్- 9584966653

ఇ-వేలం విక్రయ నోటీసు- తాజా అమ్మకం

పిరమల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2022** క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద రుణగ్రహీత/ల నుండి బకాయిల రికవరీ కొరకు స్వాధీనం చేసుకోవడం జరిగినది. **'ఎక్కడ ఉందో అక్కడే", "ఆధారం ఏమిటి" మరియు "ఏది ఉందో అదే"** ప్రాతిపదికన స్థిరాస్తి కొనుగోలు ఏదైతే భౌతిక స్వాధీనంచేసుకొన్న దిగువసంతకందారు ద్వారా ఆఫర్లు ఆహ్వానించబడుచున్నవి. వివరాలు దిగువ విధంగా ఉన్నవి:

లోన్ కోడ్/శాఖ/రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ఆస్తి చిరునామా- ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు డిపాజిట్ మొత్తం (ఇఎమ్‌డి) 10 శాతం ఆర్‌పి)	బకాయి మొత్తం (12.08.2024)
లోన్ కోడ్ నం.: 02400004339 మరియు 02400003962 విజయవాడ (శాఖ), సతీష్ కుమార్ చిమిరాల (రుణగ్రహీత), పావని చిమిరాల (సహ రుణగ్రహీత 1)	తేది : 31.05.2021, రూ.3,84,673/- (మూడు లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల డెబై మూడు రూపాయలు మాత్రమే) తేది : 12.05.2021, రూ.15,96,005/- (పదిహేను లక్షల తొంభై ఆరు వేల ఐదు రూపాయలు మాత్రమే)	ఆంధ్రప్రదేశ్- 520010, కృష్ణ (పాత), ఎనమలకుదురు, పెనమలూరు మండలం, ఎనమలకుదురు డొంకరోడ్డు, ఆర్‌ఎస్.నం.89/2, సైనరసింహ నిలయం, 2వ అంతస్తు బి బ్లాక్, ఫ్లాట్ ఎస్‌ఎఫ్ 4 వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ సరిహద్దులు : ఉత్తరం : ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ ఎస్‌ఎఫ్-3 మధ్య ఉమ్మడి గోడ, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్ మరియు మెట్లకేస్.	రూ. 20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)	రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు మాత్రమే)	రూ.6,33,265/- (ఆరు లక్షల ముప్పై మూడు వేల రెండు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) మరియు రూ.24,19,008/- (ఇరవై నాలుగు లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది రూపాయలు మాత్రమే)

ఇ-వేలం తేది: 03.09.2024, ఉ॥11.00గం.ల నుండి మ॥2.00గం.ల వరకు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 02.09.2024, సా॥ 4.00గం.లకు ముందు.

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి అందించిన లింక్ **www.piramalfinance.com/e-Auction.html** లేదా మా ఇ మెయిల్ **piramal.auction@piramal.com** ను చూడవచ్చును.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారుకు సర్ఫేసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకపు ప్రకటన

పై పేర్కొన్న రుణగ్రహీత/హామీదారును ఇందుమూలంగా పేర్కొనుట ఏమనగా, వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతో పూర్తిగా సెక్షన్ 13(2)లో పేర్కొన్నట్లుగా మొత్తాలను చెల్లించవలెను, విఫలం చెందిన ఏదైతే ఆస్తిని వేలం/అమ్మకం జరుపబడుతుంది మరియు మిగతా బకాయిలను రుణగ్రహీత/హామీదారు నుండి వడ్డీ & ఖర్చులతో రికవర్‌చేయబడుతుంది.

తేది: 17 అగస్టు, 2024, ప్రదేశం: ఎ.పి. — సం/- (అధీకృత అధికారి), పిరమల్ క్యాపిటల్ మరియు హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032
అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 6వ అంతస్తు (లెవెల్ 2), భవనం నం.క్యూ2, అవురం ఐటీ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘంసోలి, నవి ముంబై-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఏదైతే, దిగువసంతకందారు అయిన మెసెర్స్.శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తో విలీనం అయింది, తదుపరి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరుతో తేది : 30.11.2022 దీని ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సదరు రూల్స్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించమని రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలను నోటీసు ఇవ్వడమేమనగా దిగువసంతకందారు అతని అధికారాలను నిర్ణయించి అధ్యాయనం చేస్తూ రూల్ 8 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని **16 అగస్టు, 2024**వ తేదీన స్వాధీనపరుచుకున్నాడు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం
1.సైదులు రెడ్డి యరమల (మరణించారు) తండ్రి. లక్ష్మారెడ్డి, వయసు. 51 సం., నివాసం : హౌ.నం.5-4/బి, జి.కొత్తూరు, గనుపాడు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా (పాత కృష్ణాజిల్లా), ఆంధ్రప్రదేశ్, పిన్ : 521235. సెల్ : 9989480366 **2. యరమల రాధమ్మ,** భర్త. సైదులు రెడ్డి, వయసు. 47 సం., నివాసం : హౌ.నం.5-4/బి, జి.కొత్తూరు, గనుపాడు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా (పాత కృష్ణాజిల్లా), ఆంధ్రప్రదేశ్, పిన్ : 521235. సెల్ : 7489573540 (రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులు మరియు లోన్ ఒప్పందం హామీదారులు కూడా) **3. గిరిశెట్టి అంజిబాబు,** తండ్రి. శ్రీనివాసరావు, వయసు. 27 సం. నివాసం : హౌ.నం.6-73, జి.కొత్తూరు, గనుపాడు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా (పాత కృష్ణాజిల్లా), ఆంధ్రప్రదేశ్, పిన్ : 521235. సెల్ : 9989480366 అతను మరణించాడు, ఇప్పటివరకు అతని జీవించి ఉన్న చట్టబద్ధమైన వారసులు అంటే భార్య, కుమార్తె మరియు కొడుకు నోటీసులకు పార్టీలుగా చేర్చబడ్డారు. **4. యరమల శైలజ,** తండ్రి. సైదులు రెడ్డి, వయసు. 27 సం., నివాసం : హౌ.నం.5-4/బి, జి.కొత్తూరు, గనుపాడు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా (పాత కృష్ణాజిల్లా), ఆంధ్రప్రదేశ్, పిన్ : 521235. సెల్ : 7489573540 (రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులు) 5. యరమల సమరసింహారెడ్డి, తండ్రి. సైదులు రెడ్డి, వయసు 23 సం., నివాసం : హౌ.నం.5-4/బి, జి.కొత్తూరు, గనుపాడు, తిరువూరు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా (పాత కృష్ణాజిల్లా), ఆంధ్రప్రదేశ్, పిన్ : 521235. సెల్ : 7489573540 (రుణగ్రహీత యొక్క చట్టపరమైన వారసులు)	రూ. 25,72,186/- (ఇరవై ఐదు లక్షల డెభై రెండు వేల ఒక వందా ఎనభై ఆరు రూపాయలు మాత్రమే)

STPLITF2102270001 – స్థిరాస్తి వివరణ : ఆస్తి హోల్డర్ పేరు : సైదులు రెడ్డి యరమల, డాక్యుమెంట్ నం.: 1259/2021 కృష్ణా జిల్లా, తిరువూరు మండలం, గానుగపాడు రెవెన్యూ గ్రామం, జి.కొత్తూరు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్‌సిసి భవనం బేరింగ్ నం.5-4/ఎ, మూల్యాంకనం నం.42 తో విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం.269, విస్తీర్ణం ఎసి. 0.4 1/2 సెంట్లు. ఎస్‌వై.నం.672/20 ఎ.లు. 0.0750 చ.లిం.లు. ఎస్‌వై.నం.672/19 మొత్తం విస్తీర్ణం 05 1/4 సెంట్లు. లేదా 254.1 చ.గ.లు. లేదా 212.42 చ.మీ.లు. హద్దులు : తూర్పు : డొంక, పడమర : యరమల శివారెడ్డి ఇల్లు, ఉత్తరం : రుణగ్రహీత ప్రదేశం (యరమల సైదులు రెడ్డి) దక్షిణం : ఆర్ అండ్ బి రోడ్డు.

పైన పేర్కొన్న స్థిరాస్తి ఎస్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోబడిందని సాధారణ ప్రజలకు ఇక్కడ పెద్ద ఎత్తున నోటీసు ఇవ్వడమైనది మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా ఎస్‌ఎఫ్‌ఎల్ యొక్క వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ నోటీసులో సూచించబడిన పైన పేర్కొన్న ఏదైనా సెక్యూర్డ్ అసెట్స్‌తో అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా ఈ నోటీసు బదిలీని స్వీకరించకూడదు.

ప్రదేశం : తిరువూరు, తేది : 16-08-2024 — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI

స్ట్రెస్‌డ్ అసెట్ రికవరీ బ్రాంచ్, డి.నెం.54-20-1బి/3ఎఫ్/యు6, 3వ అంతస్తు, కెఎఫ్‌సి మేడపైన, సూర్యప్రకాశ్ స్క్వేర్, గురునానక్ నగర్, ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ-520008, ఫోన్ నెం.0866-2546922, ఇ-మెయిల్ : sbi.64267@sbi.co.in

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ 9(1) & 8(6) నిబంధనల ప్రకారము జారీచేయబడినది)

తేది.07-08-2024

దిగువ వారికి,
ఋణగ్రహీత : మెస్సర్స్ శివ కేశవ కాటన్ ట్రేడర్స్, మేనేజింగ్ పార్టనర్ : **శ్రీ బొల్లా నాగేశ్వర రావు,** కేరాఫ్ హసీనా కాటన్ ట్రేడర్స్, జగదాంబ ఎస్టేట్, మహాలక్ష్మీపురం, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, ఆం.ప్ర.-522003
శ్రీ బొల్లా సురేష్ బాబు, తండ్రి : బి.రామయ్య, డోర్ నెం.20-18-217, 9వ లేన్, డి.యస్. నగర్, గుంటూరు-522003.
శ్రీ బొల్లా నాగమల్లేశ్వరి, భర్త : బొల్లా సురేష్‌బాబు, డోర్ నెం.20-18-217, 9వ లేన్, డి.యస్. నగర్, గుంటూరు-522003.
శ్రీ బొల్లా నాగేశ్వర రావు, తండ్రి : బి.రామయ్య, డోర్ నెం.20-18-217, 9వ లేన్, డి.యస్.నగర్, గుంటూరు-522003, ఆం.ప్ర.
శ్రీ బొల్లా నాగేశ్వర రావు, తండ్రి : బి.రామయ్య, ఫ్లాటు నెం.3ఎ, 2వ అంతస్థు, వెస్ట్ ఎండ్ బ్లాకు, స్కైలైన్ అపార్ట్‌మెంట్, గుంటూరు-522003, ఆం.ప్ర.

సర్ / మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్ లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** యొక్క అధీకృత అధికారి **తేది.14.06.2017** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.14.06.2017 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.4,60,84,964/- (అక్షరాల నాలుగు కోట్ల అరవై లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)** + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతరు ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్ లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.15.12.2017**న **స్వాధీనం** చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.16.12.2017 న (సాక్షి (తెలుగు దినపత్రిక) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు దినపత్రిక)) వార్తా పత్రికలలో** రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.14.06.2017** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు ఇ-వేలం / బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

షెడ్యూలు ఆస్థి వివరములు

1) శ్రీ బొల్లా నాగేశ్వర రావు, తండ్రి : బి.రామయ్య గారి ఆస్థి.
రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.1051/2011, తేది.24-03-2011 ప్రకారం, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు యస్‌ఆర్‌ఓ వద్ద రిజిష్టర్డు కాబడిన, గుంటూరు జిల్లా, కొండేపాడు గ్రామ పంచాయితీ, డి.నెం.86/ఇ వద్ద ఎ.0.59 సెంట్లు విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి యావదాస్థి శ్రీ బొల్లా నాగేశ్వర రావు తండ్రి : బి.రామయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** దొరడ్ల సాంబశివ రావు గారికి చెందిన భూమి, **దక్షిణం :** కొక్కెర భాగయ్య గారికి చెందిన భూమి, **పడమర :** కొండేపాడు వెళ్ళు రోడ్డు, **ఉత్తరం :** దండేమూడి కోటేశ్వర రావు గారికి చెందిన భూమి. గుంటూరు ఆర్‌డిఓ వారి లెటర్ నెం.ఆర్‌సి4734/2013-ఇ, తేది.02-01-2014 ప్రకారం సదరు భూమి వ్యవసాయేతర భూమి గా మార్చబడినది.

2) ఐటమ్ ఎ. శ్రీ బొల్లా నాగేశ్వర రావు, తండ్రి : బి.రామయ్య గారి ఆస్థి.
రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.9822/2010, తేది.05-10-2010 ప్రకారం, గుంటూరు యస్‌ఆర్‌ఓ వద్ద రిజిష్టరు కాబడిన గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ ఏరియా, రామచంద్రపుర అగ్రహారం, పట్టా నెం.1053, పైమైషి నెం.7, డి.నెం.70/1, ప్లాటు నెం.14 వద్ద 321.4/9 చ.గ.లు (లేదా) 252.10 చ.మీ.లు విస్తీర్ణం కమర్షియల్ ఓపెన్ భూమి యావదాస్థి శ్రీ బొల్లా నాగేశ్వర రావు తండ్రి : బి.రామయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** నిమ్మగడ్డ రంగారావు గారికి చెందిన ప్లాటు నెం.15, **దక్షిణం :** ప్లాటు నెం.25, **పడమర :** బొల్లా నాగేశ్వర రావు గారి ప్లాటు నెం.13, **ఉత్తరం :** మున్సిపల్ రోడ్డు.

ఐటమ్ బి. : శ్రీ బొల్లా నాగేశ్వర రావు, తండ్రి : బి.రామయ్య గారి ఆస్థి.
రిజిష్టర్డు గిఫ్ట్ దస్తావేజు డాక్యుమెంట్ నెం.3400/2008, తేది.19-05-2008 ప్రకారం, గుంటూరు యస్‌ఆర్‌ఓ వద్ద రిజిష్టరు కాబడిన గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, రామచంద్రపుర అగ్రహారం, సమీప డోర్ నెం.25-18-144, పట్టా నెం.1053, డి.నెం.70/1 వద్ద 321.4/9 చ.గ.లు (లేదా) 252.10 చ.మీ.లు విస్తీర్ణం లో గల ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ భవనము యావదాస్థి శ్రీ బొల్లా నాగేశ్వర రావు తండ్రి : బి.రామయ్య గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** నిమ్మగడ్డ సీతారామయ్య గారికి చెందిన ప్లాటు నెం.14, **దక్షిణం :** దేశిరాజు వెంకట రామయ్య గారికి చెందిన ప్లాటు నెం.24, **పడమర :** గుమ్మా సుబ్బయ్య గారికి చెందిన ప్లాటు నెం.12, **ఉత్తరం :** 30 అడుగులు వెడల్పు రోడ్డు.

పైన తెలిపిన ఐటమ్ ఎ మరియు ఐటమ్ బి లు 427.68 చ.గ.లు మాత్రమే సిటీ ప్లానర్, మున్సిపల్ కార్పోరేషన్ గుంటూరు లెటర్ నెం.TSA No 139057/2021-22/G3, FLR No 850/2021/TS I మరియు TSA No 139060/2021-22/G3, FLR No 851/2021/TS I తేది.18-08-2021 ప్రకారం భౌతికంగా లభించును.

తేది : 16.08.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నేడు నెల్లూరుకు ఉప రాష్ట్రపతి

- నగరానికి చేరుకున్న గవర్నర్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ శనివారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. వెంకటాచలంలోని స్వర్ణభారతి ట్రస్ట్ 23వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. శనివారం ఉదయం 8:35 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో రేణిగుంటకు వస్తారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి 10:30కు నెల్లూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా వెంకటాచలంలోని అక్షర విద్యాలయం, స్వర్ణభారత్ ట్రస్ట్ లో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంటకు తిరుగు ప్రయాణమవుతారు. ఉప రాష్ట్రపతి కార్యక్రమంలో పాల్గొనడానికి విజయవాడ నుంచి రైలులో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శుక్రవారం నెల్లూరు చేరుకున్నారు. ఆయనకు కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్, మున్సిపల్ కమిషనర్ కృష్ణతేజ, తదితర అధికారులు స్వాగతం పలికారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, తెలంగాణ ఎంపి లక్ష్మణ్ ఉన్నారు. వారికి వేదపండితులు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని, సిఎం చంద్రబాబుకు శ్రీవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్లు అయ్యన్నపాత్రుడు చెప్పారు. వికసిత్ భారత్ సాకారం కావాలని శ్రీవారిని ప్రార్థించినట్లు లక్ష్మణ్ చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడాలని సిఎం చంద్రబాబుకు లేఖ రాసినట్లు ఆయన తెలిపారు.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020

Case No: OA/340/2024

Summons under sub section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedttre) Rules, 1993

Between:
Mis. Axis Bank Limited, Rep. by its Special Power of Attorney Holder, Vijayawada. ... Applicant

And:
M/s. Sarigama Foods, represented by its Managing Partner, Smt. Dasari Vijaya Lakshmi and others. ...Defendants

To

Def.Nos	Defendant Name
1	M/s. Sarigama Foods, represented by its Managing Partner, Smt. Dasari Vijaya Lakshmi, Door No. 5-502/1, Beside Tenali Fly Over, N.S.R complex, Mangalagiri, Guntur - 522503.

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WHY RELIEFS PRAYED FOR SHOULD NOT BR GRANTED

(i) whereas, the petitioner/Applicant filed the above O.A for impleading you as Defendants in the above **O.A. 340/2024.** Therefore, you hereby directed to appearance before the Hon'ble Tribunal in person or through advocate or duly authorized agent on **29/08/2024 at 10.30 AM** to answer the claim.
(ii) You are directed to collect the copy of the petition on your appearance before the Tribunal.
(iii) If you need to file any documents, you may file the same with a list along with the written statement.
(iv) You should file **your** registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
(v) Take notice that, in default of **your** appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date: **13.08.2024.**

Sd/- Signature of the Assistant Registrar
DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM

IDBI BANK
CIN:65190MH2004GOI148838

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డో.నం.27-37-20, శాంభవ్ ఎన్‌క్లేవ్,
రాజగోపాలాచారి వీధి, విజయవాడ-520 002.

SARFAESI యాక్ట్ విక్రయ నోటీసు
స్థిర సెక్యూర్డ్ అసెట్స్ కొరకు

రసీదు గడువుతో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా

చిరునామాదారులు నం.1 : శ్రీమతి. మల్లిపెద్ది లలిత, భర్త. మల్లిపెద్ది సాంబశివరావు ("రుణగ్రహీత" లేదా "తనఖాదారు") డో.నం.8-75, ఫ్లాట్ నం.ఎఫ్1-103, జయ దుర్గ టవర్స్, కామయ్యతోపు సెంటర్, పెనమలూరు మండలం, విజయవాడ-520010. కృష్ణ (జిల్లా), ఆంధ్రప్రదేశ్.

చిరునామాదారు నం.2 : శ్రీ.మల్లిపెద్ది సాంబశివరావు, తండ్రి. శ్రీ.ఎమ్.వెంకటేశ్వరరావు ("రుణగ్రహీత") డో.నం. 8-75, ఫ్లాట్ నం.ఎఫ్1-103, జయ దుర్గ టవర్స్, కామయ్యతోపు సెంటర్, పెనమలూరు మండలం, విజయవాడ-520010. కృష్ణ (జిల్లా), ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్/మేడం,

సర్ఫేసీ యాక్ట్ 2002 క్రింద ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, ప్రొద్దుటూరు గ్రామం వద్ద ఉన్న శ్రీమతి. మల్లిపెద్ది లలిత (ప్రొప్రైటర్ మరియు తనఖాదారు) స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం నోటీసు.

దిగువసంతకందారు అయిన ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ ("ఐడిబిఐ బ్యాంక్") యొక్క అధీకృత అధికారి, సెక్షన్ 13 (12) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (చట్టం), మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (ది రూల్స్) యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద అతనికి అందించిన అధికారాలను అధ్యాయనం చేస్తూ తేది : 24.02.2023న డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడానికి ఉన్న రూ. 21,06,722/- (ఇరవై ఒక్క లక్షల ఆరు వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) 15.02.2023 నాటికి రుణాలకు సంబంధించి బకాయిల కొరకు తదుపరి వాటితో పాటు పేర్కొన్న నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు 24.03.2023 నుండి అమలులోకి వచ్చే వడ్డీ.

పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించడంలో విఫలమైతే, రూల్స్ యొక్క రూల్స్ 8(1)తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద దిగువసంతకందారు అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ 15.06.2023న కృష్ణాజిల్లా, కంకిపాడు ఎస్ఆర్‌ఓ, ప్రొద్దుటూరు గ్రామం వద్ద ఉన్న రుణగ్రహీత స్థిర సెక్యూర్డ్ అసెట్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది. స్థిర సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు అనుబంధంలో పేర్కొనబడ్డాయి. రూల్స్ యొక్క రూల్ 8(2) మరియు రూల్ 8(1) క్రింద దిగువసంతకందారు సమ్మతితో స్వాదీనం నోటీసును జారీ చేయబడ్డాయి. స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా రుణగ్రహీత యొక్క స్థిర సెక్యూర్డ్ అసెట్స్ దిగువసంతకందారు వాటిని విక్రయించాలని ప్రతిపాదిస్తారు. దీని ప్రకారం, పైన పేర్కొన్న నిబంధనల యొక్క రూల్ 8 (6) క్రింద మీకు నోటీసు ఇవ్వడమైనది స్థిర సెక్యూర్డ్ అసెట్స్ ఏదైనా స్వీకరించడం ద్వారా ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తర్వాత రూల్ 8(5) లో పేర్కొన్న క్రింది పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం ద్వారా విక్రయించబడుతుంది.

(ఎ) సెక్యూర్డ్ అసెట్స్‌లో వ్యవహరించే పార్టీల నుండి కొటేషన్లు పొందడం ద్వారా లేదా అలాంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడం ద్వారా; లేదా (బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా; లేదా (సి) ఇ-వేలం విధానంతో సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా; లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

అయితే, మీరు మొత్తం బకాయిలు 10.07.2024 నాటికి రూ. 24,52,054/- (ఇరవై నాలుగు లక్షల యాభై రెండు వేల యాభై నాలుగు రూపాయాలు మాత్రమే) తదుపరి వడ్డీతో కలిపి 11.07.2024 నుండి అమలులోకి వచ్చే వడ్డీ మరియు పైన పేర్కొన్న కాలపరిమితిలోపు ప్రశ్నలో పేర్కొన్న స్థిర సెక్యూర్డ్ అసెట్స్‌ని స్వాధీనం చేసుకునే వరకు. మీరు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించడంలో విఫలమైతే, సంబంధిత తేదీల నుండి అమలులోకి వచ్చే వడ్డీతో పాటు, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు, దిగువసంతకందారునికి స్థిర సెక్యూర్డ్ అస్సెట్ విక్రయాన్ని కొనసాగించడానికి స్వేచ్ఛ ఉంటుంది. ఐడిబిఐ బ్యాంక్ యొక్క ఉత్తమ ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన విధంగా పైన పేర్కొన్న పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం.

నిబంధనలలోని రూల్ 8(6) ప్రకారం ఈ నోటీసు మీకు జారీ చేయబడిందని దయచేసి గమనించండి.

దయచేసి రసీదును గమనించండి. మీ విధేయులు,
ప్రదేశం : విజయవాడ, తేది : 17.08.2024 అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు :- "చోళ క్రెస్ట్", సి54 & 55, సూపర్ బి-4, తిరువికా ఇండ్రస్టీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ చిరునామా : 1వ & 3వ అంతస్తు, శాంతిప్లాజా, డోర్ నెం. 59-14-2ఎ, గాయత్రీనగర్, బెంజ్ సర్కిల్, విజయవాడ -520008.

(రూల్ 8(1) క్రింద) స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారులు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా కాలమ్ (డి)లో పేర్కొనబడిన మొత్తాలను దిగువ వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కాలమ్ (సి)లో పేర్కొన్న తేదీలపై కాలమ్ (బి) లో పేర్కొన్న పేర్లుగల రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయబడినది. రుణగ్రహీతలు మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 3తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ కాలమ్ (ఇ)లో పేర్కొన్న తేదీలలో సంబంధిత దిగువ కాలమ్‌లలో వివరించిన కంపెనీతో తాకట్టుపెట్టిన ఆస్తులను **స్వాధీనంలోకి** తీసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, కింద పేర్కొన్న ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి వడ్డీ మరియు ఇతర చార్జీలతోసహా కాలమ్ (డి)లో పేర్కొన్న మొత్తాలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని 13(8) క్రింద, అమ్మకపు నోటీసుకు ముందు అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా పూర్తి బాకీపడిన మొత్తాలను చెల్లించుట ద్వారా సెక్యూర్డు అస్సెట్‌ను రుణగ్రహీతలు విమోచనం చేసుకోవచ్చును.

క్ర.సం [A]	రుణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా & రుణఖాతా సంఖ్య [B]	[illegible] [C]	బాకీపడిన మొత్తం [D]	[illegible] [E]
1	రుణ ఖాతా సంఖ్య . X0HEVIJ00002252365 :- **భవానీ యడవల్లి (దరఖాస్తుదారు),** డోర్ నెం. 31-23-16/1, భవానీ నిలియం, ఏలూరు రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520004., **పూజిత్ యడవల్లి (సహ-దరఖాస్తుదారు),** ఇంటి నెం. 403, శ్రీకార్ అపార్ట్‌మెంట్స్, సికింద్రాబాద్, హైదరాబాద్ సిటి, తెలంగాణ-500007., **సుస్మిత ఫ్యాన్సీ కార్నర్ (సహ-దరఖాస్తుదారు),** డోర్ నెం. 31-23-31/1, ఎటిఎం పక్కన, ఆంజనేయ ఆలయం సమీపంలో, ఆంధ్రప్రదేశ్-520004.	18-03-2024	18-03-2024 నాటికి రూ. 27,34,370/- మరియు దానిపై వడ్డీ.	14-08-2024
	స్థిరాస్తి యొక్క వివరణ :- ఇంటి నెం. ఎన్‌టిఎస్ నెం.20 కలిగియున్న ఆస్తి మొత్తం, అస్సెస్‌మెంట్ నెం. 24676(0)200988(ఎన్), భూమి విస్తీర్ణం: 53.03 చ.గజాలు, బిల్టప్ ఏరియాతోపాటు, డోర్ నెం. 31-23-16/1 వద్ద ఉన్నది, మాధవరం, ఏలూరు రోడ్, విజయవాడ-520004, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3566/1968, తేది : 02-09-1968 కలిగి ఉన్నది, గుణదల సబ్ రిజిస్ట్రీ వద్ద రిజిస్టరైనది, విజయవాడ (ఆర్‌ఓ) మరియు **భూమి సరిహద్దులు:-** ఉత్తరం : వెండర్ యొక్క ఆస్తి, దక్షిణం: ఏలూరు ట్రంక్ రోడ్, తూర్పు : వెండర్ యొక్క ఆస్తి, పడమర : ఆర్.అంజయ్య.			

తేది: 18-07-2024 సం/-
ప్రదేశం: విజయవాడ అధీకృత అధికారి,
హైదరాబాద్. మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

అవినీతిపై అప్రమత్తంగా ఉండాలి

- స్థానిక సంస్థలకు కేరళ సిఎం పిలుపు

కొచ్చి : అవినీతి, అవినీతి అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక సంస్థలకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పిలుపునిచ్చారు. ఎర్నాకులం జిల్లా స్థాయి అదాలత్‌లో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి స్థానిక సంస్థల అదాలత్‌ను పినరయి విజయన్ శుక్రవారం ఇక్కడ ప్రారంభించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు కొనియాడదగిన పురోగతి సాధిస్తున్నప్పటికీ "అనైతిక అంశాల" పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. బ్యూరోక్రాటిక్ స్థాయిలో ఇటువంటి అంశాలను తొలగించడం రాష్ట్ర ప్రగతికి హామీ ఇస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. కేరళలోని స్థానిక సంస్థలు దేశంలోని ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ముఖ్యంగా వ్యర్థాల నిర్వహణ, పేదరిక నిర్మూలనలో స్థానిక సంస్థల గణనీయమైన పురోగతిని విజయన్ ప్రముఖంగా ప్రస్తావించారు. స్థానిక సంస్థల కృషి కారణంగా దాదాపు 40,000 కుటుంబాలు తీవ్ర పేదరికం నుండి బయటకు వచ్చాయని చెప్పారు. "అవినీతి తక్కువగా ఉన్న రాష్ట్రం కేరళ. అయితే కొన్ని స్థానిక సంస్థల్లోని కొంత అధికారులు ప్రజలతో జోక్యమవుతున్న తీరు ఆ ఖ్యాతిని నిలబెట్టడానికి, బలోపేతం చేయడానికి సహాయపడుతుందో లేదో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజలకు సేవ చేయడమే తమ కర్తవ్యమని, ప్రజల బతుకులను మరింత కష్టాలకు గురి చేయడం కాదని అధికారులు గుర్తించాలి' అని ముఖ్యమంత్రి తెలిపారు.

అలాగే, 'ప్రజల జీవనాన్ని సులభతరం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 900 సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడం అందులో భాగమే. డిజిటల్ ప్లాట్‌ఫామ్ కె-స్మార్ట్‌తో వేగవంతమైన సేవలు మెరుగు పరచడంలో సహాయపడింది. అయితే కొన్ని సేవల్లో జాప్యం వల్ల కొంత మంది అధికారులు లబ్ధి పొందుతున్నారు. కె-స్మార్ట్‌ను అణగదొక్కాలని ప్రయత్నం ఫలించదు. వారు తమ పద్ధతులను మార్చుకోవడం ఉత్తమం' అని విజయన్ తెలిపారు. వివిధ సేవల కోసం ప్రజలు అందచేసిన దరఖాస్తుల్లోని సమస్యలను తెలుసుకుని, సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

వయనాడ్‌లో బాధితులకు పునరావాసం కల్పించి, వారిని మళ్లీ సాధారణ జీవితానికి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నిపుణుల కమిటీ ప్రాథమిక అంచనా ప్రకారం విపత్తు జరిగిన ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం సాధ్యం కాదని, కాబట్టి వారి పునరావాసం కోసం కొత్త స్థలాన్ని అన్వేషించాల్సి ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తగిన సహాయాన్ని అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి ఎం.బి. రాజేష్ అధ్యక్షత వహించారు. పరిశ్రమల శాఖ మంత్రి పి.రాజీవ, కొచ్చి మేయర్ ఎం. అనిల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కర్ణాటకలో విరిగిపడిన కొండ చరియలు

- మంగళూరు-బెంగళూరు సెక్టార్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం

శివమొగ్గ : కర్ణాటకలోని హస్సన్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనతో మంగళూరు-బెంగళూరు సెక్టార్‌లో రైల్ సేవలకు మరోసారి అంతరాయం ఏర్పడింది. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు బల్లుపేట, సాక్లేష్‌పూర్ స్టేషన్ల మధ్య ఈ కొండచరియలు విరిగపడ్డాయి. దీంతో యశ్వంత్‌పూర్-కర్వార్ ఎక్స్‌ప్రెస్‌ను బల్లుపేట స్టేషన్‌లో అధికారులు నిలిపివేశారు. దీంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడ్డారు. బెంగళూరు-మురుడేశ్వర్, మురుడేశ్వర్-బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌లను శుక్రవారం రద్దు చేశారు. కర్వార్-యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌ను శనివారం రద్దు చేశారు. మంగళూరు సెంట్రల్-విజయపురతో సహా ఐదు ట్రైన్లను దారి మళ్లించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సౌత్ వెస్ట్రన్ రైల్వే అధికారులు, సిబ్బంది కొండచరియలను తొలగించి, మరమ్మత్తు పనులను కొనసాగిస్తున్నారు.

ఊపిరిపోయని ఒడిఒపి

- నానాటికీ దిగజారుతున్న గార్మెంట్స్ పరిశ్రమ
- మూతపడ్డ శిక్షణ కేంద్రం
- ఉపాధికి దూరమవుతున్న కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రొడక్టు (ఒడిఒపి) కింద గార్మెంట్ పరిశ్రమ కోసమని రాయదుర్గం టెక్స్‌టైల్స్‌ను ఎంపిక చేశారు. దీని కింద రాయదుర్గంలో తయారయ్యే గార్మెంట్ పరిశ్రమకు ఊతమిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఆచరణలో అవి కేవలం నోటిమాటలుగానే మిగిలిపోయాయి. గార్మెంట్స్ పరిశ్రమకు ఊపిరిపోస్తుంది అనుకున్న ఒడిఒపి కూడా ఒట్టిదే అని ఆచరణలో తేలింది. ప్రభుత్వాల సాయం లేకపోవడంతో ఈ పరిశ్రమ రోజురోజుకు కూనారిల్లుతూనే ఉంది. యూనిట్స్ అనేక మూతపడుతుండటంతో దీనిపై ఆధారపడి కార్మికులు ఇతర పనుల్లోకి వెళ్లే పరిస్థితులు నెలకొంటున్నాయి. మారుతున్న వ్యాపార ధోరణికి అనుగుణమైన మార్పులు చోటు చేసుకోకపోవడం, అందుకు తగ్గట్టు ప్రభుత్వ ప్రోత్సహం కరువవడంతో గార్మెంట్ పరిశ్రమ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది.

రాయదుర్గం ప్రాంతంలో పెద్ద యూనిట్స్‌గా ఉన్నవి సుమారు 200 వరకు ఉన్నాయి. ఇవి కాకుండా టెక్స్‌టైల్స్ పార్కులో ఎనిమిది యూనిట్స్ ఉన్నాయి. ఇవి కాకుండా గార్మెంట్ దుస్తుల తయారీలో కట్టింగ్, స్టిచ్చింగ్, డైయింగ్, ఐరన్, ప్యాకింగ్ ఇలా వివిధ విభాగాలుంటాయి. ఇవన్నీ కలిపి ఒకేచోట ఉన్న పెద్ద పరిశ్రమలూ ఉన్నాయి. అలా కాకుండా ఏ విభాగానికి ఆ విభాగం విడివిడిగానున్న యూనిట్స్ ఉన్నాయి. ప్రధానంగా స్టిచ్చింగ్‌లో రాయదుర్గం పట్టణంలోనే సుమారు 600 యూనిట్స్ వరకు ఉన్నాయి. ఇందులో సుమారు 18 వేల మంది వరకు పనిచేస్తున్నారు. ఇప్పుడు ఈ స్టిచ్చింగ్ యూనిట్స్ వరకే చూస్తే సుమారు 50 శాతం వరకు అంటే 300కుపైగా యూనిట్స్ మూతపడ్డాయి. ఉన్న యూనిట్స్‌లోనూ గతం అంత పనిలేదని యజమానులు చెబుతున్నారు. మొత్తం ఒకేచోటనున్న పెద్ద పరిశ్రమలు టెక్స్‌టైల్ పార్కులో ఎనిమిది ఉండగా అందులో ఐదు మూతపడ్డాయి. కేవలం మూడు మాత్రమే నడుస్తున్నాయి. టెక్స్‌లైట్స్ పార్కులో 54 యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా సౌకర్యాలున్నాయి. అయినా పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి.

ఒడిఒపి కింద ఉన్నా ప్రయోజనం శూన్యం

రాయదుర్గం గార్మెంట్ పరిశ్రమను ఒడిఒపి కింద ఎంపిక చేశారు. దీన్ని ప్రోత్సహిస్తామని కూడా ప్రభుత్వం ప్రకటించింది. దీనికి తగ్గట్టుగా తగిన ప్రోత్సహం ప్రభుత్వాల వైపు నుంచి ఉండటం లేదు. కనీసం ఎంఎస్ఎంఇలకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్‌లు కూడా ఇవ్వడం లేదు. విద్యుత్ ఇన్సెంటీవ్‌లు బకాయిలే ఉన్నాయి. ఇక కనీసం ఈ వృత్తిలోకి కొత్తగా వచ్చే వారికి ఇస్తామని ప్రకటించిన శిక్షణ కూడా ఉండటం లేదు. ఈ రకంగా శిక్షణిస్తామని ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఒక సంస్థతో చేనేత జౌళి శాఖ ఒప్పందం కూడా చేసుకుంది. ఆచరణలోకి అదీ రాలేదు. శిక్షణ కోసం ఏర్పాటు చేసిన భవనాలున్నా ప్రయోజనం లేకుండా ఉంది.

ఈ రంగం నుంచి తప్పుకున్నా..

20 సంవత్సరాలుగా గార్మెంట్‌లో స్టిచ్చింగ్ కార్మికునిగా పనిచేస్తున్నాను. స్వయంగా నేను కుట్టడమే కాకుండా నాతోపాటు మరో 30 మంది చేత స్టిచ్చింగ్ చేయించేవాడిని. గడిచిన రెండేళ్లుగా అనుకున్నంతగా ఆర్డర్లు రావడం లేదు. సాధారణంగా వినాయకచవితి సమయంలో వారానికి మూడు వేల వరకు ఫ్యాంట్లు కుట్టడానికి ఆర్డరు వచ్చేవి. ఇప్పుడు కనీసం వెయ్యి కూడా రావడం లేదు. ఇక నేను ఏమి తినాలి... నాతోపాటున్న వారికి ఏమివ్వాలి. అందుకే గిట్టుబాటు కాక మూతేసుకున్నాను. వేరే పని కోసం వెతుక్కుంటూ ఉన్నాను.

సురేష్, స్టిచ్చింగ్ కార్మికుడు.

పరిశోధనల వైపు దృష్టిసారించాలి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-నెల్లిమర్ల (విజయనగరం జిల్లా)



యువత పరిశోధనల వైపు దృష్టిసారించాలని చిన్నతరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లాలోని సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఐఒటి ద్వారా అభివృద్ధి చేసిన అడ్వాన్స్‌డ్ కుట్టు యంత్రాల కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం తక్కువ ఎత్తులో ఎగిరే జైరో ప్లేన్, ఎలక్ట్రిక్ బ్యాటరీతో నడిచే ఇ-ఆటోలు, సేంద్రీయ ఎరువులతో తయారు చేసిన ఆహార పదార్థాలు, 3డి యంత్రం, ఆగ్యుమెంటెడ్ రియాల్టీ వర్చువల్ రియాల్టీ తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ యువత నైపుణ్యాలు నేర్చుకోవడానికి అవసరమైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో కలిసి పనిచేద్దామని చెప్పారు. అమరావతిలో ప్రభుత్వం నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయనుందన్నారు. దానికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు.. విశ్వవిద్యాలయం లక్ష్యాల గురించి మంత్రికి వివరించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మహంతి విశ్వవిద్యాలయం ప్రగతికి సంబంధించి పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. గ్రామ్ తరంగ్ సిఇఒ బాబు శంకర్, వెంకట్.. డ్రోన్ల ద్వారా రైతులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారో వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డీన్ ప్రొఫెసర్ పిఎస్‌వి రమణారావు, డీన్ డాక్టర్ సన్నీ డయోల్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ ప్రొఫెసర్ మురళీ, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, ఎన్‌సిసి అధికారి డాక్టర్ సతీష్, యాజమాన్య ప్రతినిధి ఎస్.రవీంద్ర పాల్గొన్నారు.

పెండింగ్‌లో శాప్ కోచ్‌ల వేతనాలు

- చెల్లించాలని ఎమ్‌డికి డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) పరిధిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కోచ్‌లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డివైఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు జి రామన్న, వై రాము కోరారు. శాప్ ఎమ్‌డి గిరిషా పిఎస్‌ను విజయవాడలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. శాప్‌లో 2017 నుంచి పనిచేస్తున్న 97 మందికి ఆరు నెలల నుంచి వేతనాలు చెల్లించలేదన్నారు. దీంతో వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే వీరికి వేతనాలు చెల్లించాలని కోరారు. అవుట్‌సోర్సింగ్ కోచ్‌లకు కనీసం టైం స్కేల్ పద్ధతిలో వేతనాలివ్వాలని తెలిపారు. వీరికి తక్కువ వేతనం రూ.19,500 చెల్లిస్తూ జిల్లా నుంచి జిల్లాకు బదిలీలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రం క్రీడల్లో వెనుకబడి ఉందన్నారు. కోచ్‌ల పట్ల నిర్లక్ష్యం వహిస్తే మరింత దిగజారే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శాప్ పరిధిలో రెగ్యులర్ విధానంలో కేవలం 15 మంది కోచ్‌లే ఉన్నారని తెలిపారు. కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 35 మందిని, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

రష్యాలో ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన సీలేరు యువకుడు

ప్రజాశక్తి-సీలేరు

రష్యాలోని ఎత్తైన శిఖరం ఎల్‌బ్రోస్ పర్వతాన్ని జీకే వీధి మండలం సీలేరుకు చెందిన మలసాల శ్రీను కుమారుడు సాయితేజ అనే యువకుడు అధిరోహించాడు. యూరప్ దేశాల్లో అత్యధిక ఎత్తైన పర్వతంగా పేరుగాంచిన రష్యాలోని ఎల్‌బ్రోస్ పర్వత్వం ఎత్తు 18,500 కాగా, దానిని సాయితేజ అధిరోహించి, అక్కడ భారతీయ జాతీయ పతాకాన్ని చేతబట్టి దేశ గౌరవాన్ని చాటాడు. బూట్స్ అండ్ క్రోమ్ వన్ ఆర్గనైజింగ్ తరపున ఇండియా నుంచి 20 మంది రష్యా దేశంలో ఎల్‌బ్రోస్ పర్వతాన్ని అధిరోహించడానికి వెళ్లారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుంచి వెళ్లిన ఈ బృందంలో సీలేరు చెందిన సాయి తేజ కూడా ఉన్నారు. సాయితేజ డిగ్రీ చదివి ఎన్‌సిసిలో ఏ గ్రేడ్‌లో నిలిచారు. ఎల్బ్రోస్ పర్వతం 18,500 అడుగులు ఎక్కడానికి ఆరు రోజులు సమయం పట్టిందని, ఈ పర్వతాన్ని అధిరోహించడం ఎంతో అనుభూతిని కలిగించిందని సాయితేజ తెలిపారు. తాను చిన్నతనం నుంచి అనుకున్న పర్వతారోహణ కల నెరవేరిందని సాయి తేజ సంతృప్తి వ్యక్తం చేశారు.

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బ్యాంకింగ్ విభాగం)
31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020, ఎ.పి.
ఫోన్: 0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

R.P. No.186 of 2020 in OA No.950 of 2017

కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, హిందూ కాలేజీ కాంపౌండ్, గుంటూరు జిల్లా (ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ ద్వారా)
వర్సెస్
మెస్సర్స్ బాలాజీ కాటన్ ట్రేడర్స్ & ఇతరులు

విషయం: ఇ-వేలం అమ్మకం వాయిదా ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా 26.06.2024 తేదీతో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం https://www.bankeauctions.com వెబ్‌సైట్‌లో 17.08.2024వ తేదీన జరుపవలసిన షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం బిడ్లు రానందున, సర్టిఫికేట్ హోల్డర్ బ్యాంక్ యొక్క అభ్యర్ధన మేరకు తేది **06.09.2024** నకు వాయిదా వేయడమైనది. ధరావత్తు మరియు బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది **04.09.2024** మరియు బిడ్స్ హార్డ్‌కాపీలను సమర్పించుటకు ఆఖరు తేది **05.09.2024.** తేది 26.06.2024 తో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ఇతర నియమనిబంధనలలో ఏ మార్పు లేదు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది. 16.08.2024 న జారీచేయడమైనది)

(బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు) రికవరీ ఆఫీసర్

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పోరేట్ ఆఫీసు: "చోలా క్రెస్ట్" సి54 మరియు 55, సూపర్ బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
శాఖ చిరునామా : 4వ అంతస్తు, కెఆర్ఎమ్ కాంప్లెక్స్, డో.నం.7-11-43, గోపాల్‌రెడ్డి వీధి, గంగానమ్మపేట, తెనాలి-522201.
శాఖ చిరునామా : ఇంటి నం.6-9-23, వార్డు 3, 9వ లైన్, 2వ అంతస్తు, అరండల్‌పేట, గుంటూరు-522002.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002, సెక్షన్ 13 (2) కింద డిమాండ్ నోటీసు

కింద సంతకం చేసిన చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేసూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసులు జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలని పిలవడం జరిగింది. లేని పక్షంలో కంపెనీ తన హక్కులను చట్టంలోని ఉప-సెక్షన్ (4) యొక్క సెక్షన్ 13 యాక్ట్ కింద వడ్డీ మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడానికి కింద పేర్కొన్న భద్రతను అమలు చేయడం ద్వారా మీపై చర్య తీసుకుంటుంది. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసులలోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

క్ర సం.	రుణ ఖాతా నెం. మరియు రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం
1.	రుణ ఖాతా నెం. **HE01TNL0000032301 రవీంద్ర మొగసాటి (దరఖాస్తుదారు),** 1-66, పల్లెకోన, రైల్వే స్టేషన్ వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256. **సదానందేశ్వరి మొగసాటి (సహ దరఖాస్తుదారు),** 1-66, పల్లెకోన, రైల్వే స్టేషన్ వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522256. **శ్రీ కనకదుర్గా స్కూల్ నీడ్స్ (సహ దరఖాస్తుదారు),** 10-32-1/6, ఇందిరా నగర్ కాలనీ, చెంచుపేట, వాటర్ ట్యాంక్ వద్ద, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522202.	రూ. 25,00,000/-	03-08-2024 మరియు రూ. 24,66,270/- 03-08-2024 నాటికి దానిపై తదుపరి వడ్డీతో కలిపి.
	ఆస్తి షెడ్యూల్ : గుంటూరు జిల్లా, భట్టిప్రోలు ఉపజిల్లా, పల్లెకోన గ్రామ పంచాయతీ, పల్లెకోను గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్సిల్ ఎస్వై.డో.నం.284/7, డో.నం.1-38 విస్తీర్ణం : 435-6 చ.గ.లు. ఆర్.సి.సి. భవనం హద్దులు : **సరిహద్దులు : ఉత్తరం :** 1 చ.గ.ల. వెడల్పు ఉమ్మడి గల్లీ 72 అ.లు., **తూర్పు :** 4 అ.లు. వెడల్పు డొంక 55 అ.లు., **దక్షిణం :** 9 లిం.లు. వెడల్పు ఉమ్మడి గల్లీ 71-10 అ.లు., **పడమర :** యార్లగడ్డ శేషయ్య సైట్ 54 అ.లు.		

తేది: 17-08-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

JM FINANCIAL HOME LOANS

జెఎమ్ ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు : 3వ అంతస్తు, సుశిష్ ఐటి పార్క్, ప్లాట్ నెం.68-ఇ, ఆఫ్ దత్తా పడా రోడ్డు, బోరివలి (ఈస్ట్) ముంబై-400066.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('రూల్')లోని రూల్3 తో చదవగల సెక్యూరిటి ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్, చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద

ఏదైతే దిగువసంతకందారు జెఎమ్ ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (JMFHLL) యొక్క అధీకృత అధికారి రూల్స్ యొక్క రూల్ 3తో చదువుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)(అందరిని సింగులర్లీగా లేదా కలిసి "ఆబ్లిగర్స్"గా సూచిస్తారు)/చట్టపరమైన వారసు(లు)/చట్టపరమైన ప్రతినిధులను కోరతూ దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు తేదీ నుండి 60రోజులలోపు సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని కోరడమైనది. పేర్కొన్న నోటీసుల కాపీలురిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా అందించబడతాయి మరియు దిగువసంతకందారు వద్ద అందుబాటులో ఉంటాయి మరియు పేర్కొన్న ఆబ్లిగర్(లు)/చట్టపరమైన వారసుడు(లు)/ చట్టపరమైన ప్రతినిధు(లు), వారు కావాలనుకుంటే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినం దిగువసంతకందారు వద్ద సంబంధిత కాపీని సేకరించవచ్చు. పైన పేర్కొన్న వాటికి సంబంధించి, JMFHLLకు చెల్లించాల్సిన మొత్తాన్ని సంబంధిత నోటీసుల తేది నుండి 60 రోజులలోపు చెల్లించాలని మరలా పేర్కొన్న ఆబ్లిగర్(లు)/చట్టపరమైన వారసు(లు)/చట్టపరమైన ప్రతినిధు(ల)కు నోటీసు ఇవ్వడమైనది. క్రింద పేర్కొన్న వారి పేర్లకు ఇక్కడ సూచించిన మొత్తం, దిగువ కాలమ్‌లో పేర్కొన్న తేదీల నుండి చెల్లింపు మరియు / లేదా రియలైజ్ అయ్యే తేదీ వరకు మరింత వడ్డీతో పాటు, పేర్కొన్న ఆబ్లిగర్(లు) ద్వారా అమలు చేయబడిన రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు/వ్రైటింగ్ ఏవైనా ఉంటే చదవండి. రుణం యొక్క బకాయి తిరిగి చెల్లించడానికి సెక్యూరిటీగా, పేర్కొన్న ఆబ్లిగర్(లు) ద్వారా క్రింది సంబంధిత సెక్యూర్డ్ అసెట్స్ JMFHLLకి తనఖా పెట్టబడ్డాయి.

క్ర సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/ హామీదారు(ల) చిరునామా/ రుణ ఖాతా నెంబరు	ఆస్తి వివరణ	13(2) నోటీసు తేది ఎన్‌పిఏ తేది తేది నాటికి బకాయి మొత్తం
1	1) శ్రీమతి ఉప్పుటాల నాగ లక్ష్మి 2) శ్రీ ఉప్పుటాల నాగేశ్వర రావు రుణ ఖాతా నెంబరు: HRAJ21000015030, LRAJ21000015032 and LRAJ22000028996	**ఐటం నెం.1:** జాగీరు మాచవరం, విజయవాడ టౌన్, విజయవాడ మున్సిపల్ ఏరియా, గుణదలసబ్ రిజిస్ట్రీ, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా(పాత), ఎన్.టి.ఆర్. జిల్లా (కొత్తది)లోని సర్వే డ్రై బ్లాక్ నెం:14, రెవెన్యూ వార్డ్ నం. 16, బ్లాక్ నెం. 23, మున్సిపల్ వార్డ్ నెం.23, డోర్ నెం.32-26-56, అసెస్‌మెంట్ నెం.1073098468లోని ఎన్‌టిఎస్ నెం.04లోని 728.0చ.గ.లకుగాను 36.4 చ.గ.లకు విడదీయలేని మరియు పేర్కొనబడని విస్తీర్ణపు ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులుగా: తూర్పు: కె.సాంబశివ రావు ఆస్తి, దక్షిణం:సిహెచ్.వెంకటేశ్వరరావు ఆస్తి, పశ్చిమం:హుస్సేన్ వీధి అలియాస్ మున్సిపల్ రోడ్డు, ఉత్తరం:ఏలూరు రోడ్డు **ఐటమ్ నెం.2:** పై ఐటమ్ నెం.1 నుండి, అపార్ట్‌మెంట్ పేరు శ్రీ సాయి బాలాజీ టవర్స్, 2వ అంతస్తు, ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2లోని 500.0చ.అ.ల ప్లింత్ ఏరియా, 100.0చ.అ.ల ఉమ్మడి ఏరియా, 100.0 చ.అ.ల పార్కింగ్ ఏరియాతో పాటు సౌలభ్యంతో పాటుగా సరిహద్దులుగా: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-3, ఉత్తరం:లిఫ్ట్ మరియు కామన్ కారిడార్.	1. 08-08-2024 2. 04-08-2024 3. 18-08-2024 నాటికి బకాయిలు రూ.29,23,362/- (రూపాయిలు ఇరవైతొమ్మిది లక్షల ఇరవైమూడువేల మూడుదందల అరవై రెండు మాత్రమే)

తదుపరి వడ్డీతో పాటు, పైన పేర్కొన్న సంబంధిత డిమాండ్ నోటీసులలో ప్రత్యేకంగా పేర్కొన్న విధంగా చెల్లింపు మరియు/లేదా రియలైజేషన్ తేదీ వరకు అదనపు వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి. సదరు అబ్లిగర్స్ JMFHLLకు మొత్తాన్ని చెల్లించలేకపోతే, JMFHLL ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద పైన పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తులు వ్యతిరేకంగా చర్యలు తీసుకొనబడుతాయి మరియు వర్తింపబడు నియమాలు, సంబంధిత ఆబ్లిగర్(లు)/ చట్టపరమైన వారసుడు(లు)/చట్టపరమైన ప్రతినిధు(లు) ఖర్చులు మరియు పర్యావసనాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

సదరు ఆబ్లిగర్(లు)/చట్టపరమైన వారసుడు(లు)/చట్టపరమైన ప్రతినిధు(లు) పేర్కొన్న చట్టం క్రింద సదరు సెక్యూర్డ్ అసెట్స్/స్థిరాస్తులను, అమ్మడంగాని, లీజుకు గాని లేదా JMFHLLకు ముందస్తు అనుమతిలేకుండాడ బదిలి చేయుట నుండి నిషేధించబడ్డారు. ఎవరైన వ్యక్తి చెప్పిన తయారు చేయబడిన చట్టం లేదా నియామాలు క్రింద నేరానికి పాల్పడిన లేదా ఉల్లంఘించిన వారికి చట్టబద్ధంగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడుతుంది.

తేది: 17-08-2024, సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ జెఎమ్ ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్

GRIHUM HOUSING FINANCE Apna Ghar. Apni Pehchan.

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో పూనావాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
నమోదిత కార్యాలయం: 602, 6వ అంతస్తు, జీరో ఒన్ ఐటి పార్క్, ఎస్ఆర్. నం.79/1, ఘోర్పడి, ముంధ్వా రోడ్, పూణే-411036

సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడిన పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 17 నవంబర్, 2023 నుండి గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది మరియు వాస్తవంలో జి ఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీతో విలీనం చేయబడింది) నుండి మీ స్థిరాస్తులను తనఖా పెట్టడం ద్వారా ఆస్తి సౌకర్యాలపై గృహ రుణాలు/లోనులు పొంది ఉన్నారు, సెక్యూర్డ్ క్రెడిటర్"గా సూచించిన తర్వాత ఇక్కడ. మీరు తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయ్యారు కాబట్టి, మీ లోన్/లు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌లుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు చివరిగా తెలిసిన చిరునామాలకు పంపబడినవి అయితే అవి అందించబడని విధంగా తిరిగి వచ్చాయి. అందువల్ల ఇందులోని కంటెంట్లు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) తో పాటుగా మరియు మీ పై ప్రత్యామ్నాయ సర్వీస్ ద్వారా ఇక్కడ ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారుల వివరాలు, సెక్యూరిటీలు, అసాధారణ బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపబడిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేయబడిన మొత్తం క్రింద ఇవ్వబడినవి :

క్ర. సం	రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారుల పేరు మరియు లోను మొత్తం	సెక్యూర్డ్ అసెట్ వివరాలు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం రూ.లో
1.	తిరుమల్లశెట్టి రాజేష్ కుమార్, తాళ్ల నాగ శిరీష లోను మొత్తం : 23,00,000/- లోను నం.: HF0053H19100236	కార్యనిర్వాహక సేల్ డీడ్‌లో పేర్కొన్న వివరాలు : కృష్ణాజిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, ముత్యాలంపాడు ఏరియా, దేవి నగర్ వద్ద ఉన్న బేరింగ్ డో.నం.42-2/221, కొత్త మూల్యాంకనం నం.150967, పాత మూల్యాంకనం నం.30173హెచ్/94సి, మున్సిపల్ వార్డు నం.21/4ఎ, ఆర్.ఎస్.నం.32/2లో ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఆర్‌సిసి భవనం విస్తీర్ణం 49.0 చ.గ.లు. ఉన్న హద్దులు : **తూర్పు :** 33 అ.లు. వెడల్పు ఉమ్మడి రోడ్డు 15.4 అ.లు., **దక్షిణం :** జాస్తి భారతి ఆస్తి 28.6 అ.లు., **పడమర :** బోను కృష్ణమూర్తి ఆస్తి 15.4 అ.లు., **ఉత్తరం :** బి.కృష్ణమూర్తి మార్గం 28.6 అ.లు.	07/08/2024	రూ.24,55,486/- (ఇరవై నాలుగు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించే వరకు @ 15.5 శాతం పి.ఎ. తో కలిపి తదుపరి వడ్డీ.
2.	నాగళ్ల సీతారావమ్మ, నాగళ్ల శ్రీకాంత్ లోన్ మొత్తం : రూ.870000/- లోన్ నం.: HM0053H18100301	కార్యనిర్వాహక సేల్ డీడ్ లో పేర్కొన్న వివరాలు : కృష్ణాజిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రీ, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయతీ ఏరియా, నందిగామ గ్రామం యొక్క డో.నం.29-43/1 వద్ద, ఆర్.ఎస్.నం.523 లో ఉన్న రెసిడెన్షియల్ సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం ఎ.లు. 0.01 1/2 సెంట్లు. లేదా 72.06 చ.గ.లు. తో కలిపి సెమీ ఫినిష్డ్ ఆర్‌సిసి భవనం అందులో అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న హద్దులు : **తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** జెమిని కంఠారావు ఆస్తి, పడమర : షేక్ గౌస్ ఆస్తి, **ఉత్తరం :** నాగళ్ల వెంకట్రావమ్మ (సి షెడ్యూల్ లో) మరియు ఇతరుల ఆస్తి.	07/08/2024	రూ.10,68,603/- (పది లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల మూడు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించే వరకు @ 15.5 శాతం పి.ఎ. తో కలిపి తదుపరి వడ్డీ.

మీరు రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు/హామీదారులు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని తదుపరి వడ్డీతో పాటు ఈ నోటీసు వచ్చిన 60 రోజులలోపు చెల్లించవలసిందిగా కోరబడ్డారు. విఫలమైతే, పైన పేర్కొన్న సెక్యూరిటీల అమలుకు యాక్ట్ క్రింద దిగువసంతకందారు చర్య తీసుకోవడానికి నిర్బంధించబడ్డారు. దయచేసి పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, పైన పేర్కొన్న సెక్యూరిటీలను మా సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర మార్గాల ద్వారా బదిలీ చేయకుండా మీరు ఈలోగా నిగ్రహించాలని గమనించగలరు.

ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి
తేది: 17-08-2024 గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ , (గతంలో పూనవాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)

అదానీకి మోడీ సర్కారు అండ

- బంగ్లాదేశ్‌తో కాంట్రాక్ట్ విద్యుత్‌ను భారత్‌లో విక్రయించేందుకు అనుమతి
- ఎగుమతులపై మార్గదర్శకాలను సవరించిన మోడీ సర్కారు



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసినాతో గౌతమ్ అదానీ (ఫైల్)

న్యూఢిల్లీ : బడా వ్యాపారవేత్త అదానీకి మోడీ సర్కారు మరొకసారి అండగా నిలుస్తున్నది. ఇందుకు బంగ్లాదేశ్‌లోని రాజకీయ అస్థిర పరిస్థితులను సైతం అదానీకి అనుకూలంగా మార్చుతున్నది. బంగ్లాదేశ్‌తో ఒప్పందం చేసుకున్న విద్యుత్‌ను భారత్‌లో విక్రయించటానికి అదానీ పవర్‌కు మోడీ సర్కారు అనుమతించింది. ఈ మేరకు కేంద్రం విద్యుత్ ఎగుమతులపై మార్గదర్శకాలను సవరించింది. ఈ విషయాన్ని ఒక వార్త సంస్థ నివేదించింది. అయితే, బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం కారణంగా ఏర్పడే అంతరాయాల నుంచి అదానీ పవర్‌ను రక్షించటంలో ఈ చర్య సహాయపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. 2018లో మోడీ ప్రభుత్వం పొరుగు దేశానికి ప్రత్యేకంగా విద్యుత్ సరఫరా చేసే జనరేటర్లపై మార్గదర్శకాలను రూపొందించింది. జార్ఖండ్‌లోని గొడ్డా జిల్లాలో అదానీ పవర్ 1,600-మెగావాట్ల పవర్ ప్లాంట్ ప్రస్తుతం అది ఉత్పత్తి చేసే మొత్తం విద్యుత్‌ను మరొక దేశానికి సరఫరా చేయడానికి ఒప్పంద బాధ్యతను కలిగి ఉన్నది. ఈ సందర్భంలో అది బంగ్లాదేశ్‌కు చేయాల్సి ఉన్నది. అయితే, ఈనెల 12న కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆమోదించిన మెమో.. మార్గదర్శకాలను సవరించింది. పూర్తి లేదా పాక్షిక సామర్థ్య స్థిరమైన షెడ్యూల్ లేని సందర్భంలో భారత్‌లో విద్యుత్ అమ్మకాలను సులభతరం చేయటానికి ప్రభుత్వం అటువంటి ఉత్పాదక స్టేషన్‌ను భారతీయ గ్రిడ్‌కు అనుసంధానించటానికి అనుమతించవచ్చని రాయిటర్స్ వివరించింది.

చెల్లింపులు ఆలస్యమైతే భారతీయ గ్రిడ్‌కు విద్యుత్‌ను విక్రయించటానికి కూడా సవరణ అనుమతిస్తుంది. భారత్‌లో మొత్తం విద్యుత్ లభ్యతను పెంచటానికి ఈ చర్య సహాయపడుతుందని అదానీ గ్రూప్ తెలిపింది. మొత్తానికీ, బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ విద్యుత్ ఎగుమతులు చాలా కాలంగా వివాదానికి కేంద్రంగా ఉన్నాయి. నిపుణులు దీనిని అధిక ధరలకు ఢాకా కొనుగోలు చేయవలసి ఉంటుందని వాదించారు. బంగ్లాదేశ్‌లోని ప్రతిపక్ష పార్టీలు ఈ ఏర్పాటును విమర్శించాయి. ఇది అత్యంత అసమాన ఒప్పందమని అభివర్ణించాయి.

2017లో ఢాకాలో షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంతకం చేసిన ఒప్పందం ప్రకారం అదానీ గ్రూప్ సంస్థ బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను విక్రయిస్తుంది. ప్రధాని మోడీ బంగ్లాదేశ్‌లో పర్యటించిన కొద్దిసేపటికే 2015 ఆగస్టులో అదానీ గ్రూప్, ఢాకా మధ్య అవగాహన ఒప్పందం కుదరటం గమనార్హం. అదానీ గ్రూప్, బంగ్లాదేశ్ ప్రభుత్వం మధ్య జరిగిన డీల్‌లో మోడీ ప్రమేయం నేరుగా ఉన్నదా అని భారత్‌లోని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి కూడా. అయితే ఈ ఒప్పందాన్ని సవరించాలని కోరుతూ బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డు గతేడాది కంపెనీకి లేఖ రాసింది. కోరిన సవరణలపై అధికారిక ప్రకటన లేనప్పటికీ, అధిక ధరలు వివాదాస్పదంగా ఉన్నాయని ఒక అధికారి వ్యాఖ్యానించారు.

సెబీ చీఫ్ నిబంధనల ఉల్లంఘన

- కన్సల్టెన్సీతో ఏడేళ్లుగా ఆదాయం
- డాక్యుమెంట్లతో వెల్లడించిన రాయిటర్స్
- హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌కు మరింత బలం
- మరిన్ని చిక్కుల్లో మాదాబీ బుచ్ కుటుంబం

మాదాబీ

న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధాబీ పురీ బుచ్ నిబంధనలను ఉల్లంఘించారు. 2017లో సెబీ హోల్‌టైం సభ్యురాలిగా చేరినప్పటి నుంచి కూడా రెగ్యులేటరీ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఓ కన్సల్టెన్సీ సంస్థ నుంచి ఆదాయాలను ఆర్జిస్తున్నట్లు వెల్లడయ్యింది. సెబీలో డైరెక్టర్లు, ఛైర్మన్‌గా ఎంపికయ్యేవారు వారు సొంతగా ఎలాంటి కన్సల్టెన్సీలు కలిగి ఉండరాదు. దీనికి భిన్నంగా 2022లో సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితులైన తర్వాత కూడా మాధాబీ పురీ బుచ్ రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించి ఆదాయాలను పొందుతున్నారని పబ్లిక్ డాక్యుమెంట్స్ ఆధారంగా రాయిటర్స్ శుక్రవారం ఓ రిపోర్ట్‌ను వెల్లడించింది.

విదేశాల్లోని అదానీ అనుబంధ సంస్థల్లో సెబీ ఛైర్‌పర్సన్ మాధాబీ పురీ బుచ్, ఆమె భర్త ధావల్ బుచ్ పెట్టుబడులు పెట్టారని హిండెన్‌బర్గ్ ఇటీవల ఓ రిపోర్ట్‌లో తెలిపింది. బెర్ముడా, మారిషస్ వంటి ఆఫ్ షోర్ కంపెనీల్లో, అందునా గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ ఆధ్వర్యంలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సంస్థల్లో బుచ్ కుటుంబం పెట్టుబడులను కలిగి ఉందని తెలిపింది. అదానీ గ్రూపు సంస్థల్లో పెట్టుబడుల తీరును సమీక్షించాల్సిన సెబీ ఛైర్మన్‌కు వాటిల్లో వ్యక్తిగత పెట్టుబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయని.. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుందని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. సెబీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతూనే మాధాబి కన్సల్టింగ్ సంస్థలను నడుపుతున్నారని.. ఈ నిజాలను నిగ్గు తేల్చాలని హిండెన్‌బర్గ్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ తరుణంలో రాయిటర్స్ తాజా రిపోర్ట్ హిండెన్‌బర్గ్ ఆరోపణలకు మరింత బలాన్ని చేకూర్చింది.

సింగపూర్ కేంద్రంగా పని చేస్తున్న అగోరా పార్ట్‌నర్స్, భారత్ కేంద్రంగా పని చేస్తున్న అగోరా అడ్వైజరీ సంస్థలను మాధాబీ పురీ బుచ్ దంపతులు నిర్వహిస్తున్నారని హిండెన్ బర్గ్ ఆరోపించింది. రాయిటర్స్ ప్రకారం.. "గడిచిన ఏడేళ్ల కాలంలో అగోరా అడ్వైజరీ సంస్థలో 99 శాతం వాటాలు బుచ్ దంపతులవే. దీని ద్వారా రూ.3.71 కోట్ల ఆదాయం సంపాదించారని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీల వద్ద నమోదైన సమాచారం బయటపడింది. సెబీ పూర్తికాల సభ్యులుగా నియమితులైన తర్వాత ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ గానీ, వేతనం గానీ, ఇతర వృత్తి నైపుణ్య కార్యక్రమాల ద్వారా ప్రొఫెషనల్ ఫీజులు పొందడం 2008 సెబీ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. సెబీ ఛైర్మన్ ఇతర ఆదాయాలు ఆర్జించడంపై నిషేధం ఉంది."

సింగపూర్ కంపెనీ రికార్డులను పరిశీలిస్తే మాదాబీ బుచ్ మార్చి 2022లో అగోరా పార్ట్‌నర్స్‌లోని తన షేర్లన్నింటినీ తన భర్తకు బదిలీ చేసినట్లు హిండెన్‌బర్గ్ పేర్కొంది. అయితే 2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కంపెనీ రికార్డుల ప్రకారం.. మాదాబీ ఇప్పటికీ భారతీయ కన్సల్టింగ్ సంస్థలో వాటాలను కలిగి ఉన్నారు. ఈ ఆదాయాలకు అదానీ గ్రూప్‌తో ఎధైనా సంబంధం ఉందో.. లేదో తేలాల్సి ఉంది.

తీవ్రమైన ఉల్లంఘన : సుభాష్ చంద్ర

బుచ్ పదవీకాలంలో సెబీ బోర్డు సభ్యుడుగా ఉన్న కేంద్ర ప్రభుత్వ మాజీ కీలక అధికారి సుభాష్ చంద్ర గార్గ్ సెబీ చీఫ్ మాదాబీ చర్యలను తీవ్రంగా విమర్శించారు. మాదాబీ వ్యాపార కార్యకలాపాలు చాలా తీవ్రమైన ఉల్లంఘనగా అభివర్ణించారు. సెబీ బోర్డులో చేరిన తర్వాత ఆమె బయటి సంస్థను కొనసాగించడానికి ఎటువంటి సమర్థన లేదు. విషయం బయటికి వచ్చిన తర్వాత ఆమెను కొనసాగించడాన్ని అనుమతించకూడదని అన్నారు. ఆమె తన వ్యాపార ప్రయోజనాలను బోర్డుకు తెలుపలేదన్నారు. కాగా.. రాయిటర్స్ రిపోర్ట్‌పై సెబీ, బుచ్ కుటుంబం కానీ స్పందించలేదు.

పిఏసి ఛైర్మన్‌గా కెసి వేణుగోపాల్

న్యూఢిల్లీ : పార్లమెంటులో ప్రజాపద్దుల సంఘాన్ని (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ - పిఏసి) ఏర్పాటు చేస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణు గోపాల్ ఛైర్మన్‌గా ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఈ కమిటీ ఆడిట్ నిర్వహిస్తుంది. లోక్‌సభ, రాజ్యసభ నుంచి 29 మంది సభ్యులు ఇందులో ఉంటారు. నలుగురు తెలుగు ఎంపీలకు సైతం కమిటీలో చోటు దక్కింది. లోక్‌సభ నుంచి బిజెపి ఎంపి సిఎం రమేష్, టిడిపి సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జనసేన ఎంపీ బాలశౌరి, రాజ్యసభ నుంచి బిజెపికి చెందిన డాక్టర్ లక్ష్మణ్‌కు చోటు దక్కింది. 2025 ఏప్రిల్ 30 వరకు ఈ కమిటీకి గడువు ఉంటుంది. పిఏసిని 1921లో రూపొందించారు. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ రెండో అతిపెద్ద పార్టీగా అవతరించడంతో పిఏసికి నాయకత్వం వహించే అర్హత పొందింది. కాంగ్రెస్ జాతీయాధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి 2019 జులై నుంచి పిఏసి ఛైర్మన్‌గా ఉన్నారు. తాజాగా అదే పార్టీకి చెందిన సీనియర్ నేత కెసి వేణుగోపాల్‌ని ఛైర్మన్‌గా నియమిస్తూ లోక్‌సభ స్పీకర్ ఆమోదం తెలిపారు.

బిజెపి నేత కిరీట్ సోమయ్యపై కేసు మూసివేతకు కోర్టు నో

ముంబయి : భారతీయ నావికాదళ నౌక విక్రాంత్‌ను పునరుద్ధరించేందుకు ప్రజల నుంచి సేకరించిన రూ. 57 కోట్ల నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై బిజెపి నాయకుడు కిరీట్ సోమయ్య, ఆయన కుమారుడు నీల్‌పై కేసును ముగించేందుకు ముంబయి కోర్టు నిరాకరించింది. ముంబయి పోలీసు ఎకనామిక్ అఫెన్స్ వింగ్ దాఖలు చేసిన ముగింపు నివేదికను ఈనెల 8న ఎస్ప్లనేడ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎస్పీ షిండే తిరస్కరించారు. నిధుల సేకరణ కోసం వివిధ ప్రదేశాల్లో డ్రైవ్‌లు చేపట్టగా.. విచారణాధికారి చర్చ్‌గేట్ రైల్వే స్టేషన్ వెలుపల ఉన్నవాటిని మాత్రమే పరిశీలించారని కోర్టు గమనించిన తర్వాత తిరస్కరణ జరగటం గమనార్హం. సేకరించిన నిధులతో ఏమి జరిగిందో కూడా అధికారి నిర్ధారించలేదని కోర్టు తెలిపింది. కేసును మరింత దర్యాప్తు చేయాలని ఆదేశించినట్టు ఒక ఆంగ్ల వార్త పత్రిక నివేదించింది.

శ్రీలంక నుంచి స్వస్థలాలకు 13 మంది తమిళ జాలర్లు

చెన్నయ్ : సముద్రంలో తమ ప్రాదేశిక జలాల్లో చేపలు పడుతున్నారన్న ఆభియోగాలతో శ్రీలంక నావికా దళం ఇటీవల అరెస్టు చేసిన తమిళనాడుకు చెందిన 13 మంది మత్స్యకారులు శుక్రవారం తమ స్వస్థలాలకు చేరుకున్నారు. ఈ విషయాన్ని శ్రీలంకలోని భారత దౌత్య కార్యాలయం తెలిపింది. 17 రోజుల తర్వాత వారిని భారత్‌కు రప్పించగలిగామని పేర్కొంది. ఇదివరకు కొలంబో నావికా దళం అరెస్టు చేసినవారిలో 21 మంది భారత మత్స్యకారులను ఈ నెలారంభంలో చెన్నయ్‌కి తిరిగి రప్పించిన సంగతి తెలిసిందే.

నేడు ఐఎంఎ దేశవ్యాప్త సమ్మె

- అత్యవసర సేవలు మినహా అన్ని వైద్య సేవలూ బంద్

ఢిల్లీలో ఆందోళన చేస్తున్న వైద్య విద్యార్థులు

న్యూఢిల్లీ/కొల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లోని కొల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారంపై ఆగ్రహం శుక్రవారం మరింత తీవ్రంగా మారింది. శనివారం 24 గంటల పాటు దేశవ్యాప్తంగా సమ్మెకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంట వరకూ అన్ని రకాల వైద్య సేవలను నిలిపివేస్తామని ప్రకటించింది. అత్యవసర సేవలకు మినహాయింపు ఇచ్చింది. వైద్య సిబ్బందికి చెందిన దేశంలోనే అతి పెద్ద సంఘమైన ఐఎంఎ పిలుపుతో శనివారం జరిగే సమ్మెను గత 10 ఏళ్లలో అతి పెద్ద సమ్మెగా భావిస్తున్నారు. శనివారం ఆసుపత్రుల్లో అనేక విభాగాలు మూత పడనున్నాయి. ఈ నెల 9న 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యకు గురైన సంఘన తరువాత నుంచి దేశవ్యాప్తంగా వివిధ వైద్య సంఘాలు ఆందోళనలు, ప్రదర్శనలు, నిరసనలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే శనివారం సమ్మెకు ఐఎంఎ పిలుపునిచ్చింది. అయితే అత్యవసర వైద్య అవసరాలు తలెత్తితో వాటిని నిర్వహించడానికి క్యాజువాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపింది.

మమత సర్కార్‌పై హైకోర్టు ఆగ్రహం

ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ఆవరణలో జరిగిన విధ్వంస ఘటనపై కోల్‌కతా హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమేనని స్పష్టం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో వైద్యులు ఎలా విధులు నిర్వర్తించగలరని ప్రశ్నించింది. 'పోలీసులకు ముందస్తు నిఘా విభాగం ఉంటుంది. ఇలాంటి ఘటనలు తలెత్తే అవకావం ఉన్నప్పుడు పోలీసులు సాధారణంగా 144 సెక్షన్ విధిస్తారు. మరి ఈ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారు..? ఏడు వేల మంది ఒకేసారి నడుచుకుంటూ ఆస్పత్రి వద్దకు రావడం అసాధ్యం. ఇంత మంది ఆస్పత్రి వద్ద గుమిగూడితే.. అది ముందుగా పోలీసులకు తెలియదనడం నమ్మశక్యంగా లేదు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర యంత్రాంగం వైఫల్యమే. వైద్యులు, మెడికల్ సిబ్బంది తమ విధులను భయం లేకుండా నిర్వర్తించేలా వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలి' అని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది.

రాష్ట్రంలో అశాంతి సృష్టించడానికే : మమత

రాష్ట్రంలో అశాంతిని సృష్టించడానికే బిజెపి ఈ విధ్వంసానికి పాల్పడిందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. తాను ఈ విషయంలో విద్యార్థులు, ఆందోళన చేస్తున్న డాక్టర్లను తప్పుబట్టడం లేదని అన్నారు. ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో విధ్వంసం సష్టించింది బయటివారేనని తెలిపారు. బాధిత మహిళా డాక్టర్‌కు న్యాయం జరగాలంటూ ఆమె కొల్‌కతాలో ర్యాలీ చేపట్టారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడిగా పనిచేస్తాం : ఉద్ధవ్‌ఠాక్రే

ముంబై : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా శుక్రవారం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇతర పార్టీలతో కలిసి ఉమ్మడిగా పనిచేసేందుకు తాను సిద్ధమని తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'మేము ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాము. మహారాష్ట్ర వికాస్ అఘాడీ కూటమి భాగస్వామ్యంతో ఎన్నికల్లో పోటీ చేస్తాం. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన తర్వాతే ముఖ్యమంత్రి ఎవరనే నిర్ణయం వుంటుంది. ఎన్నికల ఫలితాల అనంతరం పృథ్వీరాజ్ చవాన్, పవార్ సాహెబ్ లలో ఎవరినైనా ముఖ్యమంత్రి కావొచ్చు. నేను ఎవరికైనా మద్దతు ఇస్తాను' అని ఉద్ధవ్ అన్నారు. 'గత ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్న మేము ఎక్కువ మంది ఎమ్మెల్యేలను సంపాదించుకున్నాం. కానీ కొన్నిరోజుల తర్వాత మిత్రపక్ష పార్టీ బిజెపి... ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నాకెదురైన అనుభవంతో... ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్న పార్టీకి చెందిన వారే.. సిఎం అనే విధానానికి నేను మొగ్గుచూపను' అని అన్నారు. ఈ మీడియా సమావేశంలోనే.. శివసేన నాయకుడు సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. 'మహా వికాస్ అఘాడీ కూటమి.. వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్' అని అన్నారు.

జువెనైల్‌కు బెయిల్ నిరాకరించొద్దు

- సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ : క్రిమినల్ కేసుల్లో అభియోగాలు ఎదుర్కొనే జువెనైల్ బెయిల్‌కు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇతర నేరస్థుడితో సంబంధం, బాధితులకు భౌతికంగా, మానసికంగా ప్రమాదం ఉందని తేలితే తప్ప.. వారికి బెయిల్ నిరాకరించవద్దని స్పష్టం చేసింది. మైనర్‌పై లైంగిక వేధింపుల కేసుకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన ఓ పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ విధంగా వ్యాఖ్యానించింది. రాజస్థాన్‌లో ఓ మైనర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన బాలుడు ఏడాదిగా కస్టడీలోనే ఉన్నాడు. ఈ పిటిషన్‌ను జస్టిస్ అభయ్ ఎస్ ఓక్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ కేసులో బెయిల్ నిరాకరిస్తూ రాజస్థాన్ హైకోర్టు, జువెనైల్ జస్టిస్ బోర్డ్ ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం పక్కనపెట్టింది. జువెనైల్‌ను ఎటువంటి జామీను లేకుండానే బెయిల్‌పై వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. ఒకవేళ బెయిల్‌కు నిరాకరించాల్సి వస్తే.. అందుకుగల కారణాలను జువెనైల్ బోర్డు రికార్డు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.

విద్యార్థుల నేతృత్వంలో బంగ్లాలో కొత్త పార్టీ!

ఢాకాలో కొత్త తాత్కాలిక ప్రభుత్వంలో సలహాదారులుగా ప్రమాణ స్వీకారం చేసున్న విద్యార్థి నేతలు మహ్మద్ అసిఫ్, నషీద్ ఆలం.

ఢాకా: బంగ్లాదేశ్‌లో తిరుగుబాటు ద్వారా నిరంకుశ షేక్ హసీనా ప్రభుత్వానికి చరమగీతం పాడిన విద్యార్థులు ఇప్పుడు కొత్త పార్టీ ఏర్పాటు చేయాలన్న యోచనలో ఉన్నారు. తిరుగుబాటు అనంతరం విప్లవ పటిష్ఠతకు కొత్త రాజకీయ పార్టీ అవసరమని విద్యార్థి నాయకులు భావించారు. కొత్తగా ఏర్పాటైన తాత్కాలిక ప్రభుత్వంలో సలహాదారులుగా ఇద్దరు విద్యార్థి నేతలు అసిఫ్ మహ్మద్, నషీద్ ఇస్లామ్ చేరిన సంగతి తెలిసిందే. హసీనా నిష్క్రమణ అనంతరం పార్లమెంటు రద్దయిన దరిమిలా తిరిగి వెంటనే ఎన్నికలు జరపాలంటూ రెండు ప్రధాన రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో దొంగల పాలన మళ్లీ తలెత్తకుండా చూడాలన్నా, తమ ప్రజానుకూల ఎజెండాతో ముందుకు సాగాలన్నా సొంత పార్టీ కలిగి వుండడం ముఖ్యమని విద్యార్థి నేతలు భావించారు. తిరుగుబాటుకు నాయకత్వం వహించిన నలుగురు నాయకులు ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఇదే విషయాన్ని సూచన ప్రాయంగా వెల్లడించారు. 15 ఏళ్ల హసీనా ఉక్కు పిడికిళ్లలో 17 కోట్ల మంది బంగ్లాదేశీయులు మగ్గారు. మళ్లీ అటువంటి పరిస్థితి రానివ్వకుండా చూడాలన్నదే తమ అభిమతమని వారు అన్నారు. నయా ఉదారవాద విధానాలు జోరుగా అమలు చేసినందున ఏళ్ల తరబడి సాగిన ఉపాధి రహిత అభివృద్ధి వల్ల బంగ్లాదేశ్‌లో నిరుద్యోగం తీవ్ర రూపం దాల్చింది. ప్రజల్లో అసంతృప్తి రగిలింది. ప్రభుత్వం నిర్బంధాన్ని పెంచి పౌర స్వేచ్ఛను హరించివేసింది. ఈ నేపథ్యంలోనే స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చింది. విద్యార్థులు వీధుల్లోకి వచ్చారు. అది పెను అలజడికి దారితీసింది. చివరికి హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశం వీడి పారిపోవాల్సిన స్థితి వచ్చింది. కొత్త తాత్కాలిక ప్రభుత్వంలో సలహాదారులుగా బాధ్యతలు చేపట్టిన ఇద్దరు విద్యార్థి నాయకులు కీలకమైన పోస్టుల్లో ఉన్నారు. గత ముప్పయ్యేళ్లుగా హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్, లేదా ఆమె ప్రత్యర్థి ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ దేశాన్ని ఏలాయి. ఇద్దరూ 70 ఏళ్లకు పైబడినవారే. ఈ రెండు పార్టీల వ్యవస్థను అంతమొందించేందుకు కొత్త పార్టీ అవసరమని విద్యార్థి నేతలు పేర్కొన్నారు. ప్రభుత్వానికి టీచర్లు, హక్కుల కార్యకర్తలతో కూడిన సామాజిక బృందాలకు మధ్య లైజానింగ్‌కు మహఫుజ్ ఆలం నేతృత్వంలో ఒక టాస్క్ కమిటీని వేసినట్లు వారు తెలిపారు. అయితే, ఆ కొత్త పార్టీ రూపు రేఖలు ఎలా ఉంటాయో చూడాలి. రెండు పార్టీల వ్యవస్థతో విసిగిపోయిన ప్రజలు మాపై విశ్వాసం ఉంచారని ఢాకా యూనివర్సిటీ ఆర్ట్స్ ఫ్యాకల్టీకి చెందిన ప్రొఫెసర్ ఒకరు తెలిపారు. హసీనాను గద్దె దించే ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మరో విద్యార్థి కో-ఆర్డినేటర్ తహమిద్ చౌదరి మాట్లాడుతూ, కొత్త రాజకీయ పార్టీ ఏర్పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ పార్టీ లౌకిక వాదానికి, భావ ప్రకటనా స్వేచ్ఛకు పూర్తిగా కట్టుబడి ఉంటుందని అన్నారు. తాము కార్యక్రమం రూపొందించే పనిలోనే ఉన్నామని అన్నారు.

వెంకటేష్‌కు ఎంహెచ్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ మరికొన్ని ఇంటర్వ్యూలు చేశారని తెలిపారు. వీటన్నిటిలోనూ వెంకటేష్ తనదైన ముద్ర వేశారని కమిటీ ప్రశంసించిందని పేర్కొన్నారు. ప్రజాశక్తి సాహితీ సంస్థ 2002 నుంచి మోటూరు స్మారక అవార్డును క్రమం తప్పకుండా (కరోనా రెండేళ్ల మినహా) అందజేస్తున్నదని గుర్తుచేశారు. సీనియర్ సంపాదకులు కె రామచంద్రమూర్తితో ప్రారంభించి తరువాత అనేక మంది జర్నలిస్టుల ప్రతిభావంతమైన కథనాలకు ఈ పురస్కారం లభించిందని వివరించారు. ఈ ఏడాది అవార్డు కోసం మానవాసక్తికర కథనాలను ఆహ్వానించగా, ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి మంచి స్పందన లభించిందని వెల్లడించారు. వచ్చిన ప్రతిపాదనలను అవార్డు ఎంపిక కమిటీ ఇటీవల సమావేశమై పరిశీలించిందని, వైవిధ్యభరితంగానూ, హృద్యంగానూ, వాస్తవ పరిస్థితులకు దర్పణం పట్టేవిగానూ ఉన్నాయని కమిటీ సంతృప్తి వ్యక్తం చేసిందని ఆయన పేర్కొన్నారు. పాల్గొన్నవారికి ఆయా పత్రికలకూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నెల 20న విజయవాడలో ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగే సభలో అవార్డు ప్రదానం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.

మోడీకి యూనస్ ఫోన్

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహ్మద్ యూనస్ తనతో ఫోన్‌లో మాట్లాడినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. 'బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ప్రస్తుత పరిణామాలపై ఇద్దరం మాట్లాడుకున్నాం. ప్రజాస్వామ్యం, సుస్థిరత, శాంతియుత, ప్రగతిశీల ప్రభుత్వానికి భారత్ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించాను. బంగ్లాలోని హిందువులు, మైనార్టీలకు భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు" అని మోడీ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మోడీ మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువుల భద్రత విషయంలో 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్న సంగతి విదితమే. యూనస్ కూడా ఇటీవల మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులపై స్పందించారు. 'హక్కులు అందరికీ సమానం. మానవులంతా ఒకటే.. మన హక్కులు ఒకటే. మన మధ్య భేదాలకు తావు లేదు. దయచేసి సంయమనం పాటించండి. సమస్యల పరిష్కారంలో విఫలమైతే విమర్శించండి. మతమేదైనా ప్రజాస్వామ్యంలో అందరం మనుషులమే. సంస్థాగత ఏర్పాట్లలో లోపాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది' అని ఆయన పేర్కొన్నారు.

3 మెట్రో రైల్ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ: మూడు కీలక రైలు ప్రాజెక్టులు, రెండు కొత్త ఎయిర్ పోర్ట్ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. థానే సమగ్ర రింగ్ మెట్రో రైల్ ప్రాజెక్టు, పుణే మెట్రో ఫేజ్-1, బెంగళూరు మెట్రో ఫేజ్-3 రైల్వే ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్టు మంత్రి తెలిపారు. బెంగళూరు మెట్రో ఫేజ్-3 నిర్మాణంలో భాగంగా 44.65 కిలోమీటర్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బెంగళూరు మెట్రో రైలు ప్రాజక్టుకు రూ.15,611 కోట్లను కేంద్రం కేటాయించింది. థానే ఇంటిగ్రల్ రింగ్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.12,200.10 కోట్లు కేటాయించారు. కాగా, పాట్నాలోని బిహేతా, పశ్చిమబెంగాల్‌లోని బాగ్‌డోగరాలో రూ.2,962 కోట్ల అంచనా వ్యయంతో ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.

పోలవరం సత్వర పూర్తికి నిధులు

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షాను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై మాట్లాడతారు. అలాగే మరికొంత మంది కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంది. బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు రావడం ఇదే తొలిసారి.. బడ్జెట్‌లో అమరావతికి రూ.15 వేల కోట్లు రుణం, పోలవరానికి మద్దతు మినహా పెద్దగా ఏపికి కేటాయింపులు లేవు. దీంతో బడ్జెట్ సవరించిన అంచనాల్లో మరిన్ని కేటాయింపులు చేయాలని కోరనున్నారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు విడుదల వంటి కోరుతారు. చంద్రబాబుతో పాటు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం కేంద్ర జల వనరుల శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీని కలిశారు. ఆయనతో పాటు రాష్ట్ర జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఇఎన్‌సి ఎం.వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్టు సిఈ కె.నరసింహమూర్తి ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, పెండింగ్ అంశాలపై కేంద్ర జలవనరుల శాఖ అధికారులతో చర్చించారు

దక్షిణాది వెండితెర ధగధగలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ 70వ జాతీయ అవార్డులకు పరిగణనలోకి తీసుకున్నారు. విజేతలకు ఈ ఏడాది అక్టోబర్‌లో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులు అందజేస్తారు. కాగా, ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును తరువాత ప్రకటిస్తామని జ్యూరీ తెలిపింది. ఈ జ్యూరీలో దిలీప్ కుమార్ పాండే, డాక్టర్ అనురాగ్ సింగ్, యతీంద్ర మిశ్రా, సుభజిత్ మిత్రా, అమోల్ భవే, ఆర్‌వి ఉదయకుమార్ సభ్యులుగా ఉన్నారు. 69 జాతీయ అవార్డుల్లో కూడా దక్షిణాది చిత్రాల హవా నడించింది. అల్లు అర్జున్ ఉత్తమ నటుడుగా నిలవగా, ఆర్‌ఆర్‌ఆర్ ఆరు అవార్డులను సొంతం చేసుకున్న సంగతి విదితమే.

ప్రయివేటీకరణ దేశానికే ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ముస్లిములు, క్రిస్టియన్లు, ఇతర మతస్థులపై దాడులు జరుగుతున్నా ఈ పార్టీలు మాట్లాడడం లేదని అన్నారు. అంగన్‌వాడీలు, ఆశాలు, ఇతర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వం ఎందుకు ప్రభుత్వోద్యోగులుగా గుర్తించడం లేదని ప్రశ్నించారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల అందడం లేదన్నారు. బీడి కార్మికులకు, అసంఘటితరంగ కార్మికులకు ఏ సంక్షేమమూ అమలు చేయడం లేదని తెలిపారు. కార్పొరేట్, ప్రయివేటు వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తోందని, కార్మికులు, పేదలు, రైతులను పట్టించుకోవడం లేదని వివరించారు. బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను కార్పొరేట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోతున్నారన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలమని తెలిపారు. ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు జాతీయ కౌన్సిల్ పిలుపునిచ్చిందన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఉద్యమాలకు రూపకల్పన చేస్తామన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల ఫలితంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు సుబ్బరామమ్మ, ఉమామహేశ్వరరావు, క.ధనలక్ష్మి, సిఐటియు నెల్లూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టివి ప్రసాద్, కె.అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో మోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

కిందకే వస్తాయి. హర్యానాలో 2,03,00,255 మంది ఓటర్లు ఉన్నారు.

హర్యానా ఎన్నికల నోటిఫికేషన్ సెప్టెంబరు 5న

హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ఒకే విడతలో అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. ఇందుకు గాను, సెప్టెంబర్ 5న నోటిఫికేషన్ విడుదలవుతుంది. సెప్టెంబర్ 12తో నామినేషన్ల దాఖలకు గడువు ముగుస్తుంది. సెప్టెంబర్ 13న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 16తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ తరువాత ప్రకటిస్తాం

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ తరువాత ప్రకటిస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. గతసారి మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించామని, అప్పుడు జమ్మూకాశ్మీర్ ఎన్నికల అంశం తెరపైకి రాలేదని అన్నారు. ఈ ఏడాది నాలుగు ఎన్నికలు ఉన్నాయని, ఇవి పూర్తయిన వెంటనే ఐదో రాష్ట్రానికి అసెంబ్లీకి ఎన్నికలు ఉంటాయని చెప్పారు. జమ్మూకాశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ ఎన్నికలు వరుసగా జరగాల్సి ఉన్నాయని చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేయకుండా వాయిదా వేయడంపై శివసేన నేత ఆదిత్య థాకరే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపోయిందని విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో భద్రతను మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం చేస్తున్న వాదనలను ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో జాప్యం అధికార పార్టీకి సిద్ధం కావడానికి మరింత సమయం ఇచ్చేందుకు వాయిదా వేశారని ఆదిత్య థాకరే అన్నారు. మహారాష్ట్ర ప్రజలు ఇప్పటికే లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్తుత ప్రభుత్వాన్ని తిరస్కరించారని, మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తిరస్కరిస్తారని స్పష్టం చేశారు.

మీకోసం

అల్లం ముక్కలు ఎండబెట్టి టీలో వేస్తే మరింత రుచిగా ఉంటుంది.

జీవన సౌరభం

గమ్యం స్థిరంగా ఉండాలి. మార్గం కచ్చితంగా నిర్ణయించుకోవాలి. ప్రయత్నం రాజీలేని ధోరణిలో సాగాలి. అప్పుడే విజయం మనదవుతుంది.

ఆరోగ్యంతో జీవించండి

మారండోయ్ ఇక మారండి
జీవన శైలిని మార్చండి.

ప్రొద్దుట నడక మంచిది కనుక
మరువక రోజు నడవాలి ఇక.
నీరెండ లో 'డి' విటమిన్నట.
ఖర్చులేకుండ పొందవచ్చట.

పదివేల అడుగులేస్తే చాలట
ఆరోగ్యమంత ఇక మీదేనట.
గుండె జబ్బులు దరికే రావట
ఆరోగ్యానికి ఇదియే బాసట.

తెల్లని అన్నము తగ్గించాలి
ఆకు కూరలు, పండ్లు తినాలి
ఖనిజములన్నీ సమపాళ్లలో
శరీరానికి అందించాలట.

బుల్లెట్ లాంటి, మిల్లెట్‌లన్ని
ధర తక్కువలో వున్నవిలే

పీచు ఎక్కువ, తీపి తక్కువ,
ఆరోగ్యానికి మేలు ఎక్కువ .

కరోన కోరలు చాచినప్పుడు
పూరక, కుంబక, రేచకమంటూ
ప్రాణాయామం చేసితిమి
శ్వాసను బాగు చేసితిమి.

యోగా, ధ్యానం మేలుచేస్తవి.
ఖర్చులేకనే చేయతగ్గవి,
సమయం చూసి చేసామంటే
ప్రశాంతతే దరిచేరునట.

వివరాలన్నీ తెలిసికొనండి
వివేకంతో మెలగండి.
చెడు వ్యసనాలకు దూరంకండి.
ఆరోగ్యంతో జీవించండి.

- కూచిమంచి నాగేంద్ర,
91821 27880.

తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి చూద్దాం.



నేను గీసిన బొమ్మ

వెంగళ.లోహిత్
8వ తరగతి
శ్రీచైతన్య స్కూల్, వరంగల్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆమె కోసం వేల గొంతుకలు..

స్వాతంత్ర్యదినోత్సవానికి దేశం ముస్తాబవుతున్న వేళకి కొన్ని గంటల ముందే కోల్‌కత్తా మహానగరంలో ఆమె అతి కిరాతకంగా అత్యాచారానికి గురై చంపబడింది. వైద్య విద్యార్థిగా విధులు నిర్వహిస్తున్న వేళ, ఆమెపై ఈ దారుణం జరిగింది. ఆపదవేళ ఆదుకునే వైద్యాలయంలోనే ఈ దుర్ఘటన సంభవించడంతో దేశం యావత్తు ఉలిక్కిపడింది. ఇంత అమానుషం జరగడానికి ముందటి వరకు, స్త్రీల స్వేచ్ఛకి మకుటం లేని మహానగరంగా కోల్‌కత్తా కీర్తించబడుతుందని ఆ నగరవాసులు ఒకింత గర్వంగా ఉండేవారు. కానీ ప్రస్తుత ఘటనతో వారంతా ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ఈ దారుణాన్ని ఉపేక్షించేది లేదని ఒక్కతాటిపైకి వస్తున్నారు. తమ నిరసనను, ఆవేదనను ప్రపంచానికి చాటిచెప్పాలని ఆగస్టు 14 రాత్రి 11:55 నిమిషాలకు ఎక్కడెక్కడి మహిళలందరూ వీధుల్లోకి వచ్చారు. 'ఆజాదీ', 'హల్లా బోల్' అంటూ గొంతెత్తి నినదించారు.

ప్రస్తుత కాలంలో నగరాల్లో ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి రవాణాసదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. పురుష సిబ్బంది లేకుండానే బ్యాంకులు, కార్యాలయాలు, దుకాణాలు, బట్టల షాపులు, రెస్టారెంట్లు, ఆస్పత్రుల్లో మహిళా సిబ్బంది పనిచేస్తున్నారు. పార్కులు, సినిమాలకు వెళ్లే స్వేచ్ఛ కూడా ప్రస్తుత యువతరంలో కనిపిస్తోంది. ఈ వాతావరణం ఒకింత ఆశావాహంగా కనిపిస్తూ, మహిళల భద్రత, సాధికారతకు అద్దం పట్టేలా ఉంటోంది. సరిగ్గా ఇటువంటి వాతావరణంతోనే కోల్‌కత్తా నగరం మహిళలకు దేశంలోనే అత్యంత సురక్షిత నగరమని జాతీయ నేర గణాంకాల బ్యూరో 2023లో ఓ నివేదిక కూడా ఇచ్చింది. అది వాస్తవమని చెప్పే ఉదాహరణలు అక్కడ కోకొల్లలు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ నగరంలో క్వీర్ కమ్యూనిటీ వ్యక్తులు స్వేచ్ఛగా జీవించడం అందులో ఒకటి.

> ఆమె ఎక్కడ లేదు.. అన్ని చోట్లా ఉంది. ఇంటా ఉంది. బయటా ఉంది. ఆఫీసులో ఉంది. అంతరిక్షంలో ఉంది. పొలంలో ఉంది. పోరుబాటలో ఉంది. ఆమెకి స్వేచ్ఛ లేదా? ఎందుకు లేదు..! సైకిలు నడుపుతోంది. కారు తోలుతోంది. రాకెట్‌తో ఆకాశంలోకి దూసుకుపోతోంది. అంతేనా.. రాత్రి పగలు తేడా లేకుండా శ్రమ చేస్తోంది. ఆటో ముందు సీట్లో కూర్చొని ప్రయాణిస్తోంది. నచ్చిన దుస్తులు వేసుకుంటానంటోంది. నచ్చినట్లు ఉంటానంటోంది. ఇవన్నీ సత్యాలే.. అయితే ఈ సత్యాల వెనుక భయంకర వాస్తవాలు కూడా ఉన్నాయి.

'అయితే ఈ ప్రశాంతత అంతా ఆ ఒక్క రాత్రితో ముగిసిపోయింది. ఇది నా నగరం కాదు. ఇది పరాయిది. అణువణువు శత్రుత్వం నిండిపోయిన మనుషులు ఇక్కడ సంచరిస్తున్నారు. కామంతో తోటి ఉద్యోగినిపై దాడి చేసే తెగువకి వారు దిగజారారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో మన పూర్వీకులు పోరాడి సాధించిన స్వాతంత్ర్యం ఇదేనా? దేశంలో సగం జనాభా(మహిళలు) నిత్యం భయంతో జీవిస్తున్నారు. ఈ భయం తాలూకు విపరీత పరిణామాలను వివరించే విస్తృత భాష ఇంకా పుట్టలేదు. ఇకనైనా మేల్కొందాం. ఇళ్లల్లో కూర్చొనే సమయం ఇది కాదు' అంటూ కోల్‌కత్తా ప్రెసిడెన్సీ యూనివర్శిటీ విద్యార్థి, సామాజిక వేత్త రిమ్‌ఝిమ్ సిన్హా ఫేస్‌బుక్‌లో ఓ పోస్ట్ చేసింది. 'ఆగస్టు 14 రాత్రి 11 : 55కి మహిళలందరూ వీధుల్లోకి వచ్చి తమ నిరసనలు తెలియజేయాల'న్నది దాని సారాంశం.

సిన్హా సోషల్‌మీడియా సందేశం పశ్చిమబెంగాల్ వ్యాప్తంగా వ్యాపించింది. దేశ నలుమూలలా విస్తరించింది. ప్రపంచదేశాలనూ చుట్టివచ్చింది. బెంగుళూరు, అహ్మదాబాద్, ఢిల్లీ, ముంబయి, హైద్రాబాద్, చెన్నై వంటి నగరాల్లో అసంఖ్యాక ప్రజానీకం వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలియజేశారు. లండన్ నగరానికి కూడా ఈ నిరసన సెగ ఎగబాకింది. హౌన్స్‌లా, న్యూయార్క్ సిటీకి చెందిన ప్రజానీకం టైమ్స్ స్క్వేర్ వద్ద గుమిగూడి తమ నిరసన గళం వినిపించారు.

కోల్‌కత్తాలో ఆగస్టు 14, బుధవారం రాత్రి 10 : 30కి నిరసనకారులంతా నిర్దేశిత ప్రాంతానికి చేరుకున్నారు. 11 గంటలకి 500 మంది ఉన్న ఆ జనం నిమిషాలు గడుస్తున్న కొద్దీ వేలకి వేలు పెరిగిపోయారు. ఎక్కడెక్కడి నుండో వారంతా వచ్చారు. వారిలో ట్రాన్స్ మహిళల సాయంతో నడిచి వచ్చిన వృద్ధులు ఉన్నారు. అమ్మలతో వచ్చిన చిన్నారులు ఉన్నారు. యుక్తవయసు అమ్మాయిలను తీసుకొచ్చిన తల్లులు ఉన్నారు. డాక్టర్లు, నటులు, గాయకులు, ప్రొఫెసర్లు ఇలా విభిన్న రంగాల నుండి వచ్చిన వారంతా అక్కడికి చేరారు. వారిలో భార్యలను వెంటబెట్టుకుని వచ్చిన భర్తలు, కూతుళ్లతో వచ్చిన తండ్రులు కూడా ఉన్నారు.

వేలసంఖ్యలో వచ్చిన జనసందోహంతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. 'ఆజాదీ', 'హల్లాబోల్' నినాదాలతో ఆ ప్రదేశం దద్దరిల్లిపోయింది. కొవ్వొత్తుల కాంతుల్లో తమ నిరసనను తెలిపిన ఆ క్షణం వేల నక్షత్రాలు ఒక్కసారిగా తళుక్కుమన్నాయి.

ఈ ఘటనతో 'పని ప్రదేశంలో ఆమెకి రక్షణ ఏది..?' అన్న ప్రశ్న మరోసారి మార్మోగింది. న్యాయం కోసం అరిచి అరిచి పూడుకుపోయిన గొంతులను చూడలేక, ఆ రాత్రి చంద్రుడు చల్లగా మబ్బుల వెనక్కి జారుకున్నాడు. తెల్లవారి వెలుగును మోసుకొచ్చేందుకు భానుడు బయల్దేరాడు. ఆ క్షణంలోనే అక్కడికి వచ్చిన ఎంతోమంది 'ఇంత అర్ధరాత్రి స్వేచ్ఛగా బయటికి వచ్చామా? ఎవరి తోడు లేకుండా ఇంత సమయం గడిపామా? అన్న ప్రశ్నలు వేసుకుంటూ తమ చుట్టూ వున్న, తమకేమీ కాని వారి వైపు ఒకింత భావోద్వేగ కళ్లతో చూడడం కనిపించింది.

ఎన్నాళ్లీ ప్రదర్శనలు, నిరసనలు! ఎన్ని వేల గొంతుకలు ఏకమైతే ప్రయోజనమేంటి? ఈ అర్ధరాత్రులు, వేకువజాములు ఎన్ని దారుణాలకు సజీవసాక్ష్యాలుగా నిలవాలి? దిద్దుబాటు చర్యలు మొదలవ్వాల్సిన చోట మౌఢ్యం రాజ్యమేలుతున్నంత కాలం, భద్రత లేని సమాజంలో ఆమె మనుగడ సాగించడం ఇంకెంత కాలం?

జాతీయ ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి

70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతలు వీరే...

70వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్రప్రభుత్వం ప్రకటించింది. 2022లో దేశవ్యాప్తంగా సుమారు 28 భాషల్లో విడుదలైన 300కుపైగా చిత్రాల నుంచి నామినేషన్లను 11 మందితో కూడిన జ్యూరీ పరిశీలించిన ఈ అవార్డులను వెల్లడించింది. ఈసారి జాతీయ ఉత్తమ నటుడి అవార్డును కన్నడ హీరో రిషబ్‌శెట్టి (కాంతార) అందుకోనున్నారు. ఉత్తమ నటిగా నిత్యామేనన్ (తిరుచిత్రాంబళం-తమిళం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్-గుజరాతి) ఇద్దరికీ సంయుక్తంగా దక్కింది. జాతీయ ఉత్తమ చిత్రంగా ఆట్టమ్ (మలయాళం) నిలిచింది. ప్రాంతీయ చిత్రాల విభాగంలో ఉత్తమ తెలుగు చిత్రంగా 'కార్తికేయ 2' నిలిచింది. ఉత్తమ కన్నడ చిత్రంగా కేజీఎఫ్-2 అవార్డు దక్కించుకుంది. ఉత్తమ హిందీ చిత్రంగా గుల్‌మొహర్ నిలిచింది.

జాతీయ అవార్డు విజేతలు వీరే...

ఉత్తమ చిత్రం : ఆట్టమ్ -మలయాళం, **ఉత్తమ నటుడు** : రిషబ్‌శెట్టి -కాంతార, **ఉత్తమ నటి** : నిత్యామేనన్ (తిరుచిత్రాంబళం-తమిళం, తెలుగులో తిరు), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్-గుజరాతి), **ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ సినిమా** : బ్రహ్మాస్త్ర-పార్ట్ 1, **ఉత్తమ దర్శకుడు** : సూరజ్ బర్జాత్యా(ఉంచాయి-హిందీ), **బెస్ట్ కొరియోగ్రాఫర్** : జానీ మాస్టర్, (తిరుచిత్రాంబళం-తమిళం, తెలుగులో తిరు), సతీశ్ కృష్ణన్, **ఉత్తమ సహాయ నటుడు** : పవర్‌రాజ్ మల్హోత్రా (ఫౌజా-హరియాన్వి), **ఉత్తమ సహాయ నటి** : నీనా గుప్తా (ఉంచాయి-హిందీ), **ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్** : అర్జిత్‌సింగ్ (కేసరియా)-బ్రహ్మాస్త్ర, **ఉత్తమ ఫిమేల్ ప్లే బ్యాక్ సింగర్** : బొంబాయి జయశ్రీ (సౌది వెళ్లక్క సీసీ 225/2009-మలయాళం), **ఉత్తమ సంగీతం (పాటలు)** : ప్రీతమ్ (బ్రహ్మాస్త్ర-హిందీ), **ఉత్తమ సంగీతం (నేపథ్యం)** : ఎఆర్ రెహమాన్ (పొన్నియిన్ సెల్వన్-1 తమిళం), **ఉత్తమ సినిమాటోగ్రఫీ** : రవి వర్మన్ (పొన్నియిన్ సెల్వన్ పార్ట్-1 తమిళం), **ఉత్తమ సౌండ్ డిజైన్** : ఆనంద్ కృష్ణమూర్తి (పొన్నియిన్ సెల్వన్-1, **ఉత్తమ చైల్డ్ ఆర్టిస్ట్** : శ్రీపాథ్ (మాలికాపురం-మలయాళం), **ఉత్తమ స్క్రీన్ ప్లే** : ఆనంద్ ఏకార్షి (ఆట్టం-మలయాళం), **ఉత్తమ ఎడిటింగ్** : మహేష్ భువనేండ్ (ఆట్టం), **ఉత్తమ యాక్షన్ డైరక్షన్** : అన్బరివు (కేజీఎఫ్-2)

ఉత్తమ మేకప్ : సోమనాథ్ కుందు (అపరాజితో -బెంగాళీ), **ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్** : నిక్కి జోషి (కచ్ ఎక్స్‌ప్రెస్-గుజరాతీ), **ఉత్తమ మాటల రచయిత** : అర్పితా ముఖర్జీ, రాహుల వి చిట్టెల (గుల్‌మోహర్)

ఉత్తమ ప్రాంతీయ సినిమాలు

కార్తికేయ-2 (తెలుగు), కేజీఎఫ్-2 (కన్నడ), పొన్నియిన్ సెల్వన్-1 (తమిళం), గుల్‌మొహర్ (హిందీ), **ఉత్తమ ప్రాంతీయ చిత్రం** : సౌది వెళ్లక్క సీసీ 225/2009 (మలయాళం), **ఉత్తమ ప్రాంతీయ చిత్రం** : కబేరి అంతర్ధాన్ (బెంగాళీ), వాల్వీ (మరాఠీ), దమన్ (ఒడియా) బాగీ డి దీ (పంజాబీ).

జాతీయ ఉత్తమ నాన్ ఫీచర్ సినిమాలు

ఉత్తమ షార్ట్ ఫిల్మ్ : ఉన్యూత (వాయిడ్)-అస్సామీ, **ఉత్తమ నాన్-ఫీచర్ ఫిల్మ్** : అయేనా (అద్దం)-హిందీ/ఉర్దూ, **ఉత్తమ డాక్యుమెంటరీ ఫిల్మ్** : మర్మర్ ఆఫ్ ది జంగిల్ (మరాఠీ), **ఉత్తమ యానిమేషన్ సినిమా** : ఏ కోకోనటర్ ట్రీ (సైలెంట్), **ఉత్తమ దర్శకులు** : మిరియం చాండీ మినాచెరీ (ఫ్రమ్ ది షాడో-బెంగాళీ/హిందీ/ఇంగ్లీష్, **ఉత్తమ డెద్యూ డైరెక్టర్** : బస్తి దినేశ్ షెనోయ్ (ఇంటర్ మిషన్-కన్నడ), **ఉత్తమ మ్యూజిక్ డైరెక్టర్** : విశాల్ భరద్వాజ్ (పురత్-లీజర్/హిందీ), **ఉత్తమ క్రిటిక్** : దీపక్ దుహా (హిందీ), **ఉత్తమ బుక్ ఆన్ సినిమా : రచయితలు** : అనిరుద్ధ భట్టాచార్జీ, పార్థివ్ ధార్ కిశోర్ (ది అల్టిమేట్ బయోగ్రఫీ-ఇంగ్లీష్), **ఉత్తమ సినిమాటోగ్రఫీ** : సిద్ధార్థ్ దివాన్-మోనో నో అవేర్.

రామ్‌చరణ్‌కు 'హాలీవుడ్' ప్రశంసలు

ఆర్‌ఆర్‌ఆర్ సినిమాతో రామ్‌చరణ్ గ్లోబల్ స్టార్ అయ్యారు. అందులో అల్లూరి సీతారామారావు పాత్ర పోషించిన విషయం తెలిసిందే. తనదైన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. చరణ్ నటనకు ఇండియన్ సినీ ప్రేక్షకులే కాదు. హాలీవుడ్ సెలబ్రిటీలు సైతం ఫిదా అయ్యారు. ఇప్పటికే పలువురు హాలీవుడ్ ప్రముఖులు ఆర్‌ఆర్‌ఆర్ సినిమాను..అందులో చరణ్ నటనపై ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే. తాజాగా హాలీవుడ్ స్టార్ లుకాస్ బ్రావో కూడా ఆర్‌ఆర్‌ఆర్‌లో రామ్‌చరణ్ నటనను ప్రశంసించారు.

84మంది అథ్లెట్లతో భారత బృందం

పారా ఒలింపిక్స్ ప్రారంభోత్సవ పతాకధారులుగా భాగ్యశ్రీ, సుమిత్

కేంద్ర క్రీడల శాఖల ఆధ్వర్యంలో వీడ్కోలు సభ

పారిస్: పారా ఒలింపిక్స్‌లో భారత ప్రారంభోత్సవ వేడుకల పతక ధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిమ్ వ్యవహరించనున్నారు. 84మంది అథ్లెట్లతో కూడిన భారత బృందం ముందు వీరు నడవనున్నట్లు భారత ఒలింపిక్ అసోసియేషన్(ఐఓఎ) శుక్రవారం వీడ్కోలు సభను నిర్వహించింది. కేంద్ర క్రీడల శాఖామంత్రి డా.మన్సుక్ మాండవీయ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. పారా ఒలింపిక్ ఆఫ్ ఇండియా(పిసిఐ) అధ్యక్షులు, పారా ఒలింపిక్స్‌లో రెండు స్వర్ణ పతకాలు సాధించిన దేవేంద్ర ఝుజారియా భారత బృందంతో వెళ్లనున్నారు. పారా ఒలింపిక్స్ ప్రారంభోత్సవాలకు ఫ్లాగ్‌బేరర్లుగా మహారాష్ట్రకు చెందిన భాగ్యశ్రీ జాదవ్, సుమిత్ అంతిల్ వ్యవహరించనున్నారు. జాధవ్ షాట్‌పుట్ క్రీడాకారిణి కాగా.. ఎఫ్ 34 కేటగిరీలో నిలకడైన ప్రదర్శన చేస్తోంది. జావెలిన్‌త్రో స్టార్ సుమిత్ అంతిల్ ఎఫ్ 64 కేటగిరీలో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. టోక్యో పారా ఒలింపిక్స్‌లో అతడు 68.55 మీటర్లు విసిరి బంగారు పతకాన్ని సాధించాడు. 2020 టోక్యో పారాఒలింపిక్స్‌లో భారత్ 54మంది అథ్లెట్లతో వెళ్లి.. 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలతో సహా మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. పారిస్‌లో పారా ఒలింపిక్స్ ఆగస్టు 28నుంచి సెప్టెంబర్ 8వరకు జరగనున్నాయి.

పారా ఒలింపిక్స్‌కు భారత బృందం ఇదే..

ఆర్చరీ: హర్విందర్ సింగ్, రాకేశ్ కుమార్, శ్యామ్ సుందర్ స్వామి, పూజ, సరిత, షీతల్ దేవి

అథ్లెటిక్స్: దీప్తి జీవాంజి, సుమిత్ అంతిల్, సందీప్, అజీత్ సింగ్, సుందర్ సింగ్ గుర్జార్, రింకు, నవ్‌దీప్, యోగేశ్, ధరంబిర్, అమిత్ కుమార్, నిషాద్ కుమార్, రామ్ పాల్, మరియప్పన్ తంగవేలు, శైలేష్ కుమార్, శరద్ కుమార్, సచిన్ సర్జేరావు ఖిలారి, మహమ్మద్ యాసెర్, రోహిత్ కుమార్, ప్రీతి పాల్, భాగ్యశ్రీ మాధవ్‌రావు జాధవ్, మను, ప్రవీణ్‌కుమార్, రవి రొంగలి, సందీప్ సంజయ్ గుర్జార్, అరవింద్, దీపేశ్ కుమార్, ప్రవీణ్ కుమార్, దిలీప్ మహదు సోమన్ రానా, హెుకటో సేమ, సాక్షి కసానా, కరమ్ జ్యోతి, రక్షిత రాజు, అమిషా రావత్, భవనాబెన్, సిమ్రన్, కంచన్ లఖాని

బ్యాడ్మింటన్: మనోజ్ సర్కార్, నితేశ్ కుమార్, కష్ణ నగర్, శివరాజన్ సోలైమలై, సుహాస్ యతిరాజ్, సుకాంత్ కాదమ్, తరుణ్, మానసి జోషి, మన్‌దీప్ కౌర్, పాలక్ కోహ్లీ, మనీషా రామదాస్, తులసిమతి మురుగేశన్, నిత్యశ్రీ శివన్

కనావో: ప్రాచీ యాదవ్, యశ్ కుమార్, పూజా

సైక్లింగ్: అర్షద్ షైక్, జ్యోతి గడేరియా

బ్లైండ్ జూడో: కపిల్ పర్మార్, కోకిలా

పవర్ లిఫ్టింగ్: పరమ్‌జీత్ కుమార్, అశోక్, శకినా ఖతున్, కస్తూరి రాజమణి

రోయింగ్: అనిత, నారాయణ కొంగనపల్లె

షూటింగ్: అమిత్ అహ్మద్ భట్, అవని లేఖర, మోనా అగర్వాల్, నిహాల్ సింగ్, మనీశ్ నర్వాల్, రుద్రాంక్ష్, సిద్ధార్థ్ బాబు, శ్రీహర్ష దేవరడ్డి రామకష్ణ, స్వరూప్ మహవీర్, రుబినా ఫ్రాన్సిస్

స్విమ్మింగ్: సుయాశ్ నారాయణ్ జాధవ్

టేబుల్ టెన్నిస్: సోనాల్‌బెన్ పటేల్, భవినాబెన్ పటేల్.

సచిన్‌కు రూ.2.15కోట్లు

ప్రొ కబడ్డీ సీజన్-11లో అత్యధిక ధర

బెంగళూరు: ప్రొ కబడ్డీ సీజన్-11 వేలంలో సచిన్ తన్వార్ అత్యధిక ధరను పలికిన ఆటగాడిగా నిలిచాడు. సచిన్‌ను రూ.2.15కోట్లకు తమిళ్ తలైవాస్ తొలిరోజు వేలంలో కొనుగోలు చేసింది. ఇరాన్‌కు చెందిన మహ్మద్రేజను రూ.2.07కోట్లకు హర్యానా స్టీలర్స్ కొనుగోలు చేసింది. దీంతో 2024వేలంలో అత్యధిక ధర పలికిన విదేశీ ఆటగాడిగా మహ్మద్రేజ నిలిచాడు. ఆ తర్వాత భారత్‌కే చెందిన గుమన్‌సింగ్‌ను రూ.1.97కోట్లకు గుజరాత్ జెయింట్ కొనుగోలు చేసింది. గురువారం జరిగిన తొలిరోజు వేలంలో 11మంది ఆటగాళ్లను అత్యధిక ధరకు 12 ఫ్రాంచైజీలు కొనుగోలు చేసేందుకు పోటీపడ్డాయి. ఇక శుక్రవారం జరిగిన రెండోరోజు వేలంలో అజిత్ వి కుమార్ రూ.66లక్షలకు పుణేరి పల్టన్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడం మినహా.. అన్ని ఫ్రాంచైజీలు రూ.13 రూ.9లక్షలకు మాత్రమే ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపాయి. గత సీజన్‌లో తెలుగు టైటాన్స్‌కు ఆడిన పవన్ కుమార్ రూ.1.72కోట్లతో ఆ ఫ్రాంచైజీ వద్దే ఉండగా.. ఇరాన్ డిఫెండర్ ఫజల్ అత్రాచలీని రూ.50లక్షలకు కొనుగోలు చేసి వారియర్స్ తమ డిఫెన్స్‌ను మరింత పటిష్టం చేసుకుంది. గుర్‌దీప్, జంగ్ కున్ లీ(పట్నా పైరట్స్), మహ్మద్ నబీభక్షు (గుజరాత్), అమీర్ హొస్సైన్(తమిళ్ తలైవాస్) కనీస ధర రూ.13లక్షలకు కొనుగోలు చేశాయి. రాహుల్ ఛౌదరి, అజిత్ వి.కుమార్, భవాని రాజ్‌పుత్‌లను ఈసారి ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు.

అత్యధిక ధర పలికిన ఆటగాళ్లు..

సచిన్ తన్వార్	తమిళ్ తలైవాస్	రూ.2.15కోట్లు
మహ్మద్రేజ	హర్యానా స్టీలర్స్	రూ.2.07కోట్లు
గుమన్‌సింగ్	గుజరాత్ జెయింట్స్	రూ.1.97కోట్లు
పవన్ కుమార్	తెలుగు టైటాన్స్	రూ.1.72కోట్లు
భరత్	యుపి యోధా	రూ.1.30కోట్లు
మణిందర్ సింగ్	వారియర్స్	రూ.1.15కోట్లు
అశోక్ పన్వార్	బెంగళూరు బుల్స్	రూ.1.10కోట్లు
సునీల్ కుమార్	యు ముంబ	రూ.1.01కోట్లు
మంజీత్	యు ముంబ	రూ.80లక్షలు
క్రిషన్	తెలుగు టైటాన్స్	రూ.70లక్షలు
శుభమ్ షిండే	పట్నా పైరెట్స్	రూ.70లక్షలు
అజిత్ వికుమార్	పుణేరి పల్టన్స్	రూ.66లక్షలు
సుజీత్ సింగ్	జైపూర్	రూ.60లక్షలు
గుర్దీప్	పట్నా పైరెట్స్	రూ.59లక్షలు
ఫజల్ అత్రాఛెలి	వారియర్స్	రూ.50లక్షలు
రాజేంద్ర సింగ్	పట్నా పైరెట్స్	రూ.50లక్షలు
ఆశీశ్	దబాంగ్ ఢిల్లీ	రూ.23.50లక్షలు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68